మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
01-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 181
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : పౌర్ణమి ఉ.03.52 వరకు, నక్షత్రం: ఉత్తరాషాడ, సా :04.03 వరకు, వర్జ్యం: సా.07.32-08.56 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.23 వరకు, రాహుకాలం: సా.03.34-05.10 వరకు

ఎవరెవరికి సీట్లివ్వాలి..?

బీజేపీ అంతర్మథనం..

న్యూఢిల్లీ, జూలై 31 : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అధికార బీజేపీ వడివడిగా అడుగులు వేస్తోంది. సీట్ల కేటాయింపు కోసం అంతర్మథనం మొదలు పెట్టింది. ఎవరెవరికి సీట్లు కేటాయించాలన్న దానిపై మల్లగుల్లాలు ..మిగతా 2లో

ఇక ఉద్యోగం భద్రం

ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీ విలీనం..

తెలంగాణ క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం
ఆర్టీసీ విలీనంపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు
43,373 మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా
వర్షాలు, వరదలపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించాం
విద్యుత్ వీరులను ఆగస్టు 15న సత్కరిస్తాం
వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తాం
జేబీఎస్ నుంచి తూంకుంట వరకు
మెట్రో విస్తరణకు క్యాబినెట్ ఆమోదం
ప్యాట్నీ నుంచి కండ్లకోయ వరకు డబుల్ డెక్కర్ మెట్రో
ఉప్పల్ నుంచి ఈసీఐఎస్ క్రాస్ రోడ్ వరకు మెట్రో విస్తరణ
ప్రజా రవాణాను అద్భుతంగా తీర్చిదిద్దుతాం
గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని కేంద్రం రాజకీయాలు
గవర్నర్ తిరిగి పంపిన బిల్లులపైనా కేబినెట్‌లో చర్చించాం
గవర్నర్ కోటాలోఎమ్మెల్సీలుగా దాసోజు, కుర్ర సత్యనారాయణ
ఎంపికకు కేబినెట్ ఆమోదం : మంత్రి కేటిఆర్

హైదరాబాద్, జూలై 31 (మనం న్యూస్):

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. సచివాలయంలో సుమారు ఐదు గంటలుగా కేబినెట్ భేటీ కొనసాగింది. రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితులు, రైతులకు జరిగిన నష్టం, తీసుకోవాల్సిన చర్యలపై భేటీలో చర్చించినట్లు సమాచారం. వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులపై చర్చించారు. మెట్రో రైలు విస్తరణ, కొత్త కారిడార్లకు అనుమతి, బుద్వేల్ భూముల అమ్మకం, వరంగల్ మామునూరు విమానాశ్రయం అభివృద్ధిపై చర్చకు ..మిగతా 2లో

చెలరేగిన హింస

రాళ్లు రువ్వి.. కార్లకు నిప్పుపెట్టి..!
హర్యానాలోని నుహ్‌లో హింసాకాండ.. 2
144 సెక్షన్ అమలు, ఇంటర్నెట్ బంద్
ఈ సంఘటన దురదృష్టకరం
రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని ప్రజలందరికీ విజ్ఞప్తి
దోషులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టం
సీఎం మనోహర్ లాల్ వెల్లడి

మణిపూర్ ఘటన అసాధారణం

మణిపూర్ పోలీసుల నిర్లక్ష్యంపై సుప్రీం ఆగ్రహం
24గంటల్లో సమాధానం ఇవ్వండి!
కేంద్రానికి సుప్రీం కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, జూలై 31 : మణిపుర్‌లో జాతుల మధ్య చోటుచేసుకుంటున్న ఘర్షణల్లో మహిళలపై జరుగుతోన్న హింస, దారుణ ఘటనలు 'అసాధారణ పరిణామం'గా భారత సర్వోన్నత న్యాయస్థానం అభివర్ణించింది. ఈ తరహా కేసులు విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ జరుగుతున్నాయని.. వాటిపై విచారణ జరపాలని ఓ న్యాయవాది చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. మణిపుర్‌తో పాటు పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కేరళలోనూ మహిళలపై హింస జరుగుతోందని.. దీన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని న్యాయవాది బాన్సూరీ స్వరాజ్ చేసిన విజ్ఞప్తిపై సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'భారత బిడ్డలను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మణిపుర్‌లో మహిళలపై జరిగిన (మే 4న) దారుణ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత.. ఆ తరహా ఘటనలు పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌ఘఢ్‌లోనూ ..మిగతా 2లో

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

వాయుగుండంగా మారే ఛాన్స్.. 2
రాగల 12 గంటల్లో వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా మారే అవకాశం

రైతు రుణమాఫీ ఏదీ?

తెలంగాణలో దోచుకున్న సొమ్మును మహారాష్ట్రలో పంచుతున్నరు
ప్రజల సొమ్ముతో కేసీఆర్ 10ఎకరాల్లో ఇల్లు
బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం డీఎన్ఏ ఒక్కటే
డబుల్ఇండ్ల పేరుతో కేసీఆర్‌మోసం చేసిండు
బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి

మహబూబ్ నగర్, జూలై 31 (మనం న్యూస్): కేసీఆర్ కుటుంబం తెలంగాణలో దోచుకుంటున్న డబ్బును మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీ పేరుమీద పంపిణీ చేస్తోందని బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రజా సమస్యలపై బీజేపీ మహార్యాలీ నిర్వహించింది. అనంతరం క్లాక్ టవర్ వద్ద ఏర్పాటుచేసిన సభలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజల సొమ్ముతో కేసీఆర్ 10ఎకరాల్లో ఇల్లు కట్టుకున్నాడు. బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు ముక్కై పార్టీ కార్యాలయాలకు జాగలిస్తడు. కానీ పాలమూరులో ఉన్న పేదలకు ఇళ్లు కట్టడు. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన రేషన్ కార్డులే తప్ప బీఆర్ఎస్‌సర్కారుకు పేదలకు రేషన్ కార్డులిచ్చే సోయి లేదు. దళితులకు వెన్నుపోటు పొడిచి సీఎం పీఠంపై కూర్చున్న ఘనత కేసీఆర్ దీ. తొమ్మిదేండ్లలో ఒక్క పోస్టుకూడా భర్తీ చేయలేదు. 30 లక్షల మంది యువత ఆకలిమంటల్లో ఉన్నరు. పేపర్ లీక్ తో నిరుద్యోగులు ఆవేదనలో ఉన్నారని ..మిగతా 2లో

కొత్త న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం

బాధ్యతలు చేపట్టిన జస్టిస్ సుజన, జస్టిస్ లక్ష్మీనారాయణ, జస్టిస్ అనిల్‌కుమార్
సీజేతో కలిపి 30కి చేరిన న్యాయమూర్తుల సంఖ్య

వివరాలు.. 2లో

మళ్లీ కుదిపేసిన మణిపూర్ అంశం

పార్లమెంట్‌లో కొనసాగిన వాయిదాల పర్వం
పార్లమెంట్ వాయిదాల పర్వం
మణిపూర్ అగడ్త దాటని పార్లమెంట్
విపక్షాల నిరసనల మధ్య రాజ్యసభ వాయిదా 2
రాజ్యసభలో రూల్ 267తో రాజ్యసభలో విపక్షం పట్టు

వరద బాధితులను ఆదుకోండి

వరద బాధిత కుటుంబాలకు రూ.10 వేలు ఇవ్వాలి
మంత్రి కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి లేఖ

హైదరాబాద్, జూలై 31 (మనం న్యూస్): వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కోరారు. ఈ మేరకు మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు రేవంత్ బహిరంగ లేఖ రాశారు. వర్షాలతో గ్రేటర్ హైదరాబాద్ విలవిలలాడిందని.. దెబ్బతిన్న రహదారులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వరద బాధిత కుటుంబాలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. 'యావత్ ..మిగతా 2లో

వైద్య వ్యవస్థ మరింత బలోపేతం

వైద్య సేవల కోసం 466 కొత్త వాహనాలు..
నేటి నుంచే అందుబాటులోకి
కొత్త వాహనాల రాకతో ప్రజలకు మరింత వేగంగా, విస్తృతంగా వైద్య సేవలు

వివరాలు.. 2లో

అసెంబ్లీ సమావేశాలు నెల రోజులు నడపాలి

బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

హైదరాబాద్, జూలై 31 (మనం న్యూస్): రాష్ట్రంలో ఒక్కసారి కూడా అసెంబ్లీని నెల రోజులు నడవక పోవడం చాలా బాధాకరం అని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాలాంటి చిన్న సభ్యుడితో సీనియర్ అయిన సిఎం కెసిఆర్ అనిపించుకోవడం జాలి కలుగుతుందన్నారు. శాసన సభను నడిపించడంలో ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం సాఫ్ట్ వేర్ కంపెనీలకి సమయం మార్పులు చేయడం అభివృద్ధి కాదని అసెంబ్లీని కనీసం 30 రోజులు నడపాలని కోరారు. వరద నష్టం కేంద్ర సహాయంపై అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేస్తే తాము ఎంత ఇచ్చామో చెబుతామని వెల్లడించారు. రైతు రుణమాఫీపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ..మిగతా 2లో

మంచిమాట

కొత్త మిత్రులు పుస్తకాలైతే,
పాత మిత్రులు అక్షరాల
వంటివారు.
కొత్త స్నేహితులు రాగానే
పాత వారిని మర్చిపోవద్దు
ఎందుకంటే ఎన్ని పుస్తకాలు
చదవాలన్నా, కావలసింది
అక్షరాలే కాబట్టి.

శుభోదయం

మణిపూర్ ఘటన 'అసాధారణం'

(మొదటిపేజీ తరువాయి)

చోటుచేసుకున్నాయి. హవ్డాలో పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థిగా ఉన్న ఓ మహిళను వివస్త్రను చేసిన వీడియో, మరో అభ్యర్థిని అలాగే వేధించినప్పటికీ ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు' అని న్యాయవాది స్వరాజ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సుప్రీం ధర్మాసనం.. 'మహిళలపై నేరాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఇది మన సమాజంలో జరుగుతోన్న వాస్తవం. ప్రస్తుతం మణిపుర్‌లో ఊహించని స్థాయిలో జరుగుతోన్న దారుణాల అంశంపైనే విచారణ జరుపుతున్నాం. 'రక్షిస్తే.. దేశంలో ఉన్న మొత్తం ఆడపిల్లలందరినీ రక్షించండి. లేదా, ఎవ్వర్నీ రక్షించకండి.. అని చెబుతున్నారా..? ఇతర రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతోన్న హింసతో దీన్ని పోల్చి చూడలేం. మీ వాదనలపై తర్వాత విచారణ చేపడతాం. ఒకవేళ మణిపు ఏదైనా సలహా ఇవ్వాలనుకుంటే ఇవ్వండి' అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. మణిపుర్‌లో చోటుచేసుకున్న హింసకు సంబంధించి కేసుల వివరాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఎవరెవరిపై ఎన్ని కేసులు నమోదయ్యాయి..? జీరో ఎఫ్ఐఆర్లు ఎన్ని..? ఇతర పోలీస్ స్టేషన్లకు ట్రాన్స్ఫర్ చేసిన కేసులెన్నీ..? ఇప్పటివరకు ఎంతమందిని అరెస్టు చేశారు..? నిందితులకు అందించిన న్యాయ సహాయ పరిస్థితి ఏంటి..? సెక్షన్ 164 కింద ఎంతమంది బాధితుల స్టేట్మెంట్లను రికార్డు చేశారు..? అని ఆరు ప్రశ్నలను సంధించిన సుప్రీం ధర్మాసనం.. వీటికి 24గంటల్లోగా సమాధానాలు చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

చెలరేగిన హింస

చండీఘర్, జూలై 31 : హర్యానాలోని నుహ్‌లో సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు విశ్వహిందూ పరిషత్ కాషాయ యాత్ర చేపట్టింది. ఈ యాత్రలో కాల్పులు, రాళ్ల దాడి జరిగింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉద్రిక్తత నెలకొంది. మధ్యాహ్నం ప్రారంభమైన దహనకాండ ఇప్పటికీ ఆగడం లేదు. రోడ్డుపై కాలిపోతున్న వాహనాలు, పొగలు ఇంకా దర్శనమిస్తున్నాయి. ఈ ఘటనలో ఇద్దరు హోంగార్డులు మరణించగా, మరో ఇద్దరు పోలీసు అధికారులకు తీవ్రంగా గాయాలయ్యాయి. మరోవైపు శాంతించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు. అంతేకాకుండా ఎటువంటి పుకార్లు రాకుండా ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే నుహ్‌లో మొదలైన హింస ప్రభావం ఇప్పుడు రాష్ట్రం మొత్తం కనిపిస్తోంది. సోహ్నా బైపాస్లో రాళ్లు రువ్వినట్లు వార్తలు వినిపిస్తుండగా, మరోవైపు బహదూర్గర్లో బజరంగ్ దళ్ కార్యకర్తలు అడ్డుకున్నారు. శోభా యాత్రలో ఘర్షణ జరిగినప్పుడు మేవాత్లో హింస, దహనం, విధ్వంసం, రాళ్లదాడి, నినాదాలు మరియు కోలాహలం మొదలయ్యాయి. ఫిరోజ్‌పూర్ జిర్కా నుండి సిగర్ చేరుకోవాల్సిన యాత్రను.. నుహ్లోని నాశేశ్వర్ శివాలయం నుండి హిందూ సంస్థలు చేపట్టాయి. యాత్రలో పాల్గొనేందుకు హర్యానాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు ఇక్కడికి చేరుకున్నారు. గత 3 సంవత్సరాలుగా ఈ యాత్రను మేవాత్ జిల్లాలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ సమయంలో అనుకోకుండా ఓ గొడవ ప్రారంభం కావడంతో.. ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. దీంతో గొడవ పెద్దది కావడంతో.. అక్కడ ఉన్న పలు వాహనాలను తగలబెట్టారు. మరోవైపు నుహ్లో చెలరేగిన హింసాకాండ.. గురుగ్రామ్‌లోని సోహ్నాకు చేరాయి. సోహ్నాలోని అంబేద్కర్ చౌక్‌పై దుండగులు రాళ్లు రువ్వారు. పలు పోలీసు వాహనాలను ధ్వంసం చేశారు. ముందుజాగ్రత్తగా ఢిల్లీ-జైపూర్ హైవేపై రాజీవ్ చౌక్ వద్ద బలగాలను మోహరించారు. దాదాపు 1,000 మంది పోలీసులను గురుగ్రామ్ నుండి నుహ్కు పంపారు. గురుగ్రామ్‌కు చెందిన ఒక హోంగార్డు నోహ్ హింసలో వీరమరణం పొందగా, ఇద్దరు అధికారులు గాయపడ్డారు. నుహల్‌లో కొనసాగుతున్న హింసపై ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. నేటి సంఘటన దురదృష్టకరమని, రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. దోషులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎవరెవరికి సీట్లివ్వాలి..?

(మొదటిపేజీ తరువాయి)

పడుతోంది. ఈ మేరకు పార్టీ విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దిల్లీలో సోమవారం సమావేశమైన పలువురు కీలక నేతలు సిట్టింగ్ ఎంపీల పని తీరును సమీక్షించినట్లు సమాచారం. ఈమేరకు వివిధ ఏజెన్సీల నుంచి క్షేత్రస్థాయి సమాచారాన్ని తెప్పించుకొని, అంతర్గత సర్వే వివరాలతో సరిపోల్చుతున్నట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో సీట్లు కేటాయించేందుకు వివిధ అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేవలం వారి పనితీరునే కాకుండా.. నేతల వ్యక్తిత్వం, సామాజిక మాధ్యమాల్లో వారి ఫాలోయింగ్ను పరిశీలిస్తున్నట్లు కొందరు నేతలు తెలిపారు. ఆయా నియోజవర్గాల్లో ప్రభావం చూపలేని నాయకులకు టికెట్ నిరాకరించి వారి స్థానంలో రాజ్యసభ నుంచి కేంద్ర మంత్రులుగా ఎంపికైన వారికి, ఆయా రాష్ట్రాల అసెంబ్లీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారికి అవకాశం కల్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు గత సార్వత్రిక ఎన్నికల్లో పరాజయం పాలైన 166 స్థానాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు ఇప్పటికే అధిష్ఠానం చర్యలు చేపట్టింది. ఆ లోక్‌సభ నియోజకవర్గాలన్నింటినీ 40 క్లస్టర్లుగా విభజించి, వాటి బాధ్యతలను కొందరు కేంద్ర మంత్రులకు, సీనియర్ నాయకులకు అప్పగించింది. సీట్ల కేటాయింపు విషయంలో బీజేపీ ఆచితూచి వ్యవహరిస్తుంది. అంతర్గత సమీక్షలతోపాటు ఏజెన్సీల నుంచి వచ్చిన కచ్చితమైన సమాచారంతోనే సీట్లను కేటాయిస్తుంది. ఈక్రమంలోనే 2014 ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన 158 మంది ఎంపీల్లో 55 మందికి 2019 ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదు. వీళ్లంతా మోదీ చరిష్మాతోనే తొలి ఎన్నికల్లో విజయం సాధించారని, ఎంపీగా గెలిచిన తర్వాత ఆయా నియోజకవర్గాల్లో ఎలాంటి ప్రభావం చూపలేకపోయాని భావించి బీజేపీ అధిష్ఠానం టికెట్ నిరాకరించింది.

వరద బాధితులను ఆదుకోండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రపంచం హైదరాబాద్ వైపు చూస్తోందని ఉద్దెర ముచ్చట్లు చెబుతుంటారు. ప్రపంచ దేశాల సంగతేమో గానీ నగర ప్రజలే బయటకు రావడానికి ఒకటికి పది సార్లు ఆలోచించే దుస్థితి ఏర్పడింది. హైదరాబాద్లో ఎక్కడ గుంత ఉందో?ఎక్కడ మ్యాన్ హోల్ ఉందో? అని ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని ప్రజలు తిరిగాల్సిన పరిస్థితి వచ్చింది. హైదరాబాద్‌ను డల్లాస్, ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తామని ప్రగల్భాలు పలికారు. గత 9 ఏళ్లుగా నగరంలో సౌకర్యాల కల్పన, ప్రజలకు మేలు జరిగే దిశగా ఒక్క చర్య చేపట్టలేదు. హైదరాబాద్లో ఇంత విధ్వంసం జరుగుతుంటే కనీసం సమీక్ష చేసే సమయం మంత్రిగా మీకు లేదా? వాతావరణ శాఖ ఇప్పటికే రెడ్ అలర్ట్ ప్రకటించింది. అయినా ఎలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదు'' అని రేవంత్ లేఖలో దుయ్యబట్టారు.

ఇక ఉద్యోగం భద్రం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చినట్లు సమాచారం. ప్రజారవాణాను పటిష్టం చేసేందుకు ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. తెలంగాణ కేబినెట్ అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను మంత్రులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. 'రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ, అందులో పని చేసే ఉద్యోగులు, కార్మికుల విషయంలో రవాణామంత్రి, ఆర్థికశాఖ మంత్రి సంస్థతో అనుబంధం ఉన్న వారంతా సీఎం కేసీఆర్కు విన్నవించారు. ఆర్టీసీ కార్మికులు చాలా రోజులుగా ఎదురుచూస్తున్న శుభవార్తపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఆర్టీసీని కాపాడేందుకు, ప్రజారవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు, సేవలను ఇంకా విస్తృతపరిచేందుకు సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ.. విధివిధానాలు, నిబంధనలను రూపొందించేందుకు అధికారులతో కూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఆర్టీసీ కార్మికులు ఈ విషయంలో సమ్మె చేయడం జరిగింది. వారి కోరికను మన్నిస్తూ.. అదేవిధంగా సామాజిక బాధ్యతగా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్‌గా గుర్తిస్తూ.. అధికారులతో కూడిన సబ్‌కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 43,373 మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నది. సబ్ కమిటీలో అధ్యక్షుడిగా ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్అండ్బీ, రవాణాశాఖ, జేఏడీ శాఖ కార్యదర్శులు, కార్మికశాఖ స్పెషల్ సెక్రెటరీ సభ్యులుగా ఉంటారు. పూర్తి నివేదికను వెంటనే సిద్ధం చేసి.. ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది. 3వ తేదీన ప్రారంభమయ్యే సమావేశంలోనే ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రక్రియను ప్రారంభిస్తూ శాసనసభలో ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టనున్నది. వెంటనే దానికి సంబంధిన కార్యాచరణ ప్రారంభించాలని రవాణాశాఖ, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రికి సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది' అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జులై 18 నుంచి 28వ తేదీ వరకు చాలా పెద్ద ఎత్తున కురిసిన భారీ వర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తమైందని చెప్పారు. భారీ వరదల వల్ల 27 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు.

ప్యాట్నీ నుంచి కండ్లకోయ దాకా డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్

ప్రజా రవాణాను విస్తృతం చేయాలని భావిస్తున్నాం.. హైదరాబాద్ మెట్రో రైలును విస్తరిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.. 70 కిలోమీటర్లకు అదనంగా ఎయిర్ పోర్టు ఎక్స్ ప్రెస్ వే వస్తుందన్న ఆయన.. జూబ్లీ బస్టాండ్ నుంచి తుంకుంటా డబుల్ డెక్కర్ మెట్రో, ప్యాట్నీ నుంచి కండ్లకోయ వరకు, ఇస్నాన్పూర్ - మియాపూర్, ఉప్పల్ నుంచి బీబీ నగర్ వరకు శంషాబాద్ నుంచి కొత్తూరు వరకు విస్తరణ చేయాలని కేబినెట్లో నిర్ణయం తీసుకున్నాం అన్నారు.. ఇక, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) చుట్టూ మెట్రో వరకు విస్తరణ చేయాలని నిర్ణయించాం.. 60 వేల కోట్ల రూపాయలతో 101 కిలోమీటర్లకు అదనంగా మెట్రో కారిడార్ నిర్మాణం చేస్తాం అన్నారు.. రాబోయే మూడు, నాలుగేళ్ళలో మెట్రోరైలు నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. ఇక, దీనికి కేంద్ర ప్రభుత్వ సహాయం చేస్తుందని ఆశిస్తున్నాం.. వారు సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తుందని స్పష్టం చేశారు మంత్రి కేటీఆర్.

కేబినెట్ నిర్ణయాలు ఇవే..

రోడ్లు పునరుద్ధరణ కోసం తక్షణ సాయం కింద రూ.500 కోట్లు విడుదల చేయాలని నిర్ణయం

రాష్ట్రంలోని ఇద్దరు విద్యుత్ వీరులకు పంద్రాగస్టు నాడు సత్కారం చేయాలని నిర్ణయం

ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న ఒక ఉపాధ్యాయుడు దాదాపు 40 మంది విద్యార్థులను ప్రాణాలను కాపాడినందుకు ఆయనకు సన్మానం చేయాలని నిర్ణయం

ఖమ్మంలో మున్నేరు నది వెంట రిటైనింగ్ వాల్ నిర్మించాలని నిర్ణయం. దీనిపై నివేదిక తయారు చేయాలని అధికారులకు ఆదేశం

రాష్ట్రంలో రైతులకు విత్తనాలు, ఎరువులను వెంటనే సరఫరా చేయాలని నిర్ణయం

భారీ వర్షాల కారణంగా 40మందికి పైగా మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా అందించాలని నిర్ణయం

భారీ వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లను వెంటనే పునరుద్ధరించాలని (మరమ్మతులు చేయాలని) నిర్ణయం

మూడు, నాలుగేళ్లలో హైదరాబాద్ మెట్రో వ్యవస్థను భారీగా విస్తరించాలని కేబినెట్‌లో నిర్ణయం

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ నిర్ణయం

అనాథ పిల్లల సంరక్షణ కోసం ఆర్ఫన్ పాలసీ

గవర్నర్ కోటాలో శాసనమండలికి ఇద్దరు సభ్యులు (దాసోజు శ్రవణ్, సత్యనారాయణ) ఎంపిక

మహబూబాబాద్లో ఉద్యాన కళాశాల ఏర్పాటుకు ఆమోదం

హైదరాబాద్లో హైబ్రిడ్ విధానంలో 4సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు

నిమ్స్‌లో రూ.1800 కోట్లతో మరో 2 వేల పడకల ఏర్పాటు

బీడీ కార్మికులతో పాటు బీడీ టేకేదారులకు పింఛన్లు

వరంగల్ మమునూరులో విమానాశ్రయం కోసం 253 ఎకరాలు ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం

గవర్నర్ వెనక్కి పంపిన 3 బిల్లులను మరోసారి అసెంబ్లీలో ఆమోదించి పంపేందుకు కేబినెట్ నిర్ణయం

కొత్త న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం

హైదరాబాద్, జూలై 31 (మనం న్యూస్): తెలంగాణ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా జస్టిస్ కళాసికం సుజన, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఫస్ట్ కోర్టు హాల్లో ఉదయం 9.45 గంటలకు జరిగిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, అడ్వొ కేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, న్యాయవాదులు తదిత రులు హాజరయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన సుజన, లక్ష్మీనారాయణ, అనిల్ కుమార్లను అదనపు జడ్జీలుగా నియమిస్తూ రాష్ట్ర పతి గత వారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. వీరి నియామకంతో హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తితో కలిపి మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. ఇంకా శాశ్వత, అదనపు న్యాయమూర్తులు కలిపి 12 ఖాళీలున్నాయి. బాధ్యతలు చేపట్టిన తొలిరోజే కొత్త న్యాయమూర్తులు కేసుల విచారణలో పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

సోమవారం సాయంత్రం తెలంగాణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్త న్యాయమూర్తులు జస్టిస్ సుజన, జస్టిస్ లక్ష్మీనారాయణ, జస్టిస్ అనిల్ కుమార్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్సీఏఏ అధ్యక్షుడు పల్లె నాగేశ్వర్రావు, ఉపాధ్యక్షుడు కల్యాణ్రావు చెంగల్వ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ ఏదీ?

(మొదటిపేజీ తరువాయి)

కిషన్‌రెడ్డి వాపోయారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తానన్న హామీ ఏమైంది? రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదు. అప్పులు కట్టలేక డిపాల్టర్‌గా మారటం వల్ల రైతులకు అప్పు పుట్టడం లేదు. బంగారు తెలంగాణ దేవుడెరుగు, కానీ కేసీఆర్ కుటుంబం బంగారమైంది. తెలంగాణలో అభివృద్ధి కుంటుపడింది. రాష్ట్రాన్ని లిక్కర్ తెలంగాణగా.. అప్పుల తెలంగాణగా మార్చిండు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుటుంబపార్టీలు. ఈమూడు పార్టీల డీఎన్ఏ ఒక్కటే' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

నియంత పాలన అంతమయ్యేదాకా నిద్రపోం

జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ 'తెలంగాణలో నియంత పాలన అంతమయ్యే దాకా బీజేపీ నిద్రపోదు. సీఎం కేసీఆర్ సోయి తప్పి ఫామ్ హౌస్‌లో పండుకున్నడు. డబుల్ బెడ్రూమ్, రుణమాఫీ, ఉపాధి ఇలా ఎన్నో హామీలిచ్చి మర్చిండు. మన పేరున అప్పులు తెచ్చి వాళ్ల కుటుంబ సభ్యులు జేబులు నింపుకున్నరు. ఇక్కడి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నిస్తే కేసులు పెట్టిస్తున్నారు. ఇక్కడ అభివృద్ధి పేరున కమిషన్లు తీసుకుంటున్నారు. ఇక్కడ నడిఊర్లో ఉన్న కలెక్టరేట్ ను కూల్చి.. ఆయన ఇంటికి దగ్గర్లో కట్టించుకున్నరు. హెరిటేజ్ బిల్డింగ్ ను కూల్చి ఏం చేస్తున్నాడో చెప్పాలి. జరిగిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి' అని అరుణ డిమాండ్‌చేశారు.

అసెంబ్లీ సమావేశాలు నెల రోజులు నడపాలి

(మొదటిపేజీ తరువాయి)

ముందు ధర్నా చేస్తుందని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ కోసం సచివాలయం ముందు, మంత్రి ఇంటి ముందో చేయాలని, ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామా అంటూ విమర్శించారు. మా జిల్లాలో రెగ్యులర్ ఉద్యోగులు ఎందరో కాంట్రాక్ట్ ఉద్యోగుల ఎందరో చర్చకు సిద్ధమని, రాష్ట్రంలో ప్రభుత్వం భూములు అమ్మితే ఎంత వచ్చింది, ఎక్కడ ఖర్చు చేశారనే విషయాలు వెల్లడించాలన్నారు. మైనార్టీలందరికీ లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటన చేశారు, బీసీలకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. భాగ్యనగర్లో ఎంతమందికి ఇండ్లు కావాలో మంత్రి కెటిఆర్ దగ్గర గణాంకాలున్నాయా అని అడిగారు. చర్చలకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నా ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. బీజేపీ మీనహా అన్ని పార్టీలు భారాసకు మిత్ర పక్షాలేనని ఆరోపించారు. వరదలు, ట్రాఫిక్, తదితర అంశాలపై ఈ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని రఘునందన్ డిమాండ్ చేశారు. అలాగే కాళేశ్వరం అప్పులపై సభలో ప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. మైనారిటీ బంధు అందరికీ ఇస్తున్నప్పుడు.. బీసీ బంధు ఎందుకివ్వరు? అని ప్రశ్నించారు. భారాసకు ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలన్న రఘునందన్.. ఎన్నికల అక్రమాల కేసులున్న మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

గంగుల ఎన్నిక వివాదం..

బండి సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్‌కు హైకోర్టు అనుమతి

హైదరాబాద్, జూలై 31 (మనం న్యూస్): తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ని క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఆగస్టు 12 నుంచి 17వ తేదీ వరకు బండి సంజయ్ని విచారించి నివేదిక సమర్పించాలని కోర్టు కమిషనర్గా నియమితులైన మాజీ జిల్లా జడ్జి కె.శైలజను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కరీంనగర్ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ ఎన్నిక చెల్లదంటూ 2019లో బండి సంజయ్ వేసిన పిటిషన్ హైకోర్టులో ఇవాళ మరోసారి విచారణ జరిగింది. గంగుల కమలాకర్ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని బండి సంజయ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల అడ్వొకేట్ కమిషన్ ఎదుట బండి సంజయ్ హాజరై వాంగ్మూలమిచ్చారు. అయితే సంజయ్ని క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అనుమతివ్వాలని గంగుల తరపు న్యాయవాది కోరడంతో హైకోర్టు అంగీకరించింది. పార్లమెంటు సమావేశాలు ఉన్నందున క్రాస్ ఎగ్జామినేషన్కు సమయం ఇవ్వాలని బండి సంజయ్ కోరడంతో ఆగస్టు 12 నుంచి 17 వరకు విచారణకు హాజరవ్వాలని ఆదేశించిన ధర్మాసనం.. పిటిషన్ తదుపరి విచారణను ఆగస్టు 21కి వాయిదా వేసింది.

తెలంగాణలో వర్షాలపై హైకోర్టుకు ప్రభుత్వం నివేదిక

హైదరాబాద్, జూలై 31 (మనం న్యూస్): తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 41 మంది మరణించినట్లు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. వివిధ జిల్లాల్లో 240 ఇళ్లు పూర్తిగా, మరో 5వేల ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయని హైకోర్టుకు తెలిపింది. సుమారు 5,900 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఉన్నత న్యాయస్థానానికి ప్రభుత్వం నివేదిక సమర్పించింది. హెలికాప్టర్ ద్వారా వరదలో చిక్కుకుపోయిన ఐదుగురి ప్రాణాలను కాపాడినట్లు వివరించింది. వరద ప్రాంతాల్లో జాతీయ విపత్తుల నిర్వహణ చట్టం కింద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదంటూ డాక్టర్ చెరకు సుధాకర్ వేసిన పిటిషన్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం విచారణ జరిపింది. వరదల్లో పంట నష్టంపై అంచనా వేసేందుకు సర్వే కొనసాగుతోందని హైకోర్టుకు సమర్పించిన నివేదికలో ప్రభుత్వం వెల్లడించింది. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి తగిన సదుపాయాలు కల్పించామని తెలిపింది. వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని నివేదికలో వెల్లడించింది. నివేదికను పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేస్తామని తెలిపిన ధర్మాసనం.. తదుపరి విచారణను ఆగస్టు 1వ తేదీకి వాయిదా వేసింది.

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం..

న్యూఢిల్లీ, జూలై 31 : ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలలోని వాయువ్య బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం సోమవారం ఉదయం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. ప్రస్తుతం ఉత్తర బంగాళాఖాతం మధ్యలో కొనసాగుతూ సగటు సముద్రమట్టం నుండి 9.5 కిలోమీటర్ల వరకూ విస్తరించి ఉంది. రాగల 12 గంటల్లో వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. పశ్చిమ దిశ నుండి తెలంగాణ రాష్ట్రం వైపునకు గాలులు బలంగా వీస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొన్నిచోట్ల మాత్రం భారీగా కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలరట్స్ జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందంటున్నారు. అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, మెదక్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. మరోవైపు.. హైదరాబాద్ నగరానికి ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ లో తేలికపాటు నుంచి మోస్తారు వర్షం పడే అవకాశం ఉందని చెప్పారు.

మళ్లీ కుదిపేసిన మణిపూర్ అంశం

న్యూఢిల్లీ, జూలై 31 : మణిపూర్ అంశం తిరిగి పార్లమెంట్ వాయిదాకు దారితీసింది. సోమవారం కూడా లోక్‌సభ, రాజ్యసభలలో విపక్షాలు మణిపూర్‌పై చర్చకు, స్వయంగా ప్రధాని నుంచి ప్రకట నకు పట్టుపట్టాయి. ఇది గందరగోళానికి దారితీసింది. ఈ క్రమం లో తొలుత ఓసారి ఆ తరువాత మధ్యాహ్నం వాయిదా పడి, మరుసటిరోజుకు పార్లమెంట్ వాయిదాల పర్వం తిరిగి కొనసాగింది. అజెండాను పక్కకు పెట్టి మణిపూర్‌పై చర్చించాలని రాజ్యసభలో రూల్ 267తో రాజ్యసభలో విపక్షం పట్టు పట్టింది. ఉదయం తొలుత మణిపూర్ అంశంపై నాలుగుసార్లు సభ వాయిదా పడింది. తరువాత మధ్యాహ్నం 3.30 గంటలకు సభ ప్రారంభం కాగానే ఇదే పరిస్థితి నెలకొంది. సభాకార్యకలాపాల్లోని ఇతర అంశాలను పక్కకు పెట్టి, రూల్ 267 కిందచర్చించాలని వెల్లోకి దూసుకువచ్చి విపక్షాలు డిమాండ్ చేశాయి. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందు విపక్షాలు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉందని సభాధ్యక్షులు జగదీప్ ధన్కర్ కోరారు. సభ్యులు వెంటనే తమతమ స్థానాలకు వెళ్లాలని సూచించారు. అయినప్పటికీ వారు వినకపోవడంతో వారిపై ధన్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విధంగా చేయడం దేశానికి మంచిది కాదని, సముచిత ఉదాహరణ అన్పించుకోదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని, ఈ విధంగా సభ్యులు వ్యవహరించడం దురదృష్టకరం అన్నారు. పార్లమెంట్ వర్షాకాల భేటీ ఆరంభం అయిన నాటి నుంచి ఇదే తంతు అయిందని, సభా సమయాన్ని సరిగ్గా వాడుకోడం లేదన్నారు. దీనికి ప్రజలు మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందన్నారు. మనను మనం కించపర్చుకుంటున్నామని, దేశానికి ప్రపంచానికి ప్రమాదకరమైన స

రారెత్తిస్తున్న టమాటా ధర

- చికెన్‌ను మించిపోతున్న టమాటా రేటు
- బెంబేలెత్తుతున్న పేద, సామాన్య వర్గాల ప్రజలు

సిద్దిపేట రూరల్, జూలై 31, మనం న్యూస్: డిమాండ్‌కు అనుగుణంగా పంట దిగుమతి లేకపోవడంతో టమాటా ధర అమాంతం పెరిగింది. నెల రోజుల క్రితం టమాటా బాక్సు ధర వేయి రూపాయలు ఉంటే నేడు అమాంతం రూ. 3800లకు పెరిగింది. దీంతో మార్కెట్‌లో కిలో టమాటా ధర రూ.200 పలుకుతోంది. టమాటాను ఇష్టపడేవారు ఇటు కొనలేక, అటు తినలేక అవస్థలు పడుతున్నారు. వర్షాభావ పరిస్థితులు మార్కెట్‌లో పంట దిగుబడి తగ్గిపోవడంతో ఇతర రాష్ట్రాల నుండి సిద్దిపేట మార్కెట్‌కు టమాటా దిగుమతి అవుతుంది. దీంతో టమాటా ధర అమాంతం పెరిగింది. మదనపల్లి, మహారాష్ట్రాల నుండి టమాటాను దిగుమతి చేసుకొని ఇక్కడ అమ్ముతున్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ రైతులు స్వయంగా అమ్ముకునే రైతు బజార్‌లో కిలో ధర రూ. 130లు ఉండగా, అక్కడికి వచ్చే టమాటా వినియోగదారులకు సరిపోయేంత అందకపోవడంతో మార్కెట్‌లో కిలో ధర రూ.200లు పలుకుతోంది. ప్రతి ఊరులో వారవారం జరిగే సంతలో అమ్మేవారికి టమాటా బాక్సు ధర రూ.3800లు పలకడంతో డబ్బులు చాలకపోవడంతో పది బాక్సులు కొనే వారు రెండు బాక్సులతోటే పరిమితమవుతున్నారు. దీంతో సంతలో కూడా టమాటాకు డిమాండ్ పెరిగింది. టమాటా ధర పెరగడంతో మిగతా అన్ని కూరగాయల ధరలకు రెక్కలొచ్చాయి. ఏ కూరగాయ కొనాలన్నా మార్కెట్‌లో కనీసం రూ.500 ల నుండి రూ. 1000లు అవుతుంది. పేద, మధ్యతరగతి శాఖాహారులు

కొనలేని పరిస్థితిలో కూరగాయల ధరలు మార్కెట్‌లో మండుతున్నాయి. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే మరో వారం రోజుల్లో టమాటా ధర రూ. 500 వరకు చేరుతుందని మార్కెట్‌దారులు అంచనా వేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఉల్లిగడ్డ ధర పెరిగినపుడు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి తక్కువ ధరకు అమ్మినట్లుగా టామాటాను కూడా అందివ్వాలని వినియోగదారులు కోరుతున్నారు.

చికెన్‌ను మించిపోతున్న టమాటా ధర

కిలో చికెన్ మార్కెట్‌లో రూ. 180లు పలుకుతుండగా టమాటా ధర దానిని మించిపోవడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఏ కూర వండాలన్నా కాస్త రుచి రావాలంటే టమాటా తప్పనిసరి అవడంతో టమాటను కొనక తప్పడం లేదు. రైతుబజార్‌లో టమాటా తక్కువ రావడంతో వచ్చిన దగ్గర వినియోగదారులు గుమిగూడి కొనుక్కొని వెళ్తున్నారు. నెల రోజుల్లోనే షేర్ మార్కెట్ వలె బంగారం ధరకు రెక్కలు వచ్చినట్లుగా టమాటా ధరకు రెక్కలు రావడంతో పేద, మధ్యతరగతి ప్రజలు, రోజూకూలీ చేసుకునే వారు కూరగాయలు కొనలేని పరిస్థితి వచ్చిందని చెప్పవచ్చు. సిద్దిపేట జిల్లా చుట్టుపక్కల గ్రామాలలో పంటను పండించే రైతులకు పంట లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు. టమాటా ధర పెరిగిపోవడంతో టమాటా ప్రియులు లబోదిబో మంటున్నారు. టమాటా ధరపై వాట్సప్ గ్రూపులలో, సోషల్ మీడియాలో ఏకంగా సెటైర్‌లే వేసుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో వరదల కారణంగా కూరగాయలు, పండ్ల పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు మధ్యప్రదేశ్, గుజరాత్, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యాణా, తమిళనాడు రాష్ట్రాలు ఎక్కువగా టమాటను ఉత్పత్తి చేస్తున్నాయి. దేశం మొత్తంలో టమాట ఉత్పత్తిలో ఈ రాష్ట్రాల వాటానే 91 శాతంగా ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ వెల్లడించగా ఈ వర్షాలలో ప్రతికూల పరిస్థితుల కారణంగా ఉత్పత్తి తగ్గి సరఫరాకు కొరత ఏర్పడుతుంది. సాధారణంగా జూలై, ఆగస్టు, అక్టోబర్, నవంబర్ సీజన్‌లో టమాటా దిగుబడి తక్కువగా ఉండడంతో ఈ సీజన్‌లో ధరలు బాగా పెరుగుతాయని అమ్మకందార్లు తెలుపుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

సిద్దిపేట రూరల్, జూలై 31, మనం న్యూస్: ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి మొత్తం 58 దరఖాస్తులు రాగా అందులో భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్లు, ఆసరా పింఛన్ దరఖాస్తులు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.

తెలంగాణ బతుకు చిత్రాల ప్రదర్శన

సిద్దిపేట అర్బన్, జూలై 31, మనం న్యూస్: సమాజంలో చిత్రకళ ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరిస్తూ వరల్డ్ పెయింటింగ్ డే ను పురస్కరించుకొని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో తెలంగాణ బతుకు చిత్రాల ప్రదర్శనను అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైనందిన జీవన విధానంలో చిత్రకళ ఎంతగానో మారుస్తుందన్నారు. చిత్రకళ వివిధ రకాలుగా రూపాంతరం చెంది నేడు ప్రతి రంగంపై పులుముకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేకా రుస్తుం, నైరుప్య చిత్రకారులు నయీం రుస్తుం, మహ్మద్ నయీం ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

దళిత పాస్టర్లకు దళితబంధు

- క్రైస్తవ సమాజం ఏకతాటిపై ఉండాలి
- క్రైస్తవుల సంక్షేమానికి కేసీఆర్ కృషి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, జూలై 31, (మనం న్యూస్): నిరుపేద దళిత పాస్టర్లకు దళితబంధు ఇప్పించేందుకు కృషి చేస్తానాని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్ల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ హాజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సమాజమంతా ఏకతాటి పై ఉండాలన్నారు. నియోజకవర్గంలో చర్చిల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అనుమతులు ఇచ్చేలా చర్యలు చేపడుతామన్నారు. సమాధుల కోసం క్రైస్తవులకు ప్రభుత్వం ఐదు ఎకరాల స్థలం కేటాయించిందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని పాస్టర్లకు ఎటువంటి సమస్యలున్నా నేరు తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించా రు. నూతనంగా ఏర్పడిన హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, కోహెడ సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, తదితరులున్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంతో పోరాటమే

- కార్మికుల పట్ల కనికర లేని బీఆర్ఎస్ సర్కార్
- కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి

హుస్నాబాద్,జూలై 31,(మనం న్యూస్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంతో పోరాటమే అని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. కార్మికుల సమ్మే 26 వ రోజు సందర్భంగా పట్టణ కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించబోయే ధర్నా కార్యక్రమానికి కార్మికులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అయిలేని మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల పట్ల బీఆర్ఎస్ సర్కార్ కనికరం చూపడంలేదని ఆయన మండిపడ్డారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్కార్‌కు గుణపాఠం తప్పదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. కావున ప్రభుత్వం కార్మికుల పట్ల ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు దుర్గయ్య, సాయిలు, సదయ్య, వెంకటేశం, తిరుమల, నర్సవ్వ, తదితరులున్నారు.

హుస్నాబాద్ గడ్డపై కాషాయ జెండా ఎగరాలి

- కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటి ఇంటికి తీసుకెళ్లాలి
- పోలింగ్ బూత్ పటిష్టత పై దృష్టి సారించాలి
- బిజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు

హుస్నాబాద్,జూలై 31, (మనం న్యూస్): హుస్నాబాద్ గడ్డ పై కాషాయ జెండా ఎగరాలని బిజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజేపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు హజరైనారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేసారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజేపి ప్రతికూల వాతావరణం ఉన్నదని,నియోజకవర్గ ప్రజలు బిజేపి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్, కో-కన్వీనర్, ఇంచార్జీలు, పార్టీ బాధ్యులందరూ తగిన కార్యచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అసెంబ్లీ పరిధిలో బిజేపిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. పోలింగ్ బూత్ పటిష్టత, సంస్థాగత క్షేత్రస్థాయి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజేపిని మరింత పటిష్టం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆయా కార్యక్రమాలను అసెంబ్లీ పరిధిలో బిజేపి శ్రేణులను సిద్ధం చేయాలన్నారు. పార్టీ అభిమానులు, సానుభూతిపరుల అభిప్రాయాలను, సలహాలను, స్వీకరించి ముందుకు సాగాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను గుర్తించి వారందరినీ బిజేపీ మోడీ ప్రభుత్వానికి అండగా నిలిచేలా చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటి ఇంటికి తీసుకుపోవాలన్నారు. ఈ సమావేశంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశం, సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, అసెంబ్లీ కో-కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, బీజేవైయమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని సతీశ్, బీజేవైయమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేశ్, మండలాల అధ్యక్షులు శంకర్, విద్యాసాగర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వీరాచారి, చిరంజీవి, పృథ్వీ, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు, తదితరులున్నారు.

చెత్తను తొలగిద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

- అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపు
- చెత్త ఏరివేత కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ రాజనర్సు

సిద్దిపేట రూరల్, జూలై 31, మనం న్యూస్: పట్టణ ప్రజలందరూ తమ చుట్టుపక్కల పరిసరాలను చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకున్నపుడే ఆరోగ్య సిద్దిపేటగా మారుతుందని మున్సిపల్ మాజీ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. సోమవారం నడుస్తూ చెత్తను తొలగిద్దాం అనే కార్యక్రమంలో భాగంగా 2వ వార్డు హనుమాన్‌నగర్‌లో కమీషనర సంపత్‌కుమార్, వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ నాయిని చంద్రంతోకలిసి వార్డులో ఖాళీ స్థలాలలో, రోడ్ల పక్కన ఉన్న నాళాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ ఇంటి ముందుకు ప్రతి రోజు చెత్త వాహనం వస్తుందని, చెత్తను వేరు చేసి చెత్త వాహనానికి అందించాలన్నారు. మంత్రి హరీష్‌రావు కృషితో ఎన్నో కార్యక్రమాలను మున్సిపాలిటీలో పూర్తి చేసామని, ఇక్కడి పనులను మిగతా మున్సిపాలిటీలు ఆదర్శంగా తీసుకున్నాయన్నారు. వార్డులో కొంతభాగం సిసి రోడ్డు నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రజలు రాజనర్సుకు తెలపగా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న యుజిడి పనులను పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ ఏఈని ఆదేశించారు. ఖాళీ స్థలాలలో పెరుగుతున్న చెట్లను, గడ్డిని చదును చేసుకోవాలని యజమానుదారులకు తెలిపారు. ఆరుబయట కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. సొంత స్థలం కలిగి ఉండి పూరిగుడిసెలో నివసించే ప్రజలతో మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారందరికీ మంత్రి హరీష్‌రావు సహకారంతో రూ. 3 లక్షలు అందజేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు

సిద్దిపేట జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్‌ను జిల్లా సమీకృత కార్యాలయంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అభివృద్ధి పథంలో కోహెడ

- తొమ్మిదేండ్ల పాలన దేశానికే ఆదర్శం
- రూ.2 కోట్ల 66 లక్షల అభివృద్ధి పనులు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

కోహెడ,జూలై 31,(మనం న్యూస్): తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి కుసుమాలు విరబూస్తున్నాయి. ఏండ్ల తరబడి నిరాదరణకు గురైన గ్రామాలు నేడు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. కోహెడ మండలంలో రూ.2 కోట్ల 66 లక్షల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసారు. మండలంలోని ఆరెపల్లి, బత్తులవానిపల్లి, నాగసముద్రాల, పరివేద, వరికోలు గ్రామాల్లో ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ శంకుస్థాపన చేసారు. అంతే కాకుండా మైసంపల్లి గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం, రూ.12 లక్షలతో నిర్మించనున్న మహిళా సమైఖ్య భవనం, నాగ సముద్రాల, పరివేద, సోమారంపల్లి, వరికోలులోఒక్కో ఊరులో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలు, గొట్లమిట్ట, నాగసముద్రాల గ్రామాల్లో రూ.1 లక్షతో నిర్మించిన హైమాస్క్ లైట్లను ఆయన ప్రారంభించారు. వింజపల్లి గ్రామంలో రూ.73 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమైఖ్య భవనం, ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడీ భవనాలను ఆయన ప్రారంభించి సిసి రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ చేసారు. ఆనంతరం హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ మాట్లాడుతూ మహత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ రాష్ట్రంలో సిద్ధిస్తుందన్నారు. గ్రామీణ తెలంగాణలో మౌళిక వసతుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో సీసీరోడ్లు, మురికి కాలువలు, మరుగుదోడ్లను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. ప్రతి గ్రామ అభివృద్ధికి నెల నెల ప్రభుత్వం నిధులు ఇస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలోనే ఉన్నాయని ఆయన తెలిపారు. వైకుంఠదామాలు, పల్లెప్రకృతి వనాలు, డంపింగ్‌యార్డులు, గ్రామాలలో సామాజిక భవనాలు, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పౌరునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పల్లెలు ఎంతో వెనుకబాటులో ఉండేవని, స్వరాష్ట్రం సాధించిన తర్వాత బంగారు తెలంగాణ లక్ష్యంగా సాగుతున్న కేసీఆర్ పాలనలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి గ్రామీణ ప్రాంతాలే పట్టుకొమ్మలని, ప్రజలంతా కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి-సురేశ్, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షుడు జాలిగం శంకర్, మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, తదితరులున్నారు.

ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ పంపిణీ

సిద్దిపేట, జూలై 31, మనం న్యూస్ ప్రతినిధి: సిద్దిపేట నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని కౌన్సిలర్ నాజియా అక్తర్ పటేల్, ఆర్‌టిఏ మెంబర్ ఇర్షాద్ హుస్సేన్ అన్నారు. సోమవారం 21వ వార్డుకు చెందిన 15 మంది యువతీ యువకులకు ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో అర్హత గల యువతీ యువకులకు లైసెన్స్ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ యువత అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నిమ్మ రజనీకాంత్‌రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 6న హాఫ్ మారథాన్

సిద్దిపేట, జూలై 31, మనం న్యూస్ ప్రతినిధి: ఆరోగ్య సిద్దిపేటలో భాగంగా మంత్రి హరీష్‌రావు చొరవతో పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో హాఫ్ మారథాన్ రన్ ఆగస్టు 6న నిర్వహించనున్నారు. హాఫ్ మారథాన్ కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు ఈనెల 4, 5 తేదీలలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో టీ షర్ట్ రన్ మెటీరియల్‌ను తీసుకోవాలని రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల బాపు రెడ్డి,ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డిలు తెలిపారు. ఆగస్టు 6వ తేదీన టీషర్ట్, రన్ మెటీరియల్ ఇవ్వడం కుదరదని తెలిపారు. ఆగస్టు 6న ఉదయం 5:30 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుండి రంగనాయక సాగర్ ప్రాజెక్టు వరకు రన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరింత సమాచారం కోసం 94404 94455, 90109 01511, 99669 35333 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

మణిపూర్‌పై ఎందుకీ మౌనం

- ప్రధాని ప్రజలకు వాస్తవాలు చెప్పాలి
- సేవ్ మణిపూర్ అంటూ ర్యాలీ

హుస్నాబాద్, జూలై 31, (మనం న్యూస్): మణిపూర్‌లో జరుగుతున్న దారుణాలు, హింసాకాండ పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిమోతి జయరాజ్ ప్రశ్నించారు. మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరసిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవ్ మణిపూర్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిమోతి జయరాజ్ మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్న బేటి పడావో బేటి బచావో అంటున్న ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాలు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల విషయంపై ప్రధాని మోదీ చేత మాట్లాడించాలని ఆయన డిమాండ్ చేసారు. మణిపూర్‌లో కుల రిజర్వేషన్ల కోసం జరుగుతున్న పోరాటాన్ని బిజేపీ సర్కార్ మతం వైపు తిప్పుతోందని ఆయన ఆరోపించారు. ఆనంతరం హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇసాక్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో మణిపూర్ ఘటన పై చర్చించేందుకు కేంద్రం ఎందుకు అనుమతి ఇవ్వడం లేదంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య లౌకిక భారతదేశంలో మహిళలను పైశాచికంగా హింసిస్తూ నడి రోడ్డు పై వివస్త్రలుగా తీసుకెళ్లిన బాధ్యులపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. వెంటనే మణిపూర్‌లో ఘటన ఎవరూ చేసారో గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

SURABHI DAYAKAR RAO COLLEGE OF PHARMACY
(Sponsored by Surabhi Educational Society)
Rimmanaguda(V), Gajwel(M), Siddipet(D)-502312
Approved by PCI, New Delhi, Affiliated to JNTU-H
ADMISSION NOTIFICATION FOR 2023-24
B. PHARMACY CATEGORY-B SEATS (30%; 18 seats)
Eligible candidates can apply for management seats in person by paying application fee of Rs.600/- from office. Last date for submission of filled application form is 31/08/2023
Contact Nos: 8179054347, 9246918821. www.sdrcpedu.org

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ప్రేమ్ సాగర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

హనుమకొండ, జులై 31, మనం న్యూస్ : కరంట్ షాక్ తో మతి చెందిన ప్రేమ్ సాగర్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు వి హన్మంత రావు, నాయిని రాజేందర్ రెడ్డి ఆర్థి సహాయం అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు నిర్లక్ష్యంతో చని పోయిన ప్రేమ్ సాగర్ కుటుంబానికి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు 10 లక్ష లు ఆర్థిక సహాయం అందించాలని, వరద భీభత్సంతో ఆర్థికంగా నష్టపో యిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. సోమవారం నగ రం జలమయిన సమయంలో హనుమకొండ వేయి స్థంబాల గుడి వెన కాల నివసిస్తున్న ఊట్ల ప్రేమ్ సాగర్ ఇటీవల కరంటు తీగ తగిలి కరంట్ షాక్ తో మతి చెందిగా వారి కుటుంబాన్ని పిసిసి మాజీ అధ్యక్షులు, రా జ్యసభ మాజీ ఎంపి హనుమంత రావు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అ ధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబా నికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అనంతరం పోతన నగర్ వరద ముంపుకు గురైన ప్రాంతాన్ని సందర్శించి బాధితులకు భరోసా ఇ చ్చారు. అలాగే మత్తడి పడ్డ భద్రకాళి చెరువును సందర్శించి, వడ్డేపల్లి 100 ఫీట్ రోడ్, నయీం నగర్ బ్రిడ్జి ను సందర్శించారు. ఈ సందర్భం గా పిసిసి మాజీ అధ్యక్షులు రాజ్యసభ మాజీ ఎంపి హనుమంత రావు మాట్లాడుతూ హనుమకొండ వేయి స్థంబాల గుడి వెనకాల నివసిస్తున్న ఊట్ల ప్రేమ్ సాగర్ ఇటీవల కరంటు తీగ తగిలి కరంట్ షాక్ తో మతి చెందటంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మతుని కు టుంబానికి ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి మనో ధైర్యాన్ని కల్పి స్తూ భరోసా ఇచ్చారు. కరంట్ వైరు తగిలి కరంట్ షాక్ తో చనిపోయిన ఊట్ల ప్రేమ్ సాగర్ మతికి పూర్తి బాధ్యత ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వ హించాలన్నారు. ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు నిర్లక్ష్యం వల్లే అతను చని పో యాడు కాబట్టి ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు మతిని కుటుంబానికి ఆర్థిక స హాయం అందించాలి, వారం రోజుల్లో వారి కుటుంబానికి ఆర్థిక సహా యం అందించకపోతే కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబానికి అండగా ఉం టూ పోరాడుతాం అని అన్నారు. ప్రభుత్వం తరపున కూడా చనిపోయిన కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. అధికా రులను, ప్రజలను అప్రమత్తం చేయకుండా, వరదల పై కనీస అంచనా లేకుండా, వడ్డేపల్లి, భద్రకాళి చెరువుల పై నిఘా లేకుండా నిర్లక్ష్యం వ హించడం వల్ల, నేడు నగరంలో ఉన్న చెరువుల కట్టలు తెగి, నీళ్లన్ని కాల నీల్లోకి, ఇళ్లల్లోకి చేరుతున్నాయి. భారీ వర్షాలు ఉన్నాయంటూ వాతావర ణ శాఖ మూడు రోజులు ముందుగానే ముందస్తుగా హెచ్చరించినా స్థాని క ఎమ్మెల్యే అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈరో జు నగర ప్రజలకు ఈ దుస్థితి పట్టింది, నేడు వరంగల్ ప్రజలు నీట ము నిగి ఆర్థికంగా నష్టపోయి తినడానికి తిండి, తాగడానికి నీళ్లు లేక అవస లు పడుతున్నారు, వరద బాధితులకు కనీసం నిత్యావసర సరుకులు కూ డా ప్రభుత్వం ఇవ్వడం లేదు, పక్క రాష్ట్రంలో నీ రాజకీయాల కోసం 500 వందల కార్లతో 600 కిలోమీటర్లు పోయినావు కదా కేసీఆర్.. తెలం గాణ ప్రజలు కష్టాల్లో ఉంటే 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న వరంగల్ కు ఎందుకు పోవట్లే ? స్మార్ట్ సిటీ చేస్తామని ప్రజా ధనాన్ని వధా చేసి, నేడు ఓరుగల్లు ప్రజలను వరదల్లో ముంచినావు నువ్వు, నీ కుటుంబం, మీ నాయకులు మాత్రం ఫాం హౌస్ లు కట్టుకుని సుఖంగా నిద్ర పోతు న్నారు, స్మార్ట్ సిటీ పేరుమీద ఏటా 300 కోట్ల రూపాయలు ఎటుపాయే ? అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మాటేమో గానీ ఉన్న డ్రైనేజ్ కాలువలు ముం చెత్తుతున్నాయి, ప్రధాన నాళాలు పూడిక లేక నిర్లక్ష్యం వల్లనే పేరుకు పోయిన నీరు అంతా నగరంలో చొరబడింది, అండర్ డ్రైనేజీ పనులు న త్తనడకన సాగడం, అసంపూర్తిగా ఉండటం నగర వాసులకు శాపంగా మారింది. 100 ఫీట్ రోడ్ లో నిర్మిస్తున్న డ్రైనేజి వల్లనే హన్మకొండ నగ రం నీట మునిగింది. ఏళ్లు గడుస్తున్నా పనుల్లో జాప్యం జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోలేదు ఎందుకంటే వారికీ అందాల్సిన పర్సం టేజ్ అందలేదు కాబట్టే నిర్లక్ష్యంగా వదిలేసారు. కాంట్రాక్టర్ స్థానిక ఎమ్మె ల్యే కు పర్సంటేజ్ ఇవ్వలేదు కాబట్టే డ్రైనేజ్ అసంపూర్తింగ ఉంది ఎన్ని రోజులు చేస్తాడు ఆపనిని అసలు కాంట్రాక్టర్ కు అవగాహనా ఉందా ? పక్కా ప్రణాళిక ఉందా ? కిక్కిరిసిన అక్రమ నిర్మాణాల వల్లే అడ్డగోలులో తట్టు ప్రాంతాలు ఏర్పడి ఎక్కడి వర్షపు నీరు అక్కడే నిలిచిపోయింది, న గరం నీట మునిగాక ప్రజలు బయటకు వెళ్లొద్దని సూచనలు ఇస్తున్నారే తప్ప సహాయక చర్యలు చేపట్టుతున్నామని చెప్పట్లేదు, ఇక్కడ పేద ప్రజ లు బిక్కు బిక్కుమంటూ బ్రతుకుతున్నారు. వరంగల్ ప్రజలకి తక్షణమే పదివేల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించి అందజేయాలని కాం గ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హ న్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేట ర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఆల్ ఇండియా ఎస్సి డిపార్టు మెంటు కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రె స్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకుడు మహమ్మద్ సమద్, డివిజన్ అధ్యక్షులు ఎస్ కుమార్ యాదవ్, సైండ్ల శ్రీకాంత్, గన్నారపు సంగీత్, మంద రా కేశ్, జి శివ ప్రసాద్, బొంత సారంగం, ఎర్ర మహేందర్ పాల్గొన్నారు.

అసిస్టెంట్ హెల్పర్ మతి

- గ్రామంలో విషాధ ఛాయలు

బచ్చన్నపేట, జులై 31, మనం న్యూస్ : బచ్చన్న పేట మండలంలోని ఇటుకా లపల్లి గ్రామానికి చెందిన రావుల గురువారెడ్డి (47) సోమవారం అనారోగ్య కారణం వల్ల మతి చెంద డంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. గురువారెడ్డి గతంలో కరెంట్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ హెల్పర్ గా పనిచేశావాడని ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు దూడల కనకయ్య తెలిపారు. చుట్టు ప్రక్కల గ్రామాలవారు ఏ చిన్న కరెంట్ సమస్య వచ్చిన వెంటనే సరిచేసేవాడని నాలుగు రోజుల క్రితంజ్వ రం రాగ ఆసుపత్రికి తీసుకెళ్లగా రక్తకాణాలు తక్కువయ్యాయని అం దులో పసికలు కూడా రావడంతో సోమవారం హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో మతి చెందినట్లు తెలిపారు. అందరి నో ళ్ళల్లో నాలుకలా వుండే వ్యక్తి చనిపోవడం జీర్ణించుకోలేక పోతు న్నామని ఫ్రెండ్స్ ఆవేదన చెందారు. మతుడికి భార్య శిరిష ఇద్దరు కొడుకులు ఉన్నట్లు తెలిపారు.

నియోజకవర్గంలో రోడ్ల పునరుద్దరణకు రూ.61 కోట్ల నిధులు మంజూరు

- సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే చల్లా

వరంగల్, జులై 31, మనం ప్రతినిధి : పరకాల నియోజకవర్గంలో రోడ్ల పునరుద్దరణకు రూ 61 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు గాను ముఖ్య మంత్రి కేసీఆర్ కి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కతజ్ఞతలు తెలిపారు. రూ 32 కోట్లతో నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారా వుపేట నుండి గీసుగొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామం వరకు (వయా సంగెం మండలంలోని నల్లబెల్లి, మొండ్రాయి, పల్లారుగూడ మీదుగా) రూ 29 కోట్లతో దామెర మండలంలోని ల్యాదె ల్ల గ్రామం నుండి పరకాల వరకు (వయా పులుకుర్తి క్రాస్, వెల్లం పల్లి, పరకాల వరకు) డబుల్ రోడ్లు మంజూరు కావడం జరిగిం దని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రహ దారుల పునరుద్దరణలో గ్రామాల పరిధిలో సిసి రోడ్లు, సైడ్ కాల్వ ల నిర్మాణం కూడ నిర్మాణం చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ రెండు ప్రధాన రహదారుల నిర్మాణంతో చాలా గ్రామాలకు రవాణా సౌకర్యం ఎంతో సులభంగా మారనుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ని అడగగానే రూ.61 కోట్లతో నియోజకవర్గంలో ప్రధానమై న రహదారుల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేసినందుకు సీఎం కెసిఆర్ కి ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజ ల, సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో మరిన్ని రహ దారుల పునరుద్దరణకు కషిచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

విద్యార్థులకు పోషక విలువలతో కూడిన స్నాక్స్ అందజేత

బచ్చన్నపేట, జులై 31, మనం న్యూస్ : బచ్చన్నపేట మం డలంలోని డబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చిర్రా సాయిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి నరేందర్ రెడ్డి సహకారంతో ప్రతిరోజు సాయంత్రం విద్యార్థులకు బెల్లం తో కూడిన పల్లి పట్టీలు, నువ్వుల ముద్దలు, బిస్కెట్స్ ఈ వి ధంగా రోజుకో రకమైన స్నాక్స్ ను అందజేస్తున్నారు. ఈ సంద ర్భంగా సోమవారం ట్రస్ట్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు శారీరకంగా దఢంగా ఉన్నప్పుడే మానసి కంగా దడంగా ఉంటారని అప్పుడు వారు విద్య నేర్చుకోవడా నికి సంసిద్ధులు అవుతారని తను పుట్టి, పెరిగిన ఊరి లోని పాఠ శాలలో చదువుతున్న విద్యార్థుల అభ్యున్నతికి తన వంతుగా ఎ ల్లప్పుడూ కషి చేస్తానని అన్నారు. కల్నల్ చేస్తున్న సేవలను గ్రా మస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు గొట్టె కనకయ్య, రత్నం, రఘుమూర్తి, ప్రవీణ్, రజిత త దితరులు పాల్గొన్నారు.

నేడు చలో రాజ్‌భవన్ విజయవంతం చేయండి : ఎస్ఎఫ్ఐ

కాటారం, జూలై 31, మనం న్యూస్ : నూతన జాతీయ వి ద్యా విధానం 2020 ని రద్దు చేయాలని కోరుతూ ఆగస్టు 1 ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే ''చలో రాజభవన్'' కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా కేంద్ర ప్ర భుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చిందని, ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేసి ప్రైవేట్, కార్పొరేట్ సెక్టారుకు లాభం చేసే చర్యలను తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశా రు. గిరిజన యూనివర్సిటీ ఇప్పటివరకు కేటాయించలేదని అ న్ని అన్ని అంశాలకు నిరసనగా ఆగస్టు 1వ తేదీన ''చలో రాజ్ భవన్'' కార్యక్రమం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఈవి శ్రీనివాస్ రావు

వరంగల్, జులై 31, మనం న్యూస్ : నూతనంగా బాధ్యత లు స్వీకరించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి ని సో మవారం కలెక్టర్ కార్యాలయంలో సామాజికవేత్త ఈవి శ్రీనివాస్ రావు మర్యాద పూర్వకంగా కలిసి భద్రకాళి అమ్మవారి శాలువా, ప్రసాదం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వరంగల్ జిల్లా పాలకవర్గ సభ్యులు నాడెం శాంతికు మార్, జీవితకాల సభ్యులు గుండం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంచార్జి ఎంపీడీఓతో ఇబ్బందులు

- స్టేషన్ ఘన్పూర్ ఎంపీడీఓ ను వెంటనే నియమించాలి
- మండల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది



స్టేషన్ ఘన్పూర్, జులై 31, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిన తర్వాత పెద్ద మండలాలను చిన్న మండలాలుగా విభజించారు అ యితే కొన్ని మండల కేంద్రాలలో కార్యాలయాలు లేక అధికారులు నానా ఇబ్బందులు పడుతున్నారు నియోజకవర్గ కేంద్రమైన స్టేషన్ ఘన్పూర్ ఎంపీడీఓ ఇంచార్జి పాలనలో కొనసాగుతున్నది అయితే అధికారులు సమ యానికి రాకపోవడంతో గ్రామాల నుండి వచ్చిన ప్రజలు ప్రజాప్రతినిధు లు వివిధ శాఖల అధికారులు ఇబ్బందుల గురవుతున్నారు ఈ ఇబ్బందు లను తొలగించాలంటే స్టేషన్ ఘన్పూర్ ఎంపీడీఓ ను వెంటనే నియమిం చాలని మండల ప్రజలు కలెక్టర్ ను కోరుతున్నారు. గతంలో పనిచేసిన ఎంపీడీఓ కుమారస్వామి ఏసిపి కి చిక్కడంతో గత కొంతకాలంగా ఇక్కడ ఖాళీ ఏర్పడింది అయితే కొంతకాలం చిలుపూరు ఎంపీడీఓ ను ఇంచార్జి గా పనులు చేయించారు తదుపరి ప్రస్తుతం జఫర్గడ్ మండల ఎంపీడీఓ ను ఇంచార్జి గా నియమిస్తూ పనులు చేయించే ప్రయత్నం చేస్తున్నారుకా నీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గమైన ఎంపీడీఓ ఇంచార్జి గా ఉండడం వలన అనేక శాఖల అధికారులు ఇబ్బందులు పడుతున్నారు నిత్యం ఎం పీడీఓ కార్యాలయంలో సమావేశాలు నిర్వహిస్తుంటారు ఇటీవల కాలంలో రెవెన్యూ గాని ఇతర మండల సర్వసభ్య సమావేశం గాని ఇతర పోలీస్ శాఖ అంగన్వాడీ ఆశా వర్కర్లు సమావేశాలు నిర్వహిస్తున్న సందర్భంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు కొంత ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా మండలంలోని 18 గ్రామపంచాయతీలో ఉన్నాయి నిత్యం వి విధ పనుల మీద ఎంపీడీఓ కార్యాలయానికి వస్తే సమాధానం చెప్పే వా రే కరువయ్యారు ఉన్న స్టాఫ్ మాత్రం పరిచయస్తులు కాదు ఇప్పటికీ కొం తమందికి అసలే తెలవదు. వివిధ గ్రామాల చెందిన సర్పంచులు ఎంపీ టీసిలు అదేవిధంగా వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ఎందుకంటే నిరుపేదల పింఛన్లు దాదాపు 30 పెండింగ్ లో ఉన్నాయి వీటిని సరిగా చేయడంలో ఉన్న అధికారులకు పట్టడం లేదు ఇటీవల భారీ వర్షాలు పడడంతో గ్రామాలలో అంత నష్టం వాటిల్లింది అ యితే ఏమైనా సమస్యలను చెప్పడానికి ఎంపీడీఓ కార్యాలయానికి వస్తే ఎంపీడీఓ లేకపోవడం ఇంచార్జి ఎంపీడీఓ అని చెప్పి దాటవేస్తున్నారు కా వున వెంటనే స్టేషన్ ఘన్పూర్ ఎంపీడీఓ లు నియమించాలని కోరుతున్నారు.

ఘన్‌పూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ దవాఖానా ఉన్నట్టా లేనట్టా?

స్టేషన్ ఘన్పూర్, జులై 31, మనం న్యూస్ : ఘనపూర్ నియోజ కవర్గంలో ఘనపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ దవాఖాన ఉన్నట్టా లే నట్టా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక సతీష్ ప్రభుత్వ అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మం డల కేంద్రంలోని ప్రభుత్వ దావకానకు ఉదయం రావాల్సిన డాక్టర్లు 12 గంటలు కావస్తున్నా రాకపోవడానికి కారణాలు ఏమిటని దీనిని జిల్లా సా యి ఉన్నదికాలో పర్యవేక్షణ చేయడంలో విఫలమయ్యారని ఆయన తీవ్రం గా విమర్శించారు ఇది ఒక్కరోజు రెండు రోజుల్లో కాకుండా నిత్యం జరిగే దతంగామని అయినా ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. ఒక్క డాక్టర్ కూడ లేకపోటంతో ఆరోగ్యం బాగాలేక చుపెట్టుకోవడనికి పేషెంట్లు వస్తే డాక్టర్ లేడు మరి స్థానిక ఎమ్మెల్యే రాజయ్య తొలి ఉప ముఖ్య మం త్రి ఆరోగ్య శాఖ మంత్రి గా ఉన్నప్పుడు 100 పడకల ఆసుపత్రి గా తీర్చి దిద్దుతనని పోస్ట్ మార్టం సెంటర్ ఏర్పాటు చేస్తానని చెప్పిన ఎమ్మేల్యే రా జయ్య అవి ఏమి ఏర్పాటు చేయలేక పోవడం సిగ్గుచేటు కనీసం 24 గం టలు డాక్టర్ అందుబాటులో పేషెంట్లకు ఉండే విధంగా ఐనా చూడండి లేకపోతే హాస్పిటల్ ఐనా ఎత్తి వేయండి అంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఘనపూర్ పట్టణ ప్రజలే గాకుండా చుట్టూ పక్కన గ్రామాల్లో ప్రజలు కూ డా వస్తుంటారు కానీ డాక్టర్లు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి ఉంది అలాగే జనగాం జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు అక్కడ ఉన్నటు వంటి జనరల్ హాస్పిటల్ ను ఘనపూర్ మండల కేంద్రానికి వచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యే రాజయ్య కషి చేయాలని కాం గ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డాక ర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 108 అదేవిధంగా ఆరోగ్యశ్రీ, ఇతర పరికరా లతో అత్యధిక వైద్యాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కినదని రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తప్పకుండా నిరుపేదలకు వైద్యాన్ని అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కతాన్ని చేయమతో ఉందని వారు అన్నా రు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేం దుకు స్టేషన్గన్పూర్ నుండి శాసనసభకు పంపించాల్సిన అవకాశం మనం క ల్పించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం, జిల్లా ఓబిసి సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ కోలా శ్రీనివాస్ గౌడ్, గుర్రం సోమయ్య, జంపాల శ్రీనివాస్, కళకొల ర ఘు, పొన్న శేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ కంపెనీలు వినియోగదారులను ఇబ్బందులు పెట్టవద్దు

- డాక్టర్ పల్లెపాడు దామోదర్

హనుమకొండ, జులై 31, మనం న్యూస్ : ఇన్సూరెన్స్ కంపెనీలు వి నియోగదారులను ఇబ్బందులు పెట్టవద్దని వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. సోమవారం ఉద యం హనుమకొండ రాంనగర్ లోని వినియోగదారుల సలహా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినియోగదారుల చైతన్య సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని వివిధ ఇన్సూరెన్స్ కంపె నీలు వాహనాలకు సంబంధించిన ఫిర్యాదులపై మాట్లాడుతూ ప్రకతి వైప రీత్యాలు వర్షాకాలంలో వర్షాల వల్ల కారు ఇంజన్లు పాడైపోవడం సహజ మేనని అన్నారు. వర్షాకాలంలో ప్రయాణంలో కారు ఇంజన్లు చెడిపోవడం రిపేరింగ్ వల్ల రెండు లక్షల నుండి 8 లక్షల వరకు ఖర్చు అవుతున్నదని ఈ క్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీలు వినియోగదారులకు క్లైమ్ లో ఇబ్బం దులకు గురి చేస్తున్న ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఇన్సూరె న్స్ కంపెనీలు కార్లు మొదలుకొని అన్ని రకాల వాహనాలకు సర్వసాధా రణంగా సమీకత భీమా కాంప్రహెన్సీవ్ కార్ ఇన్సూరెన్స్ పాలసీలు చేసు న్నాయని ఇట్టి పాలసీల ప్రకారం ఇంజన్ రిపేరింగ్ ఖర్చుతో పాటు కొత్త విడిభాగాలు ఖర్చులు కూడా క్లైమ్ చేసుకోవచ్చని డాక్టర్ పల్లెపాడు దామో దర్ తెలిపారు. కాబట్టి ఇన్సూరెన్స్ కంపెనీలు వినియోగదారులను ఇబ్బం దులకు గురి చేయవద్దని అన్నారు. వినియోగదారుల కమిషన్లు కూడా ఇ దేరీతిలో తీర్పులను ఇస్తున్నాయని వివరించారు. వినియోగదారుల మం డలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ వర్షాకాలంలో వినియోగదారులు త్రాగునీటి వల్ల అతి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. వర్షాకాలంలో త్రాగునీరు వరదలు డ్రైనేజీల లీకేజీల ద్వారా నీరు కలుషితమవుతుందని వినియోగదారులు చిన్న పిల్లలు హాని కరమైన రోగాల బారిన పడుతున్న క్రమంలో స్థానిక సంస్థలు సరియైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పన్నులు చెల్లిస్తున్న వినియోగదారుల కు సరియైన సేవలు ఇవ్వాల్సిన బాధ్యతను స్థానిక సంస్థలు విస్మరించ రాదని సాంబరాజు చక్రపాణి అన్నారు. జిల్లా వినియోగదారుల సలహా సంఘం సభ్యులు న్యాయవాది మల్యాల మనోహర్ రావు వివిధ న్యాయ సందేహాలను నివత్తి చేసారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సలహా సంఘం సభ్యులు కవిరాజ్, హెప్సిబా, గీతాంజలి, వినోద, జోష్ణ, శ్రీలత, మంజుల, నరేష్ పాల్గొన్నారు.

అఘాయిత్యాలకు నిరసనగా శాంతి ర్యాలీ

వరంగల్, జులై 31, మనం న్యూస్ : మతంపేరిట మారణ హో న్ని సష్టిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా భారతదేశం అన్ని మతాలకు నిల యంగా సందేశమివ్వాలని దేశంలో క్రైస్తవులపైన జరుగుతున్న, హిం సాకాండలు పునరావతం కాకుండా ఉండాలని క్రైస్తవ కూకిలపై జరి గిన దాడిని వరంగల్ కల్వరి టెంపుల్ ఎగ్జిక్యూటివ్ జయరాజు తీవ్రం గా ఖండించారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దా డులకు నిరసనగా క్రైస్తవ సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించాము అని వారు తెలియజేసారు. క్రైస్తవ సంఘాలు పెద్ద ఎత్తున ప్లకార్డులతో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. మ ణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, లైంగిక వేధిం పులకు గురి చేసిన సంగతి తెలిసిందే. తమకు జరిగిన అవమానంపై బాధిత యావత్ లోకం అంత తెలిసిన విషయమే కాగా అక్కడ జరుగుతున్న హింసకాండకి నిరసనగా దేశం మొత్తం మీద క్రైస్తవులు హింసని అపి అక్కడ ఎలాంటి హింస జరుగకుండా చూడాలని సోమవారం వరంగల్ ట్రైసిటీస్ శాంతి ర్యాలీకి పిలువునివ్వగా ట్రైసిటీ లో ఉన్న సంఘాలు అలాగే వరంగల్ కల్వరి టెంపుల్ వారు శాంతి ర్యాలీలో పెద్ద ఎత్తునా పాల్గొన్నారు. మణిపూర్ లో క్రైస్తవులపై హింసని అలాగే దాడులని అపాలని నినాదాలు చేస్తూ శాంతియు తంగా హనంకొండ సెంటినరి బాప్టిస్ట్ చర్చి నుండి వరంగల్ కలెక రేట్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉడుముల బాల, జాన్ మార్కండేయ, జోసఫ్, మాజీ కార్పొరేటర్, బోడ అనయ్, 3 వ డివిజన్ కార్పొరేటర్ జన్ను అనిల్, షిభారాణి, వరంగల్ కల్వర్ టెంపుల్ ఎగ్జిక్యూటివ్ జయరాజు, పాస్టర్ హనోక్, దే వప్రసాద్, రమేష్, రత్నాకర్, జనార్ధన్, శారొన్, ప్రశాంత్, శాలేం, తేజ, మోషే, రంగయ్య, లక్ష్మణ్, సిస్టర్స్ లత టీమ్ లు పాల్గొన్నారు.

హాస్టల్ భవనాల మరమ్మతులకు నిధులు

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వెల్లడి

వికారాబాద్, జూలై 31, మనం ప్రతినిధి: వర్షాల కారణంగా సంక్షేమ శాఖల వసతి గృహాల భవన స్థితిగతులను పరిశీలించిన అనంతరం అవసరమైన మరమ్మతులకు అంచనా నివేదికలను పంచాయతీ రాజ్ శాఖ ఈఈకు వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాలలో అవసరమైన విద్యుత్తు, త్రాగునీరు పారిశుధ్య ఇతర మరమ్మతు పనులను చేపట్టేందుకు అవసరమైన ఖర్చు అంచనాల నివేదికలను పంచాయతీరాజ్ ఈఈకు వెంటనే అందజేసి తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాల కారణంగా పాఠశాలలు, వసతి గృహాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రపరచాలని సూచించారు. విద్యార్థులకు మంచి భోజనం, స్వచ్ఛమైన త్రాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల కారణంగా షార్ట్ సర్క్యూట్ల వల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టి అనుకూలమైన వాతావరణం ఉన్నందున హరితహారంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. స్వతంత్ర దినోత్సవ

వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులందరూ సిద్ధం కావాలని కలెక్టర్ అధికారు ఆదేశించారు. తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా ముద్రించబడిన గ్రూప్-2 స్టడీ మెటీరియల్ ను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి మల్లేశం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్లతో కలిసి జిల్లా కలెక్టర్ స్టడీ మెటీరియల్ ను ఎస్సీ అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఆగస్టు 29, 30 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ - 2

స్టడీ మెటీరియల్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అనంతరం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం123 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిష్కరించే దిశగా సత్వర చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ (లోకల్ బాడీస్), వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ దరఖాస్తులకు ఆహ్వానం

వికారాబాద్, జూలై 31, మనం ప్రతినిధి:ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటింటా ఎన్నోవేటర్ అనే కూడా పత్రికను కలెక్టర్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల ద్వారా తమలోని సృజనాత్మకతను వెలికితీసే 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమం ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ వారు జిల్లాలో అన్ని రంగాలలోని ప్రజల నుండి వాట్సప్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని, గ్రామాలలో, పట్టణాలలో ఉండేఅన్ని రంగాలు, వర్గాల నుండి ఆవిష్కరణలు ఆహ్వానించబడుతున్నట్లు, అంటే గ్రామీణ ఆవిష్కరణలు, విద్యార్థుల ఆవిష్కరణలు, ప్రారంభ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలైనవి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణ వివరాలు తెలుపాలని అన్నారు.ఆవిష్కర్త పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, జిల్లా, ఆవిష్కరణ పేరు, ఆవిష్కర గురించి 6 వాక్యాలు,ఆవిష్కరణకు సంబంధించిన 4 ఫొటోలు, ఆవిష్కరణకు సంబంధించిన 2 నిమిషాల వీడియోను 9100678543 అనే నంబరుకు వాట్సప్ ద్వారా వచ్చే ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపిక అయిన ఆవిష్కరణలను జిల్లాలో ఆగస్టు 15 న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వాటిని ప్రదర్శించే అవకాశం ఉంటుందని, ఆవిష్కర్తలకు సర్టిఫికేట్ల ప్రదానంతో పాటు టీఎస్ఐసీటీం ద్వారా ఉత్తమ ఆవిష్కరణలకు సాంకేతిక సహకారం కూడా అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి,ఈ- డిస్ట్రిక్ మేనేజర్ మహేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపీపీ బాలేశ్వర గుప్తా

యాలాల్ జులై 31 మనం న్యూస్ వానాకాలం సీజన్లో గో జాతి గేద జాతి పశువులకు గాలికుంటు వ్యాధి సోకే అవకాశం ఉండటంతో ప్రభుత్వం అందించే వ్యాధి నిరోధక టీకాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పగిడ్యాల గ్రామంలో సర్పంచ్ బసిరెడ్డి, మండల పశు వైద్యాధికారి శ్రీకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను 30 రోజులపాటు అన్ని గ్రామాలలో అందించనున్నామన్నారు. మూడు టీములుగా పశు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రతిరోజు మూడు గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నమన్నారు. మండల వ్యాప్తంగా 12, 400 పశువులకు ఈ వ్యాధి నిరోధక టీకాలను అందించనున్నారు. మండలంలోని అన్ని

పశు వైద్యశాలలో టీకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ టీకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. పశు వైద్య సిబ్బంది స్వయంగా ప్రతి గ్రామానికి వచ్చి అందించే విధంగా పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మండల ప్రాంతంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు ఎంపీటీసీ రాములు, సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆశన్న, సీనియర్ నాయకులు పేర్కంపల్లి వెంకట్, పశు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తాం

- మండల పార్టీ నూతన అధ్యక్షులు రమావత్ నర్సింగ్ నాయక్

కోట్పల్లి జులై 31 మనం న్యూస్: టిఆర్ఎస్ గత తొమ్మిదేళ్లుగా పాలిస్తున్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు మనందరం సైనికుల్లా పనిచేయాలని మండల నూతన పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ తెలిపారు. సోమవారం నూతనంగా మండల పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి నా అనంతరం సమావేశాన్ని చేశారు. ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్, స్వామి వివేకానంద బసవేశ్వర విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రధానవేదుల గుండా ర్యాలీని నిర్వహించారు అనంతరం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ పేదోడి రక్తాన్ని పీలుస్తూ నిరంకుశ పాలనకు సాగిస్తుందని, ఇక ఆ పార్టీకి నూకలు చెల్లాయని ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీ పై వ్యతిరేకత ఉందని నేడు స్పష్టమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదోడి పార్టీ అని గుర్తు చేశారు. పేద దళితులను అభివృద్ధి చేస్తానని ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని ఉన్నోడికి ఇచ్చి పేదోడి నెత్తిన అప్పుల మూట పెట్టి నాన్న ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. పేదోడి రక్తాన్ని పిండి దొరల పాలన కొనసాగిస్తుందని అన్నారు. దళిత బంధు పేరుతో రైతులకు వచ్చే 90% సబ్సిడీని ఎత్తేసి రైతుల నోట్లో మట్టి కొట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఐబ్ అన్సారి బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాధవ్, రాసిరెడ్డి, నరసింహారెడ్డి, రాములు, నాయక్ రమేష్, రాథోడ్, అంజయ్య,ఏసు, అక్బర్, రాంచందర్, లవ కుమార్, బిచ్చయ్య, నర్సింలు, ఆశయ, లాలన్న, వినోద్, ముకుంద, మాణిక్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ఆర్డీఓ శ్రీనివాస్ రావుకు తపస్ సంఘం నేతల వినతి

తాండూరు, జులై 31 మనం న్యూస్: తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ రావుకు తపస్ రాష్ట్ర కోశాధికారి కె. లక్ష్మీకాంత రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందంలు వినతిపత్రం సోమవారం అందజేశారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నేతలు డిమాండు చేశారు. ఉపాధ్యాయ ఉద్యమ జాగరణలో భాగంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 ఏండ్లులుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేవని, ఐదేండ్లుగా బదిలీలు కూడా జరగడం లేదన్నారు. రెండో పీఆర్సీ కమిటిని నియామకం చేపట్టాలని, ఉద్యోగులకు ఐఆర్ ను ప్రకటించాలన్నారు. దీంతో ఉపాధ్యాయులు నిరాశలో ఉన్నారన్నారు. అదేవిధంగా పాఠశాలలకు వాచ్ మెన్లను నియవి. మంచాలని, స్కావెంజర్లను నియమించాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు పెండిగ్ లో ఉన్న పండిత్, పీఈటీ ఆఫ్ గ్రేడేషన్స్, మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్య

లు పరిష్కరించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా మీడియా కన్వీనర్ జీ, బస్వరాజ్, తాండూరు నియోజకవర్గ కన్వినర్ శ్రీశైలం,యాలాల మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల బాధ్యులు భరత్. డి. శ్రీనివాస్, సిద్రామేశ్వర్ తాండూరు, పెద్దేముల్ మండలాల అధ్యక్షులు శ్రీనివాస్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుని ఉన్నత చదువు కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం

ఎల్బీనగర్, జూలై 31, (మనం న్యూస్) : తల్లిదండ్రులు లేని దివ్యాంగునీ ఉన్నత చదువు కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం ను ఆరాధ్య గ్రూప్ ఆఫ్ కంపెనీ సీఈవో ఎం శ్రీనివాసరావు సోమవారం అందజేశారు. చైతన్యపురిలోని ప్రభుత్వ వికలాంగుల వసతి గృహంలో ఉంటున్న చిత్తలూరి వేణు ఒరిస్సా యూనివర్సిటీ కి చెందిన ఎంఎస్ఎం ఈ ఎంబీఏ లో ఆల్ ఇండియాలో 26 ర్యాంకు సాధించాడు. ఆ యూనివర్సిటీలో రెండేళ్ల కోర్సు కాలానికి ర్యాంకు సాధించిన డబ్బులు కట్టాల్సి ఉన్నందున దాతల సహాయం కోసం ఎదురు చూశాడు. ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ద డిజేబుల్ (ఫెడ్) చైర్మన్ గంగారం, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ మహిళా విభాగం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి ఆధ్వర్యంలో సీఈఓ శ్రీనివాసరావును కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించి వెంటనే వేణు చదువు కోసం శ్రీనివాసరావు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాడు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక భారంతో ఉన్నత చదువులు చదువుకోవడానికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడ్ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, సర్పంచ్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్బినగర్ ట్రాఫిక్ డీసిపి శ్రీనివాస్‌కు సన్మానం

ఎల్బీనగర్, జూలై 31, (మనం న్యూస్) : ఎల్ బినగర్ డిసిపిగా (ట్రాఫిక్) భాద్యతలు స్వీకరించినఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన డి శ్రీనివాస్ ఎస్పిగా పదోన్నతి పొంది ఎల్ బి నగర్ డిసిపిగా (ట్రాఫిక్) భాద్యతలు స్వీకరించిన సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ ఆమనగల్ అధ్యక్షులు లయన్ యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లయన్ జూలూరి రమేష్, లయన్ బండెల రామచంద్ర రెడ్డి, లయన్ బి.వెంకట్, లయన్ మట్ట మదన్ గౌడ్, లయన్ యాదయ్య, అడ్వకేట్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

- నిరూపించే దమ్ము ధైర్యం ఉందా....?
- నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు.....?

వికారాబాద్, జూలై 31, మనం న్యూస్ : మేము అనగా మండల దళిత బంధులబ్ధిదారులు నేను ఏ అంజయ్య నరసయ్య గ్రామం.మండలం ధారూర్ శనివారం రోజున దోర్నాల బ్రిడ్జి దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేయడం జరిగింది.అట్టి ధర్నాలో బ్రిడ్జికి సంబంధించిన మాటలు కాకుండా దళిత బంధు విషయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు లక్షల లంచం తీసుకున్నారని మాన్ సింగ్, గ్రామం దోర్నాల్ తండా ఆరోపించడం జరిగిందని.ధరూర్ మండలంలోని దళిత బంధు లబ్ధిదారులము మేము ఎవరికి కూడా ఒక్క రూపాయి లంచం ఇవ్వ లేదు, తప్పుడు ఆరోపణలు చేసిన మాన్ సింగ్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని దారుర్ మండల దళిత బంధు లబ్ధిదారులము కోరుచున్నాము.అదే ధర్నా కార్యక్రమంలో మా ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు రాజు నాయక్,గారిని వ్యక్తిగతంగా, ఆత్మగౌరహౌ దెబ్బతినే విధంగా కించపరిచి మాట్లాడడం జరిగింది కావున వారి యొక్క ఆత్మ గౌరవం కించపరిచే విధంగా మాట్లాడిన రఘువీరా రెడ్డి, రాములు, బాబా ఖాన్, రవి, రాఘవేందర్ గౌడ్ గారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధారూర్ పోలీసులకు సోమవారం నాడు ఫిర్యాదు చేశారు.

ముత్యాల ధర్మశాలను ఎండోమెంట్ నుండి తొలగించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జూలై 31 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు గౌరవ ఇంద్రకరణ్ రెడ్డి గారిని కలిసిన, వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,వికారాబాద్ పట్టణంలోని ముత్యాల ధర్మశాల ను ఎండోమెంట్ నుండి తొలగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే వినతికి మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు అమ్రాది నర్సిములు, విజ య్ కుమార్, మాణిక్ ప్రభు, శ్రీరాములు, వేణుగోపాల్, మాణి క్యం, రఘునందం, రాజ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు

- రేపటినుండి అడ్మిషన్లకు ఆహ్వానం

దౌల్తాబాద్, జులై 31, (మనం న్యూస్) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలానికి నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.అలాగే రేపటి నుండి అడ్మిషన్లు ప్రారంభిస్తామని కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్ తెలిపారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ప్రారంభించడానికి తరగతి గదులను ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ జడ్పిటిసి కోట్ల మైపాల్ వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి స్థానిక సర్పంచ్ శిరీష రమేష్ మరియు నరోత్తం రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి అనుకూలమైన వాతావరణం విశాలమైన తరగతి గదులు అనుకూలంగా ఉన్నవి అని తెలిపారు. కావున దౌల్తాబాద్ మండల వివిద గ్రామాల విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సాయినాథ్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలానికి జూనియర్ కళాశాల రావడానికి కొడంగల్ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి కృషి ఎంతో ఉందని తెలిపారు అందుకు దౌల్తాబాద్ మండల ప్రజా ప్రతినిధులు పెద్దలు యువకులు మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

స్కూల్ విద్యార్థుల ఆటో బోల్తా

- పలువురు విద్యార్థినిలకు గాయాలు
- కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్,
- హాస్పిటల్ సుపరిడెంట్ తో ఫోన్ లో వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే పట్నం
- తీవ్ర గాయాలైన వారిని హైదరాబాద్ హాస్పిటల్స్ కి తరలించాలని ఆదేశం

కొడంగల్, జూలై 31 (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో రోడ్డుప్రమాదం జరిగింది. స్కూల్ విద్యార్థులతో వెళ్తున్న ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ఆటోలో 18 మంది విద్యార్థినిలు ఉన్నట్లు తెలుస్తోంది. కొడంగల్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్ మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ ప్రమాదానికి గురైన విద్యార్థులను పరామర్శించి, రక్త గాయాలైన వారికి ప్రత్యేక ట్రీట్మెంట్ మరియు స్కానింగ్, మెడిసిన్ వంటి సదుపాయాలను కల్పించాలని, ఎలాంటి ఇబ్బందీ ఉన్న తమను సంప్రదించాలని కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ తెలిపారు.

మర్పల్లి రోడ్డును మంజూరు చేయండి

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జూలై 31 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, శాసనసభ వ్యవహారాలు మరియు గృహనిర్మాణ శాఖ మాత్యులు వేముల ప్రశాంత్ రెడ్డి గారిని కలిసిన, వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,వికారాబాద్ కు నూతన రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి 96 కోట్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.మర్పల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కొరకు 12 కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే వినతికి మంత్రి గారు సానుకూలంగా స్పందించారు.

ఆర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి

సూర్యాపేట, జూలై 31, మనం ప్రతనిధి: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చే ఆర్జీలను అర్హతమేర పరిశీలించి వెంటనే పరిష్కరించేవిధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజలనుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలు దూర ప్రాంతాల నుండి ఇక్కడి వస్తుంటారని వారి ధరఖాస్తులను అధికారులు నిరక్ష్యం వహించరాదన్నారు. అందిన ధరఖాస్తులలో ఆయా శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు వెంటనే పరిష్కరం చూపాలని ఆదేశించారు. ఎక్కువగా భూసమస్యలపై ఆర్జీలు వస్తున్నాయని పేర్కొన్నారు. మొత్తం 44 ఆర్జీలు వచ్చాయని తెలిపారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టల్ ఆవిష్కరణ

జిల్లా వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించి వాటి ప్రాముఖ్యతను గ్రామ స్థాయివరకు వివరించి తల్లిపాలపై సంపూర్ణ అవగాహన కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని డిడబ్ల్యూవో జ్యోతి పద్మను కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశించారు. ఆగస్టు రెండో తేదిన అన్ని మండలాలలో అవగాహన సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి ప్రజా ప్రతినిధులను కూడా ఆహ్వానించాలని, 4వ తారీఖున విఓలందరు తమ పరిధిలోని గర్భిణి స్త్రీలు, యువతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు వెంకటరెడ్డి, ప్రియాంక, జడ్పీ సీఈఓ సురేష్, పిడి కిరణ్, డిపిఓ యాదయ్య, డిఎఓ రామారావు నాయక్, ఆర్‌డిఓ వీరబ్రహ్మచారీ, ఈఈ వెంకటేశ్వర్లులతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ధరఖాస్తులపై 6గురు అధికారులతో కమిటీ

ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ఆర్జీలను పరిష్కారం జరిగుతుందాలేదా ప్రతి వారం ధరఖాస్తులు సంబంధిత శాఖలకు చేరుతున్నాయలేదా అనే అంశంపై ఈడిఎం ఎన్ఐసి అపరేటర్ హర్షద్ నేతృత్వంలోని డాటా ఎంట్రీ ఆపరేటర్ బృంధంతో కూడిన ఎండార్స్‌మెంట్ లో సరైన విధంగా జారీ అయినవాలేదా అనే అంశాలను పర్యవేక్షించడానికి జడ్పీ సీఈఓ, ఎఓలను నియమించడం జరిగిందని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ పేర్కొన్నారు. అధనపు కలెక్టర్ ఆర్జీల అడిట్‌లో భాగంగా హుజుర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలోని మండలాల భూముల విషయానికి సంబంధించి డివిజనల్ అధికారి ఆర్‌డిఓలు, డిటిలు, ప్రతి శుక్రవారం నెలకు ఒకసారి ఎమ్మార్ఓలు సాయంత్రం 5 గం. తప్పకుండా సమీక్షించాలని ఆదేశించారు. అదేరోజు మేనేజర్ లేదా ప్రజావాణి పిటిషన్లు పర్యవేక్షించే వ్యక్తితో సమీక్షించబడాలని అన్ని నీటి పారుదల సమస్యలు సత్వరమే పరిష్కరించబడాలని సూచించారు. అధనపు కలెక్టర్ వెంకటరెడ్డి రెవెన్యూ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో ఆర్‌డిఓ పాటు డిటిలందరు ప్రతి శుక్రవారం సాయంత్ర డిఎస్ఓ, డిఎం, ఎపిడి సేకరణ, డిసిఓ కార్యాలయం, సిఎస్ఆర్ అన్ని పౌర సరఫరాలు, వరి కొనుగోలు అంశాలపై సమీక్షించాలని తెలిపారు. అలాగే సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు పరుస్తున్న అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని విద్యాధికారి ఆధ్వర్యంలో అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్ సీట్లు మొదలైనవి ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ సిఈఓ ఆధ్వర్యంలో అన్ని సంక్షేమ పెన్షన్‌లు, గ్రామ పంచాయితీ గ్రీవెన్స్ సమస్యలు, పరిశీలన చేపట్టాలని పేర్కొన్నారు.

సీఐని సన్మానించిన సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షులు ముకుందారెడ్డి

నాగారం, జూలై 31, (మనం న్యూస్): సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట కమిటీ ఆధర్యంలో సమాచార హక్క వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి సోమవారం నాగారం సర్కిల్ నూతన సీఐ శివశంకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల సురేందర్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ కార్యదర్శి చిత్తలూరి యాదగిరి, నాగారం మండల అధ్యక్షుడు తీగుళ్ల ప్రశాంత్, సభ్యులు కన్నెబోయిన శ్రవణ్, కడారి ప్రశాంత్‌రెడ్డి, చిరక నరేందర్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

నాగారం, జూలై 31, (మనం న్యూస్): మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఎంపీపీ కూరం మణివెంకన్న ప్రారంభించారు. ఈసందర్భంగా పశువైద్యులు బత్తుల రవి మాట్లాడుతూ మొత్తం 89 తెల్ల పశువులకు 21 నల్ల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని తెలిపారు. ఆనంతరం జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి డి. శ్రీనివాసరావు రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాధాన్యతను వివరించారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి సహాయ సంచాలకులు డాక్టర్ రవిప్రసాద్, మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి, పసునూర్ జేవివో వై. నాగరాజు, పణిగిరి ఎల్.ఎస్.ఏ.టి మురళి, అటెండర్, మధుసూధన్, రైతులు కృపాకర్‌రెడ్డి, లింగమల్లు, ఉపేందర్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నేరవేర్చాలి

జాజిరెడ్డిగూడెం, జూలై 31, (మనం న్యూస్): పారిశుద్ధ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నేరవేర్చాలని బహుజన సమాజ్ పార్టీ జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ అన్నారు. సోమవారం బహుజన సమాజ్‌వాధి పార్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు సంఘీభావంత తెలిపి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా సీనియర్ నాయకులు దాసరి శ్రీను మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు అండగా ఉంటు వారి డిమాండ్లను నేరవేరేంత వరకు పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మల్లెపాక వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి శతకోటి కోటేశ్వర్లు, మండల కార్యదర్శి వీడి వెంకన్న, కన్వీనర్ జీడిసరోజ, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురు కుటుంబాలకు ఆర్థిక సాయం

జాజిరెడ్డిగూడెం, జూలై 31, (మనం న్యూస్): ఆరాధ్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతి చెందిన పగిడిమర్రి రాజు కుటుంబానికి రూ. 5వేలు, గొల్ల అర్వపల్లికి రూ. 3వేల ఆర్థిక సాయంను ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారులు తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదల ప్రజలకు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సభ్యులు మొగిలి ప్రసాద్‌ముదిరాజ్, కొమ్ము విజయ్, నర్సింగ వెంకటేశ్వర్లు, శిగ రవి, బింగి కృష్ణమూర్తి, బాబురావు, సత్యనారాయణ, సోమయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు రోడ్లపై అప్రమత్తంగా ఉండాలి



సూర్యాపేట, జూలై 31, మనం ప్రతినిధి: వ్యవసాయ పనుల దృష్ట్యా రైతులు రోడ్లపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాధు దారుల నుండి ఆర్జీలను స్వీకరించి మాట్లాడారు. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు ట్రాక్టర్లను నడిపేటప్పుడు ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే ప్రతి ధరఖాస్తును సంబంధిత పోలీస్ అధికారి సమస్య పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మొత్తం పది పిర్యాధులు రావడం జరిగిందని తెలిపారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

తిరుమలగిరి, జూలై 31, మనం న్యూస్: గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువులకు టీకాలు ఇచ్చామని వెటర్నరీ డా. రజిత తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పశువుల వైద్య శాలలో వ్యాధి నివారణ టీకాలను పశువులకు ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ. ఈ నెల 31 నుండి ఆగస్టు 3వరకు ఈ టీకాలను అందజేసే కార్యక్రమం ఉంటుందని, గ్రామంలోని రైతులు, తమ గేదేలకు, ఆవులకు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ, మూతి డెక్కవాపు టీకాలను ఇప్పించుకోవాలని సూచించారు. అదేవిధంగా చెవిపోగులు రిజిస్ట్రేషన్ చేయబడునని, ఆధార్, ఫోన్ నెంబర్‌ను తప్పని సరిగా తీసుకురావాలని పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

తిరుమలగిరి జూలై 31 మనం న్యూస్ః పారిశుధ్య కార్మికుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ బహుజన్ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో ఎంపిఓ మారయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు అందజేసే వేతనాలే గ్రామ పంచాయితీ సిబ్బందికి కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెపాక కృష్ణ, దీలిప్, చింటు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌తో దునుపతుండగా రైతు, ట్రాక్టర్ డ్రైవర్ మృతి

జాజిరెడ్డిగూడెం, జూలై 31, (మనం న్యూస్): వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా ట్రాక్టర్ మీదుగా పోయి రైతు, ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లి గ్రామంలో సోమవారం చేటుచేసుకుంది. స్థానికులు తెల్పిన వివరాల ప్రకారం.పర్సాయపల్లి గ్రామానికి చెందిన రైతు మిడతపల్లి మల్లయ్య(65) పొలంలో అదే గ్రామా నికి చెందిన ట్రాక్టర్‌ను బొల్లంపల్లి గ్రామా నికి చెందిన డ్రైవర్ పసుల రామలింగయ్య (50) దున్నుతు న్నాడు. ప్రమాదవశాత్తు రైతు కాళ్ల మీదుగా ట్రాక్టర్ ఇనుప చక్రా లు పోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. దీం తో కంగారు పడిన డ్రైవర్ రామలింగం కిందకు దూకేక్రమంలో కాళ్లు పైకి తలకిందులుగాపడ డంతో ట్రాక్టర్ ఇనుప చక్రాలు మీదుగా పోయి అక్కడికక్కడే చని పోయారు. ఇరు కుటుంబాల్లో విషాదచాయాలు అలుముకున్నాయి. ఇరు కుటుంబాల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అం జిరెడ్డి తెలిపారు. కాగా మల్లయ్యకు భార్య, ముగ్గురు కుమా ర్తెలు, ఒకు కుమారుడు ఉన్నారు. అ లాగే రామలింగయ్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

సూర్యాపేట టౌన్, జూలై 31, మనం న్యూస్: పట్టణంలోని పలు వార్డులలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ పాలకమండలి సభ్యులు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యలయంలో చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అధ్వక్షతన పుర పాలక మండలి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్‌లు తమ తమ వార్డులలోని సమస్యలతోపాటు రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ పోల్స్ ఏర్పాటు వంటి మౌళిక వసతుల కల్పన కోసం అధికారులు చర్యలు చేపట్టే విధంగా చూడాలని కొరుతూ సభ దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్‌లు మాట్లాడుతూ. ప్రభుత్వం ఇస్తున్న ఆసర పెన్షన్ కొరకు వార్డు ప్రజలు జమ్మిగడ్డ, శ్రీరామ్‌నగర్‌లోని పోస్టఫీస్‌ల వద్దకు వెళుతున్నారని, దీంతో వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, జాతీయ రహదారి 65 ప్రక్కన ఉన్న డ్రైనేజీలపై మూతలు పగిలిపోయాయని, దీంతో ప్రజలు అసౌర్యం కలుగుతుందని, వాటి స్థానంలో కొత్తవాటిని పెట్టి సరి చేయాలని, పట్టణంలో జరిగే వివిధ అభివృద్ధి పనులలో పాలక మండలి సభ్యుల పేర్లను శిలఫలకంపై ఉండాలే చూడాలని, పారిశుధ్యం నిర్వాహణ సక్రమంగా జరిగేలా చూడాలని, రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ ప్రజలకు సర్టిఫికేట్స్ జారీ చేసే విషయంలో ఇబ్బంది పెడుతున్నాడని, రహదారులు లేని చోట గుంటలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే క్రమంలో ప్రజలు, పాలక మండలి సహకారంలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సమావేశం అజెండాలో పొందు పర్చిన అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో కమీషనర్ రామాంజుల రెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్‌లు షఫీ ఉల్లా, కక్కిరేణి శ్రీనివాస్, ధరావత్ రవి, బచ్చలకూరి శ్రీను, అభినయ్, శ్రీవిద్య, గండూరి పావని, రాజశ్రీ, జహీర్, కమల, గౌరయ్య, ఈఈ జి దుర్గా ప్రసాద్, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పునెం లింగన్న వర్ధంతి

సూర్యాపేట టౌన్, జూలై 31, మనం న్యూస్: ప్రతిఘటన పోరాట యోధుడు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాద్రి కొత్తగుడెం జిల్లా కార్యదర్శి కామ్రెడ్ పునెం లింగన్న 4వ వర్ధంతిని సోమవారం జిల్లాకేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞానకేంద్రం ఆయన చిత్రపటానికిపూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కూమార్, పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, గంట నాగయ్య, బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, కారింగుల వెంకన్న, ధశరథ, సయ్యద్, నర్సిరెడ్డి, శ్రీధర్, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని పరీక్షలు ఒకే సెంటర్‌లో ఉండాలి

గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ఎంపిక కోసం రాష్ట్రప్రభుత్వం నిర్వహించే పరీక్షలను అభ్యర్థుల సొంత జిల్లాలోనే నిర్వహించాలని పిడిఎస్ఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చాలా కాలం తర్వాత చేపట్టే గురుకుల ఉపాధ్యాయుల ఎంపిక పరీక్షలను ఒక పరీక్ష కోసం ఒక్కో జిల్లాలో నిర్వహించడం వల్ల అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటారని, సకాలంలో చేరుకునే విధంగాలేకుండా 200, 300 కిలోమీటర్ల దూరంలో పరీక్షలను వరుసగు ఏర్పాటు చేయడంతో మహిళా అభ్యర్థులు, గర్భిణిలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటారని పేర్కొన్నారు. అభ్యర్థులు రాసే 4 పరీక్షలను ఒకే పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మెరుగ్గా పని చేసిన సిబ్బందికి బహుమతులు అందజేత

సూర్యాపేట జూలై 31 మనం ప్రతినిధిః పోలీసు తనిఖీలలో భాగంగా స్వాధీనం చేసుకున్న వాహానాల వేలం పాటలో బాగా పని చేసిన పోలీస్ సిబ్బందికి ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సోమవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గతంలో బహిరంగా వేలంలో విక్రయించిన వాహానాలకు సంబంధించి జిల్లా పోలీసులకు రాష్ట్ర డిజిపి అభినందనలు తెలిపారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల నందు కొన్ని సంవత్సరాలుగా వివిధ కేసులలో, నేరాలలో పోలీసుల స్వాధీనంలో ఉండి యజమానులు తీసుకెళ్లకుండా ఉన్న వాహానాలన్నింటిని గుర్తించి కోర్టు ద్వారా అనుమతులను తీసుకోని అంతర్జాలంలో నమోదు చేసి వేలం నిర్వహణకు కృషి చేసిన డిఎస్పీలు రవి, శ్రీనివాస్, మోటర్ ట్రాన్స్‌పోర్టు అధికారి శ్రీనివాస్, ఎఓ సురేష్‌బాబు, సిసి సందీప్‌లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఓస్పీలు నాగభూషణం, ప్రకాశ్, సిఐ రాజేశ్, ఆశోక్‌రెడ్డి, రాఘవులు, రామకృష్ణరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్పీ శ్రీనివాస్ బదిలీ

జిల్లాలో నాగారం, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇంచార్జ్‌గా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా సుదీర్ఘ కాలం జిల్లాలో సేవలందించిన తుల శ్రీనివాస్ హైదారాబాద్‌లో గల సైబర్ సెక్యూరిటిబ్యూరో డిఎస్పీగా సోమవారం బదిలీపై వెళ్లారు.

సిద్దిపేట వద్దు.. కరీంనగర్ ముద్దు

- తమ గ్రామాన్ని కరీంనగర్ జిల్లాలోనే ఉంచాలని ఉల్లంపల్లి వాసుల నిరసన
- ఉప సర్పంచ్, వార్డు సభ్యులను నిర్బంధించిన గ్రామస్తులు

చిగురుమామిడి, జులై 31 (మనం న్యూస్): తమ గ్రామాన్ని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని ఉంచాలని డిమాండ్ చేస్తూ ఉల్లంపల్లి గ్రామస్తులు సోమవారం నిరసనకు దిగారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించిన గ్రామస్తులు, స్థానిక ఉప సర్పంచ్, వార్డు సభ్యులను గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్బంధించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఉల్లంపల్లి గ్రామాన్ని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో విలీనం చేయకూడదని, యధావిధిగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం చిగురుమామిడి తహసిల్దార్ జింకల జయంత్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాన్ని చిగురుమామిడి మండల పరిధిలోనే ఉంచేలా పాటుపడాలని, లేని పక్షంలో గ్రామంలో భారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని

హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, బిఆర్ఎస్, పార్టీల నాయకులు మాజీ సర్పంచ్ కొమ్ము సమ్మయ్య, రాగుల కొమురయ్య, కొత్తపల్లి సత్యనారాయణ, పోలోజు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సుధగోని రాజేంద్రప్రసాద్, సయ్యద్ హుస్సేన్ నాబి, షరీఫ్, కోల జీవిత ప్రసాద్, కాశవేణి స్వరూప, నారాయణ, కాశవేణి వీరవ్వ, రాగుల రవీందర్, పత్తెం తిరుపతి, కోల సాయిలు, భోనాద్రి సాయిలు, సాగర్, జనవేని అజయ్, అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు జేరిపోతుల శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్ల ఫెడరేషన్ నూతన కార్యవర్గం

కరీంనగర్, జులై 31 (మనం న్యూస్): ఎల్ఐసి ఏజంట్ల ఫెడరేషన్ కరీంనగర్ బ్రాంచి వన్ ఎన్నికలు నగరంలోని పిఎమ్ కన్వెన్షన్‌లో సోమవారం నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో ఫెడరేషన్ అధ్యక్షులుగా తాడికొండ శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా కట్ట శ్రీనివాస్, కోశాధికారిగా కోటగిరి రవీందర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లియాఫీ కరీంనగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గట్టు రాజయ్య, పెంచాల రంగారావు, కోశాధికారి గంధం వెంకటేశ్వర్లు, ఆలిండియా యాక్షన్ కమిటీ చైర్మన్ బోయినపల్లి ప్రభాకర్ రావులు నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ పరిధిలోని వివిధబ్రాంచిల లియాఫీ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

కెసిఆర్, కెటిఆర్ చిత్ర పటాలకు పిండ ప్రదానం

ఇల్లంతకుంట, జులై 31 (మనం న్యూస్): పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల చిత్రపటాలకు మండల కేంద్రంలో పిండ ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాంతాల్లో పంటలు నష్టపోయి రైతన్నలు విలపిస్తుంటే స్థానిక శాసనసభ్యుడు ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపోయిన వారందరికీ పరిహారాన్ని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పసుల వెంకటి, అంతగిరి బాలపోచయ్య, మైనార్టీ విభాగం అధ్యక్షులు జమాల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్, పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్, నాయకులు అన్నాడి సంపత్ రెడ్డి, దూస రాజు, కోటేశ్వర్, రాజేంద్రా, కాసుపాక రమేష్, న్యాత బాబు పాల్గొన్నారు.

వాటర్ ఫాల్స్ డ్యామ్ పర్యాటక ప్రాంతాల్లోకి అనుమతి లేదు

- ఎస్ఐ సాగర్

కొమురంభీం ఆసిఫాబాద్, జులై 31 (మనం న్యూస్): గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రాజెక్ట్ లు, డ్యామ్స్ చెరువులు, వాగులు నిండుగా ఉన్న నేపథ్యంలో వాంకిడి మండలంలోని సర్కెపల్లి బుగ్గ జలపాతం, అడ ప్రాజెక్టుల వద్దకు ప్రజలు వెళ్లేందుకు అనుమతి లేదని వాంకిడి ఎస్సై సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు, యువత పోలీసుల సూచనలు పాటిస్తూ, సహకరించాలని పేర్కొన్నారు. వాంకిడి పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే 87126 70531, 87126 70509 నంబర్లలో గానీ డయల్ 100కు గానీ ఫోన్ సంప్రదించాలని సూచించారు.

ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

- డిఐఇవో శ్రీధర్ సుమన్

కొమురంభీం ఆసిఫాబాద్, జులై 31 (మనం న్యూస్): జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు చేరటానికి అడ్మిషన్ల గడువును ఆగస్టు 5 వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. జూని యర్ కళాశాలలో విద్యార్థులు మొదటి సంవత్సరం అడ్మిషన్ చేరటానికి జూలై 31 వరకు మాత్రమే గడువు విధించామని, వరుసగా కురి సిన భారీ వర్షాల కారణంగా విద్యార్థుల సౌలభ్యం కొరకు ఈ గడువును ఆగస్టు 5వ తేదీ వరకు పొడిగిం చినట్లు తెలిపారు. రెగ్యులర్ ఇంటర్ అడ్మిషన్లకు టిసి తప్పనిసరని స్పష్టం చేసారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ ఆదేశాను సారం ప్రైవేటు జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందగోరే విద్యార్థులు గడువు తేదీ ముగిసిన తర్వాత ఆగస్టు 6 నుండి 16 వ తేదీ వరకు ఐదు వందల రూపాయల అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

పాలమూరుకు తరలిన బిజెపి శ్రేణులు

వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : పాలమూరు జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పోరుకు పట్టణంలోని బిజెపి శ్రేణులు సోమవారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రభుత్వ పథకాలు అందక నష్టపోయిన బాధితులతో కలిసి జిల్లా కేంద్రంలోని వీరన్న పేటలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలన అనంతరం క్లాక్‌టవర్ చౌరస్తాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నారాయణ, కేతూరి బుడ్డన్న, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, బండారు కుమారస్వామి, జిల్లా అధికార ప్రతినిది పెద్దిరాజు, కిసాన్ మోర్చా జ్ఞానేశ్వర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సూగూరు రాము, మామిళ్లపల్లి రాయన్న, పట్టణ ఉపాధ్యక్షులు విక్రమ్, మహేష్, రాఘవేందర్, కుమార్, వినోద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలి

- బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు

శంకరపట్నం, జులై 31, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలని బిజెపి సీనియర్ నాయకులు పొల్సాని సుగుణాకర్ రావుఅన్నారు.శంకరపట్నం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గండిపడ్డ కల్వల ప్రాజెక్టు, ఇసుక మేటలు పెట్టిన పంట పొలాలను సోమవారం మానకొండూర్ నియోజకవర్గం, బిజెపి శంకరపట్నం మండల నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రావు మాట్లాడుతూ ఇటీవలకురిసిన భారీ వర్షాలకు రైతులు, మత్స్యకారులు బాగా నష్టపోయారని పేర్కొన్నారు. ఇటీవలనే వేసిన అన్ని రకాల పంటలు అధిక వర్షాల వల్ల నష్టం జరగగా ఒక్కొక్క రైతు కనీసం ఎకరాకు 20 వేల రూపాయలు నష్టపోయారని తెలిపారు వేలాది ఎకరాల్లో ఇసుకమేటలు ఏర్పడడం వల్ల రైతులు వాటిని తిరిగి సాగు చేసుకునుటకు 50 వేల రూపాయలు ఖర్చు అయితుందని తెలిపారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ కొత్త బీమా పథకాన్ని ప్రవేశపెడతానని ఇంతవరకు ప్రవేశపెట్టని కారణంగా రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని తెలిపారు. వీణవంక శంకరపట్నం మండలాలకు ప్రధాన సాగునీరు అందించే కల్వల ప్రాజెక్టు వెంటనే పునర్నిర్మించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. మార్చిలో పడిన అకాల వర్షాల నష్టాలకు ఎకరాకు పదివేల రూపాయలు చెల్లిస్తానని చెల్లించకపోవడం మోసపూరిత చర్యగా అభివర్ణించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కేసీఆర్ రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం నాగరాజు, శంకరపట్నం బీజేపీ మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, అప్పాని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, బిజెపి సీనియర్ నాయకులు చల్ల ఐలయ్య, మండల నాయకులు రాజేందర్, మహేందర్ రెడ్డి, కనకం సాగర్, సారయ్య, సాయి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్, కెటిఆర్‌లకు పిండ ప్రదానం చేసిన కాంగ్రెస్ నాయకులు

తిమ్మాపూర్, జులై 31, (మనం న్యూస్): రాష్ట్రంలో ఇటీవలకురిసిన భారీ వర్షాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్, కెటిఆర్‌లకు పిండ ప్రదానం చేసి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో కొట్టుకు పోయిన లో లెవల్ బ్రిడ్జి వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి పిండ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల అనేక గ్రామాల్లో రోడ్లులో లెవల్ బ్రిడ్జిలు కొట్టుకుపోయి, చెరువులు తెగిపోయి, పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి రైతులు నష్టపోయినా ఇప్పటి వరకు స్థానిక ఎమ్మెల్యే అధికారులు కనీసం క్షేత్రస్థాయి పరిశీలన చేయలే దన్నారు. గత పదేళ్ళుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని, వర్షాల వల్ల నియోజకవర్గంలో అనేక గ్రామాలకు రాకపోకలు నిల్చిపోయా యని సరైన రోడ్డు మార్గాలు బ్రిడ్జిలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పోలంపల్లి, మొగిలి పాలెం గ్రామాల బ్రిడ్జి మంజూరు అయినా టెండర్లు కాక పనులు చేయడంలేదని తెలిపారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యేకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, పోలంపల్లి ఎంపిటిసి సభ్యులు బండారి రమేష్, మాజీ సర్పంచ్ బుడిగే కొండయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చేన్నబోయిన రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రెడ్డిగాని రాజు, గ్రామశాఖ అధ్యక్షులు గుంటి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు కనకం కొమురయ్య, మహ్మద్ ఆశిక్ పాషా, బుడిగే సంపత్, గుంటి బిరయ్య, పడల శ్రీనివాస్, అనిల్, హరీష్, షబ్బీర్, యాకుబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను ముట్టడించిన గ్రామపంచాయితీ కార్మికులు

సిరిసిల్ల టౌన్, జులై 31, (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై వినతి పత్రం కలెక్టర్ అనురాగ్ జయంతి తీసుకోవడానికి రాకపోవడంతో కార్మికులందరూ పెద్ద ఎత్తున గేట్లు తోసుకుంటూ లోపలికి వెళ్లేందుకు యత్నించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కార్మికుల వద్దకు రావడంతో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లాలో సమ్మె విచ్ఛిన్నం చేయడానికి పోటీ కార్మికులను పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశంలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, కార్యదర్శి కోడం రమణ, జిల్లా సహాయ కార్యదర్శి మోర అజయ్ , వీర్నపల్లి ఎంపిటిసి సభ్యులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్, గురజాల శ్రీధర్, ముక్తిమంత అశోక్, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు మల్యాల నరసయ్య, సూరం పద్మ, శ్రీరాం సదానందం, గాజుల రూప, బెజిగం సురేష్, లింగంపల్లి కృష్ణవేణి, బుర శ్రీనివాస్, రవి, జెల్లి లక్ష్మణ్, మల్లయ్య, రాజయ్య, సాదుల్ల, రవి, లక్ష్మణ్, రాజేశం, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

- మొత్తం 128 ఫిర్యాదులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశం

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 128 ఫిర్యాదులు, వినతులు వచ్చాయన్నారు. వీటిలో 100 ధరణికి సంబంధించినవి, మిగతా 28 వివిధ శాఖలకు సంబం ధించినవి ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, డిపిఆర్వో నర్సింగ్ రావు, ఇడిఎం నరేష్, పిఎస్ ఖాజా మైనుద్దీన్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన ఖని విద్యార్థులు

గోదావరిఖని, జులై 31 (మనం న్యూస్) : హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో గోదావరిఖనికి చెందిన విద్యార్థినీ,విద్యార్థులు సత్తాచాటి పథకాలను సాధించారు.ఈ నెల 30న హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో సెల్యూట్ అకాడమీ వారి ఆధ్వర్యంలో హైదరా బాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్‌ను నిర్వహించినారు. టోర్న మెంట్ లో ఎన్టిపిసి,గోదావరిఖనికి చెందిన జపాన్ శిటర్యు కరా టే స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు.ఈ పథకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, కోచ్ శ్రీనివాస్ ను పలువురు అభినందించారు.

హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

తిమ్మాపూర్, జులై 31, (మనంన్యూస్). రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎలుక ఆంజనేయులు అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో సర్పంచ్ వడ్లూరి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలుక ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ దళిత బిడ్డలు బాగ చదువుకోవాలని చదువుతూనే సమాజంలో గొప్ప గొప్ప స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, గ్రామ సర్పంచ్ వడ్లూరి శంకర్, ఉపసర్పంచ్ కాల్వ శ్రీనివాస్, ఎంపీటీసీ కనకం కొమురయ్య, ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, మండల ఆర్.ఐ అనిలా, ఏఎస్ఐ నజీముద్దీన్, ఏపిఎం కిరణ్, ఎండోమెంట్ అధికారి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు అందే శంకర్ నారాయణ, ఆంజనేయులు, అశోక్, రాజు, సుమలత, రాధ భారతమ్మ, దళిత నాయ కులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ...

- ఎనిమిది మంది వార్డు సభ్యుల రాజీనామా

చిగురుమామిడి, జులై 31 (మనం న్యూస్) : మండలంలోని ఉల్లం పల్లి గ్రామాన్ని సిద్దిపేట జిల్లా హుస్నాబా ద్‌లో విలీనం చేయాలని కోరు తూ సర్పంచ్ చిట్యాల మమత స్థానిక శాసనసభ్యులు సతీష్‌కుమార్‌కు ఏకపక్షంగా లేఖ అందించారని నిరసిస్తూ ఎనిమిది మంది గ్రామవార్డు సభ్యులు సోమవారం తమ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయితీ అధికారికి పంపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వార్డు సభ్యులు, గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకోకుండా, ఎలాంటి ముందస్తు సమాచారం అందించ కుండా సొంత అభిప్రాయం మేరకే గ్రామాన్ని హుస్నాబాద్ మండలంలో కలపాలని ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే తామంతా రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా స్థాయి ఉన్నతా. దికారులు చర్చించి యధావిధిగా చిగురుమామిడి మండలంలోనే తమ గ్రామం కొనసాగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

గ్రీవెన్స్‌లో దరఖాస్తుల వెల్లువ

- పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

మహబూబాబాద్, జూలై 31, (మనం ప్రతినిధి): కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ కె. శశాంక వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతులను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా గార్ల మండలం పుల్లూరు గ్రామానికి చెందిన సర్పంచ్ మాలోతు జ్యోతి తమ గ్రామపంచాయతీ లోని విద్యుత్ సమస్యలపై నగదును గ్రామపంచాయతీ ఖాతాద్వారా చెల్లింపు చేసి 2 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అట్టి పనులను చేపట్టలేదని విద్యుత్ అధికారులను వివరణ అడగగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమస్యను పరిష్కరించి గ్రామ పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మరిపెడ మండలం ఎడ్జిర్ల గ్రామానికి చెందిన కట్ట వీరన్న తమ పూర్వపు ఇంటి నెంబర్ ఆన్లైన్ లో కనపడుటలేదని సరి చేసి ఆన్లైన్లో ఇంటి నెంబరు నమోదుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్దవంగర మండలం పోచారం గ్రామానికి చెందిన టి.శ్రీనివాస్ గత 28 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి పహానీలో తన పేరుపై ఉన్న భూమిని పక్కరైతు ఆక్రమించుకున్నాడని తన భూమి సరిహద్దులపై టి-పన్ ద్వారా ఇప్పటికి రెండు సార్లు దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు సర్వే చేసి హద్దులు నిర్ణయించలేదని చర్యలు తీసుకొని తగు న్యాయం చేయాలని కోరారు. కేసముద్రం మండల కేంద్రానికి చెందిన వి. శ్రీనివాస్ తను ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నానని కూలి పనిచేసుకుంటు కుటుంబానికి పోషిస్తున్నానని టెంట్ హౌస్ పెట్టుకొనుటకు దళిత బంధు పథకాన్ని మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.సీరోలు మండలం కంపల్లి గ్రామానికి చెందిన చింతమల్ల మనెమ్మ తన తండ్రి వి.ఆర్.ఏ గా తహసీల్దార్ కార్యాలయం సీరోలు లో పనిచేస్తున్నాడని తన తండ్రికి 75 సంవత్సరాలు ప్రభుత్వం ఈ మధ్యనే వి.ఆర్.ఏ లను రెగ్యులరైజ్ చేస్తూ వారసులకు అర్హత గల ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించి నందున తన తండ్రి ఉద్యోగం తనకు ఇవ్వాలని కోరారు. ఈ ప్రజావాణిలో 155 దరఖాస్తులను వివిధ శాఖలకు సత్వర పరిష్కారానికై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్పి సీఈఓ రమాదేవి, డి.ఆర్.డి.ఓ సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

గార్లలో మద్యం దుకాణం ఏర్పాటు చేయాలి

గార్ల, జూలై 31(మనం న్యూస్): జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గార్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అధ్యక్షతన పట్టణ కేంద్రంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయాల వద్దా అన్న విషయంపై గ్రామ సభ నిర్వహించారు. మెజార్టీ ప్రజలు మద్యం దుకాణం ఏర్పాటు చేయాలని కోరారు. సోమవారంనాడు స్థానిక గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో మద్యం దుకాణం ఏర్పాటుపై జరిగిన గ్రామ సభలో మద్యం దుకాణం ఏర్పాటు వేయాలో లేదో అనే విషయంలో చాలామంది ప్రజలు మద్యం దుకాణం కావాలంటూ చేతులు ఎత్తడమతో మద్యం దుకాణం ఏర్పాటుకు తీర్మానం చేసి ఉన్నత అధికారులకు పంపుతున్నట్లు ఈఓ కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉమామహేశ్వరరావు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, పల్లెపంగు నాగరాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి

- కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, జూలై 31(మనం ప్రతినిధి): ఎన్నికల ప్రక్రియకు కావాల్సిన సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశం మందిరంలో ఎన్నికల కార్యకలాపాలను ముందస్తుగా అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో డోర్నకల్ మహబూబాబాద్ నియోజక వర్గాలలో 531 పోలింగ్ కేంద్రాలున్నాయని, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ జిల్లాలోని నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడ, గంగారాం, గార్ల, బయ్యారం, పెద్దవంగర, తొర్రుర్ మండలాలలోని పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తంగా జిల్లాలో 764 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణకు కావల్సిన వసతుల కల్పన అంశాలను ప్రస్తావిస్తూ ర్యాంప్ లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, సామాగ్రి ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఎన్నికలలో ఉపయోగించే వాహనాలను సమకూర్చాలని ఆర్టీఓ రమేష్ రాథోడ్ కు సూచించారు. రిసెప్షన్, కలెక్టింగ్ కేంద్రాలను కూడా సందర్శించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. సోషల్ మీడియా కు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు.ఎన్నికల విధులకు కావాల్సిన సిబ్బంది నివేదిక రూపొందించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, పి.డబ్ల్యుడి ఓటర్లు, సర్వీస్ ఓటర్ల నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జడ్పి సి.ఈ.ఓ. రమాదేవి, డి.ఆర్.డి.ఓ.సన్యాసయ్య, డి.ఈ.ఓ.రామారావు, స్వీప్ నోడల్ అధికారి సూర్యనారాయణ, సహకార శాఖ అధికారి ఖుర్షీద్, పంచాయతీ అధికారి నర్మద, మార్కెటింగ్ అధికారి వేక్‌వేంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు అండగా సిపిఐ పోరాటం

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి, జూలై 31, (మనం న్యూస్): గుడిసె వాసులకు జాగదక్కేవరకు వారికి అండగా సిపిఐ పోరాటాలు కొనసాగిస్తుందని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రానికి సమీపంలో సిపిఐ నాయకత్వంలో గుడిసె వాసులను ఉద్దేశించి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వకపోవడం వలన ఎర్రజెండా ఆధ్వర్యంలో భూ పోరాటాలు కొనసాగుతున్నాయని పేదలకు సిపిఐ అండగా ఉండి వారికి స్థలాలు దక్కేవరకు ఉద్యమిస్తుందని అన్నారు. ఓట్ల కోసమో ,పదవుల కోసమో కాకుండాపేద ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం సమరశీల ఉద్యమాలు చేపట్టేది కమ్యూనిస్టులు మాత్రమేనని అందుకే పేద ప్రజలు ఎర్ర జెండాకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ కన్నె వెంకన్న అప్పల వెంకన్న బూర్గుల కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలి

మహబూబాబాద్, జూలై 31 (మనం న్యూస్) : పంచాయతీ సిబ్బంది డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం జిల్లా కేంద్రంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. 26 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు సంఘాల జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్, బిల్లకంటి సూర్యం, శివారపు శ్రీధర్, హెచ్. లింగ్యాలు హెచ్చరించారు. సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయితీ కార్మికులు జిల్లా కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయం నుండి ధర్నా చౌక్ వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో వారు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 26 రోజులుగా నిరవధిక సమ్మె జిల్లా వ్యాప్తంగా పట్టుదలగా కొనసాగిస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయితీ కార్మికుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే విధంగా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంమే విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రమాదం వల్ల చనిపోయిన గ్రామపంచాయితీ కార్మికుడికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎపిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించే అంతవరకు సమ్మె కొనసాగుతుంది తెలిపారు. బయటి వ్యక్తులతో పనులు చేయిస్తూ ఘర్షణ వాతావరణం సృష్టించడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, యస్.కే మదార్, కొత్తపల్లి రవి గ్రామపంచాయితీ యూనియన్ నాయకులు అశోక్, సుధాకర్, లతీఫ్, మజార్ఆలీ, ముధాకర్, జానీ, ఎల్లయ్య, భీమ్, రాజమల్లు, బిక్కు, కుమారస్వామి, దాసు, మంగిలాల్, కనకలక్ష్మి, సంధ్యారాణి, మొహినుద్దిన్, సిఐటియు మండల కన్వీనర్లు కుమ్మరికుంట్ల నాగన్న, దాసరి మల్లేష్, పోతుగంటి మల్లయ్య, వల్లాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

9న తొర్రూర్‌లో బోనాలు

- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

తొర్రూర్, జూలై 31, (మనం న్యూస్): ఈ నెల తొమ్మిదిన బోనాలు నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సరస్వతి తో కలిసి బోనాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యగార్లను విచారించిన తర్వాతనే బోనాల పండుగ 9వ తారీకు బుధవారం నిర్వహించుటకు ఖరారు చేసామని కావున తొర్రూరు పట్టణ ప్రజలందరూ తొమ్మిదో తారీఖున బోనాల పండుగలు జరుపుకోవాలని అన్నారు రుతుపవనాలు ప్రవేశించి వర్షాకాలం ప్రారంభం కాగానే మలేరియా టైఫాయిడ్ విష జ్వరాలతో ఇతర సీజనల్ అంటూ వ్యాధులు ఈ సీజనల్ వ్యాధుల నివారణకు బోనాల పండుగకు సంబంధం ఉందన్నారు వేపాకు క్రిమినశనిగా పనిచేస్తుందని అందుకే రోగ నిరోధక కోసమే ఇంటికి వేపతోరణాలు కడతారని బోనాల కుండకు వేపాకు కట్టడం కాకుండా కున్న మహిళలు వేపాకులు పట్టుకుంటారన్నారు పసుపు నీళ్లు చల్లడం అందుకే మొదలైందని అంటారు భోజనం ప్రకృతి అయితే దాని వికృతి పదమే బోనం అంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎన్నామనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ బుసాని రాము, గుగులోత్ శంకర్, కొలుపూల శంకర్, నాయకులు దొంగరి శంకర్, కార్నె నాగరాజు, దరవత్ జైసింగ్, బిజ్జల అనిల్,తూర్పాటి రవి, గుండాల నర్సయ్య, ఎలక్ట్రాకాల్ అఉ వంశీ,పురోహితులు యాదగిరి అయ్యగారు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

పెద్దవంగర, జూలై 31, (మనం న్యూస్) : పెద్దవంగర మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు, సోమవారం రోజున మండల కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు చర్మ పరీక్షలు, కంటి పరీక్షలు చేశారు, ఈ వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అంటువ్యాధులు ఒకరి నుండి మరొకరికి తొందరగా వ్యాపించే అవకాశం ఉన్నదని, ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచించారు, పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సిబ్బంది సిహెచ్ఓ విజయ్ కుమార్, డిప్యూటీ పిఎమ్ఓ వనాకర్ రెడ్డి ఆపాల్మిక్ ఆఫీసర్ కృష్ణ ఎం ఎల్ హెచ్ పి అనిల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెట్రోల్ కొడితే నీళ్లొచ్చాయి

- మరిపెడలోని ఓ బంకు ఎదుట బాధితుల నిరసన

మరిపెడ, జూలై 31, (మనం న్యూస్): ఫిల్లింగ్ స్టేషన్లో పెట్రోల్ కొట్టించుకుంటే నీళ్లొచ్చాయని సుమారు 50మంది వినియోగదారులు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ఓ బంకు వద్ద యజమానితో వాగ్వాదానికి దిగారు. అనంతరం బంకు యాజమాన్యం తీరును నిరసిస్తూ రోడ్కెక్కారు. అయితే గతంలోనూ ఇదే బంకుపై పలుమార్లు అధికారులకు విషయం తెలియజేసినా పట్టించుకోలేదన వాపోయారు. విషయం తెలుసకున్న పోలీసులు బంకు వద్దకు చేరుకుని వివాదాన్ని సద్దుమణిగించారు. కాగా బంకులో పెట్రోల్ లో ఎలాంటి నాణ్యతా లోపం లేదని యజమాని తెలిపారు.

వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- వీధిలైట్లు పెట్టించాలంటూ కౌన్సిలర్ల ధర్నా
- సమావేశం నుండే సీఎండికి ఫోన్ చేసిన మున్సిపల్ చైర్మన్

మహబూబాబాద్, జూలై 31 (మనం న్యూస్) : మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన సోమవారం కమిషనర్ ప్రసన్న రాణి నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డ్ కౌన్సిలర్లు కొరత ఉన్నందున తక్షణమే ఏర్పాటు చేయాలని పోడియం ముందు గంటన్నర పాటు ధర్నా నిర్వహించారు. దీంతో మున్సిపల్ సమావేశం వాడి వేడిగా సాగింది. వర్షాలు కురుస్తున్న కారణంగా వీధిలైట్ల కొరతను తీర్చాలని వార్డు కౌన్సిలర్లు పట్టుపట్టారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ధర్నాను ఉద్దేశించి సీఎండీ కార్యాలయానికి, జిల్లా కలెక్టర్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. స్పందించిన సిఎండి కార్యాలయం 500 వీధిలైట్లను మంజూరు చేసినట్లు తెలిపిందని డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి లు తెలిపారు. అనంతరం కౌన్సిల్ సమావేశము ఇతర సమస్యలపై కొనసాగింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, ఉపేందర్ , ఫ్లోర్ లీడర్లు, సుర్ణపు సోమయ్య బండి లక్ష్మారెడ్డి, బి అజయ్ వార్డు కౌన్సిలర్లు, ఎడ్ల వేణు ఆరెంపులా విజయమ్మ, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

- వారి అభ్యున్నతికి ప్రభుత్వ తోడ్పాటు
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, జూలై 31, (మనం న్యూస్): మహిళలు పురుషులతో సమానంగా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, కుటుంబ పోషనలో సగ భాగం తమ వంతు పాత్ర పోషించాలేలా ఎదగాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆకాంక్షించారు. సోమవారం ఆయన మరిపెడ మండల ఎంపిడీవో కార్యాలయంలో శ్రీ దుర్గ మండలి సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 15వ వార్షికోత్సవ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పొదుపు సంఘాల్లోని మహిళలలు సకాలంలో వడ్డీలు చెల్లించి, మరిన్ని రుణాలు పొందాలన్నారు. ఆర్థికంగా ఎదగాలనుకునే మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, పురుషులతో పాటు సమానంగా ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తూ కుటుంబ పోషనలో చేదోడు వాదోడుగా నిలవటంతో పాటుగా స్వతహాగాను ఉన్నతి పొందాల న్నారు. మహిళలు దేవత ప్రతిరూపాలని, వారికి ఈ లోకంలో ఎవరు సాటి రారని, అన్ని రూపాల్లో మహిళలు సేవలందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, జిల్లా ప్రొగ్రాం మేనేజర్ గడ్డం శ్రీనివాస్, ఏపీఎం బానోత్ రాములు నాయక్, డీఎంజీ దేవేందర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు చందా కరుణ, పాలకర్గం సభ్యులు జీ. మాధవి, యమునా, ఎల్ మాధవి, విజయ, సీసీలు రుక్మిణి, మంగమ్మ, శ్రీనివాస్, జాని మియా, చందులాల్, మండల వీఓఓబీ సభ్యులు, పాల్గొన్నారు.

గుండెపోటుతో కోట్య తండా సర్పంచ్ మృతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, జూలై 31, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కోట్యాతండా సర్పంచ్ తేజావత్ పూరి(70) ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు శనివారం రాత్రి గుండెపోటు రావటంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఖమ్మం మమత ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం పరిస్థితి విషమించి మృతి చెందారు.నివాళులర్పించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్. గుండెపోటుతో మృతి చెందిన పూరి పార్థివదేహానికి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కాగా అనారోగ్య విషయం తెలుసుకున్నా ఆయన శనివారం సాయంత్రం సర్పంచ్ ను మమత ఆస్పత్రిలో పరామర్శించారు. అనంతరం ఆమె ఆదివారం మృతిచెందిదన్న విషయం తెలుసుకుని తండాకు చేరుకుని నివాళులర్పించి, కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మాజీ జడ్పీటీసీ బాల్నె మాణిక్యం, పలు గ్రామాల సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ సీనియర్ నాయకుడికి పరామర్శ

పెద్దవంగర, జులై 31, (మనం న్యూస్) : మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన రిపోర్టర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జలగం శేఖర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి రాగా అతనిని మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పరామర్శించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొండపల్లి విజయపాల్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి జాటోత్ రవీందర్ తదితరులు ఉన్నారు.

మరమ్మతులు చేసేది ఎప్పుడో

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న 8 గ్రామాల ప్రజలు..

కరకగూడెం, జూలై 31(మనం న్యూస్): భారీ వర్షాలకు కరకగూడెం మండల పరిధిలోని పెద్దవాగుపై నిర్మించిన బ్రిడ్జి ముందుభాగం 45 అడుగులకు కోతకు గురై ప్రధాన రహదారి పూర్తిగా కొట్టకపోయింది. దీంతో వట్టం వారి గుంపు గ్రామపంచాయతీ సిరమళ్ళ గ్రామపంచాయతీలో గల ఎనిమిది గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరకగూడెం ప్రధాన కేంద్రంగా నిత్యవసర వస్తువులు వ్యవసాయ ఆధారిత వస్తువులు ట్రాక్టర్లు జెసిపిలు తదితర వాహనాలు రాక ప్రజలు అవస్థలు పడుతున్నారు. బ్యాంకుకు వెళ్లాలన్న వాగులో మోకాళ్ళ బంటి నీటిలో దాటవలసి వస్తుంది. అత్యవసరమైతే ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. రాత్రి ప్రయాణం అంటే సాహసంతో కూడిన యాత్ర అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వర్షాలు తగ్గి నాలుగు రోజులు గడుస్తున్నా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపిల్లలు, బాలింతలు వాగు దాటాలంటే భయపడుతున్నారు. ప్రైవేట్ బడుగులకు పోయే పిల్లలు ఇంటి వద్దనే ఉంటున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉండడంతో అత్యవసరమైతే పరిస్థితి ఏంటి అని ప్రజలు మదన పడుతున్నారు. ఉన్నతాధికారులు సర్పంచులు స్పందించి రాకపోకలు జరిగే విధంగా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

తెలంగాణాపై ఎందుకీ వివక్ష

- తెలంగాణాకు కేంద్రీయ విద్యాలయాలేవి?
- ఐదేళ్లలో ఒక్కటి మంజూరు లేదు
- ఖాళీల భర్తీ ఏన్నడో...
- కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించిన నామ

ఖమ్మం, జూలై 31(మనం బ్యూరో) : తెలంగాణాలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న తీవ్ర వివక్ష పట్ల బీఆర్ఎస్‌లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత ఐదేళ్లలో తెలంగాణాలో ఒక్క కేంద్రీయ విద్యాలయాన్ని కూడా ఎందుకు ఏర్పాటు చేయలేదని ఎంపి నామ కేంద్రాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించారు .గత ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా ఎన్ని కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేశారు? రెగ్యులర్ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయో తెలియజేయాలని కోరగా అందుకు కేంద్ర విద్యా శాఖా మంత్రి ఇచ్చిన సమాధానం సక్రమంగా లేదని అన్నారు. 2018 -19 నుంచి నేటి వరకు తెలంగాణాలో ఒక్క కేంద్రీయ విద్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయలేదన్నారు. 2018-19లో కేవలం రెండు కేంద్రీయ విద్యాలయలను మాత్రమే మంజూరు చేశారన్నారు. 2018 -19 లో దేశ వ్యాప్తంగా 16 , 2019 -20లో 36, 2020 -21లో 10, 2021-22లో 3, 2022 -23లో 5 కేంద్రీయ విద్యాలయాలు ప్రారంభించి, తెలంగాణాను పూర్తిగా విస్మరించడమేమిటని ప్రశ్నించారు. కేంద్రీయ విద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయకపోవడంతో పెద్ద ఎత్తున ఖాళీలు పేరుకుపోవడం వల్ల విద్యాబోధనపై ప్రభావం పడుతుందన్నారు. ఇప్పటి వరకు టీచింగ్‌కు సంబంధించి 13, 562 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, నాన్ టీచింగ్ పోస్టులు 1772 వరకు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి ఖాళీ పోస్టుల భర్తీ చేయడం తో పాటు తెలంగాణాలో నూతనంగా కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేసి, పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్యను అందుబాటులో ఉంచాలని నాగేశ్వరరావు ఎంపీ నామ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.కొత్త వాటిని ఏర్పాటు చేయకుండా, ఉన్న ఖాళీలు భర్తీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.కేంద్ర విద్యా శాఖా మంత్రి అన్నపూర్ణా దేవి సమాధానం ఇస్తూ ఖాళీల భర్తీకి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.

ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ

- రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు

ఏన్కూరు, జూలై 31(మనం న్యూస్) : పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంపీ నామ నాగేశ్వరరావు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఏన్కూరు మార్కెట్ యార్డులో సోమవారం నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వం..సౌజన్యంతో ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలను నల్లమల, స్థానిక నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిత్యం జిల్లా వ్యాప్తంగా నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు భారీ ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేస్తూ వారి ఆదరణ చూరగొంటు న్నారని చెప్పారు. నామకు నిత్య కష్ట జీవులు ఆటో డ్రైవర్లంటే ఎంతో ఇష్టమని, ప్రతి ఎన్నికల్లోనూ ఆటో కార్మికులు నామ వెన్నంటే ఉంటూ మంచి మెజార్టీతో గెలిపిస్తున్నారని అన్నారు. నామ కార్మిక పక్షపాతి అన్నారు. కార్మికులు ముఖ్యంగా ఆటో డ్రైవర్లంటే ఆయనకు ఎనలేని మక్కువ అని, అందుకే ఏది చేయాలన్నా వారికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుంటారని చెప్పారు.నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా కోట్ల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించి, పేద వర్గాల మన్ననలు పొందడం జరుగుతుందని చెప్పారు. అడిగిన వారికి లేదనకుండా సేవ చేస్తున్న ఘనత నామ ముత్తయ్య ట్రస్ట్‌కే దక్కుతుందన్నారు. ఎంపీ నామ ఒక వైపు ట్రస్ట్ నుంచి మరో వైపు ఎంపీగా పెద్ద ఎత్తున సేవలందిస్తూ ప్రజల్ని అన్ని విధాలా అదుకుంటున్న చరిత్ర నామాది అని నల్లమల అన్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు జెట్పీటీసీ బాదావత్ బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు బాణోత్ సురేష్, కార్యదర్శి సాయిన్ని నాగయ్య, రైతు బంధు మండల సమన్వయ సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, ఏన్కూరు సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, గార్లోడ్డు దేవస్థానం చైర్మన్ భూక్యా చందూలాల్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా లాలు, నాయకులు నామ వెంకయ్య, నాగేశ్వరరావు, సుధాకర్, ధర్మా, శివకృష్ణ, ఆరెం నాగేశ్వరరావు, యూత్ నాయకులు షేక్ బాజీ, షేక్ చాంద్ పాషా, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

- హెల్త్ కార్డులు, నివాస స్థలాల పంపిణీకి చర్యలు తీసుకోండి
- టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ
- జిల్లా వ్యాప్తంగా ఐజెయు పోస్టుకార్డు ఉద్యమం విజయవంతం

ఖమ్మం, జూలై 31(మనం బ్యూరో) : ఉద్యమకారునిగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసిఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్‌కార్డులు లేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన ఫలితం లేకపోయిందన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమాన్ని ఆయన ప్రారంభించారు. హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు నివాస స్థలాలు పంపిణీ జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి స్వయంగా పోస్టుకార్డులు రాసే కార్యక్రమాన్ని ఐజెయు తీసుకున్న విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాంనారాయణ మాట్లాడుతూ పేరుకే హెల్త్ కార్డులు ఉన్నాయని అవి ఎక్కడ ఏ ఆసుపత్రిలోనూ చెల్లుబాటు కావడం లేదన్నారు. కొంత మందికి అసలు హెల్త్ కార్డులు జారీ కాలేదన్నారు. చూసుకోవడానికి తప్ప ఆపదలో ఆదుకునే పరిస్థితిలో హెల్త్ కార్డులు లేవని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనారోగ్యాల బారిన పడి పలువురు ప్రాణాలు కోల్పోయారని రాంనారాయణ తెలిపారు. తక్షణం హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టుల నివాస స్థలాల సమస్యకు పరిష్కారం చూపిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్కు టియుడబ్ల్యూజె (ఐజెయు) కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. ఆయన కృషి ప్రశంసనీయమని రాంనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో, నియోజక వర్గ కేంద్రాలలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు పంపిణీ చేసేవిధంగా స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అందరికీ నివాస స్థలాలు ఇచ్చేవిధంగా జీవోను విడుదల చేయాలని ఆయన కోరారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి జిల్లా వ్యాప్తంగా మంచి స్పందన లభించింది. దాదాపు అన్ని మండలాల్లోనూ ఈ కార్యక్రమం స్థానిక యూనియన్ నేతలు చేపట్టారు. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి శివానంద, రాష్ట్ర నాయకులు సర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణమురారి, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు నలజాల వెంకట్రావు, ఎస్కె మోహినుద్దీన్, వై. జనార్దనాచారి, తాళ్లూరి మురళి, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, నగర కోశాధికారి రాయల బసవేశ్వరరావు, యూనియన్ నాయకులు మేడి రమేష్, సత్యనారాయణ, కళ్యాణ్, ఏలూరి వేణుగోపాల్, కమటం శ్రీనివాస్, మధులత, సాగర్ రెడ్డి, మురళీధర్‌రెడ్డి, తాళ్లూరి వెంకటేశ్వరరావు, గడల నర్సింహారావు, మణికుమార్, రాంబాబు, ప్రసాద్, శ్రీధర్, రాయల సతీష్, కిరణ్, మాధవరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జడ్ఆర్‌యుసిసి సభ్యులుగా ఎంపీ నామ

ఖమ్మం, జూలై 31 (మనం బ్యూరో): దక్షిణ మధ్య రైల్వే జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ (జడ్ఆర్‌యుసిసి) సభ్యులుగా ప్రాతినిధ్యం వహించడానికి బీఆర్ఎస్‌లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నియమితులయ్యారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.ముత్యాల నాయుడు సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎంపీ నామ ఈ పదవిలో రెండేళ్లు కొనసాగుతారు. 2023 ఫిబ్రవరి 1 నుంచి 2025 జనవరి 31వ తేదీ వరకు నామ పదవిలో కొనసాగుతారు. జోన్ పరిధిలో రైల్వే వినియోగదారులకు ప్రాతినిధ్యం వహిస్తూ వారికి అవర్మెన సేవలు, సౌకర్యాల కల్పనతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి నామ మరింతగా కృషి చేస్తారు.మరింత సేవకు చేయాత: నామరైల్వే వినియోగదారులకు మరింతసేవ చేయడానికి ఈ పదవి మరింత చేయుతగా నిలుస్తుందని ఎంపీ నామ పేర్కొన్నారు. రైల్వే శాఖ పరిధిలో వినియోగదారులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి దృష్టికి, జనరల్ మేనేజర్ దృష్టికి తీసికెళ్ళి , పరిష్కరించడం జరుగుతుందని , ఇప్పటికే ఎంపీగా అనేక ప్రధాన సమస్యలను కేంద్రం దృష్టికి తీసికెళ్ళి , కేంద్రం స్థాయిలో పరిష్కరించడం జరిగిందని, జరుగుతుందని నామ నాగేశ్వరరావు చెప్పారు.

హత్య కేసులో నిందితుని అరెస్టు

చర్ల, జూలై 31 (మనం న్యూస్): చర్ల మండల కేంద్రంలో ఈ నెల 24న అంబేద్కర్ నగర్‌లో చిప్పన పల్లి నాగేంద్రబాబు అనే వ్యక్తిని హత్య చేసిన నిందితున్ని పోలీసులు సోమవారం అరెస్టు చేసారు. ఈ ఘటనకు సంభందించి సిఐ ఆశోక్ తెలిపిన వివరాల ప్రకారం అంబేత్కర్ నగర్ కి చెందిన కనుకు సంతోష్, తండ్రి వరప్రసాద్ (28) డీసీఎం వ్యాన్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. హత్యకు పాల్పడిన కొడుకు నామకరణ ఫంక్షన్‌లో కనుకు సంతోష్ మృతుడు చిప్పనపల్లి నాగేంద్రబాబు కు మధ్య జరిగిన వాగ్వివాదాన్ని దృష్టిలోఉంచుకొని ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో కనుకు సంతోష్ అదే రోజు రాత్రి తన ఇంట్లో నుండి రోకలిబండ తీసుకొని మృతుడి ఇంటికి వెళ్లి నిద్రిస్తున్న అతని తలపై విచక్షణారహితంగా కొట్టాడు. దీంతో తలకు బలమైన గాయాలతోఉండగా కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. అరెస్ట్ కాబడిన సంతోష్ నుండి మృతుని హత్య చేయడానికి ఉపయోగించిన రోకలిబండని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని జుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులోప్రవేశపెట్టనున్నట్లు సిఐ తెలిపారు.

సుగుణమ్మ మృతికి సంతాపం

బోనకల్, జూలై 31(మనం న్యూస్): మండలంలోని నారాయణపురం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూర్యదేవర సుధాకర్ మాతృమూర్తి సుగుణమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం సుగుణమ్మ దశ దిశ కర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు, ఖమ్మం ఎంపీ నామ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ కార్యక్రమానికి హాజరై సుగుణమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. సుధాకర్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ బోనకల్, వైరా మండలాల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జున్ రావు, బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు తన్నీరు రవి, ఇటికల శ్రీను, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరామర్శ ఆర్థిక సాయం

- ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి: బీఎస్పీ డిమాండ్

ఖమ్మం, జూలై 31 (మనం న్యూస్) : పాలేరు జవహర్ నవోదయ ఘటనలో గాయపడి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు విద్యార్థులను సోమవారం ఉదయం బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల చేత ఇటువంటి పనులు చేయించడం దారుణమ న్నారు. ఈదుర్ఘటనలో చనిపోయిన దుర్గా నాగేందర్ అనే విద్యార్థి కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎలా పూడుస్తారన్నారు. అలాగే గాయపడిన ఈశ్వర్, శ్రీకుమార్, శివ గాయపడి బెడ్ మీద పడి ఉండటాన్ని చూస్తే ఆవేదన కలుగుతుందన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గాయపడిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట మాజీ తెలంగాణ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ యూనియన్ మాజీ జనరల్ సెక్రటరీ జె. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఏడాది గోదావరితో గోస

- సర్వం కోల్పోతున్న ప్రజలు

బూర్గంపహాడ్, జూలై 31 (మనం న్యూస్): గోదావరికి గత ఏడాది జులైలో భారీ వరద వచ్చి ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. తాజాగా వచ్చిన వరద వారిని మళ్లీ దెబ్బతీ సింది. ఇలా తరచూ దెబ్బమీద దెబ్బపడి కోలుకోలేకుండా చేస్తోంది. గత ఐదు దశాబ్దాల్లో గోదావరి వరదను పరిశీ లిస్తే సరాసరిన ప్రతి ఏడాదికి నది సమీపంలోని బూర్గంపాడు, రెడ్డి పాలెం, సారపాక, ఇరవెండి, మొండికుంటా గ్రామాల్లో వరదలు వలన నష్ట పోయిన కుటుంబాలే ఉన్నాయి. సమస్య తీవ్రంగా వేధిస్తోంది. 50 సంవత్సరాల్లో 20 సార్లు కన్నీటిని మిగిల్చింది. 2022 జులై 16 గోదావరి భద్రాచలం వద్ద 72.3 అడుగుల స్థాయిలో ప్రవహించి అనేక గ్రామాలను నీట ముంచింది. ఇలా 70 అడుగులకు మించి ప్రవహించడం అది మూడోసారి. నిరుడు భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో పలుగ్రామాలకు చెందిన వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. అనేక కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాయి. మళ్లీ ఈ ఏడాది 55 అడుగుల నీటి మట్టం దాటడంతో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. పలు గ్రామాలు ముంపు ప్రభావానికి గురయ్యాయి. చెరువులకు గండ్లు పడటం, రోడ్లు, ఇళ్లు దెబ్బ తిన డంతోపాటు వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వేల మందిని పునరావాస ప్రాంతాలకు తరలించారు. ఇలా మండలంలో ప్రతి సంవత్సరం ఏదో మేరకు వరద ప్రభావా నికి గురవుతుండగా, రెండు మూడేళ్లకోసారి నష్టం చాలా తీ వ్రంగా ఉంటోంది. వరద ముంపు నివారణకు తీసుకోవా ల్సిన చర్యపై గత ఏడాది సెప్టెంబరులో ఈఎన్సీ (ఓఅండ్ఎం) నా గేంద్రావు ఛైర్మన్గా, ముగ్గురు చీఫ్ ఇంజినీర్లు, మరో కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నదికి కుడి, ఎడమల వైపులు పొడవున కరకట్టలు ని ర్మించడానికి ప్రభుత్వం ప్రతిపాదనలను చేసింది. ఇది కార్య రూపం దాల్చేది ఎప్పుడు అని వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

ఖమ్మం ,జూలై 31(మనం న్యూస్) : మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి మాట్లాడుతూ మనవ అక్రమ రవాణా ను వ్యతిరేకించుట కోసం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారు తమ కాలేజీ లో అవగాహన కార్యక్రమం చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. మానవ అక్రమ రవాణాపై అంతా చాలా అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల్లో ప్రజల్లో అవగాహన పెరగాలని ఆమె అన్నారు అన్నారు. డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ ఎస్‌డి సమ్రీన్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాపై అంతా చాలా అప్రమత్తంగా ఉండాలని, మానవ అక్రమ రవాణా గురించి విద్యార్థులకు వివరించారు. దీనిని అంతా ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. బాలికల అక్రమ రవాణా పెద్ద నేరమని, అటువంటి వారికి కఠిన శిక్షలు తప్పవనిషీ టీమ్ ఏఎస్ఐ నరేందర్ రావు అన్నారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి ఎన్ఎస్ఎస్ పిఓ రామకుమార స్వామి, మర్జియా నా, డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ ఎస్డి సమ్రీన్, పగిడిపల్లి ప్రమీల, షీటీమ్ ఏఎస్ఐ నరేందర్ రావు, భరోసా కోఆర్డినేటర్ జి. రాజకుమారి, సఖి అడ్మిన్ కె. సరిత, శక్తి సదన్ సూపరింటెండ్, ప్రభావతి మరియు ఏహెచ్‌టియుడి నరసింహారావు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఐటీ హబ్‌లో అమెరికా, కాలిఫోర్నియా కంపెనీలు

- గ్లోబల్ లాజిక్ కంపెనీ ప్రతినిధుల గ్రీన్ సిగ్నల్
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్, ప్రతినిధి, జూలై 31, (మనంన్యూస్): జిల్లా ఐటి హబ్ కు అమెరికాలోని కాల్ఫోర్నియా గ్లోబల్ లాజిక్ కంపెనీల ప్రతినిధులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లా యువతీ యువకులకు ఐటి రంగంలో శుభవార్తగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.గ్లోబల్ లాజిక్ కంపెనీని కోరిన ఎమ్మెల్సీ కవిత విదేశాల్లో ఉన్న ఉన్నత కంపెనీ సంస్థలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సంస్థ ప్రతినిధుల భేటి అయ్యారు. నిజామాబాద్ లో కంపెనీ ఏర్పాటుకు అన్ని సౌకర్యాలను కల్పిస్తామని కవిత హామీ ఇచ్చారు. జిల్లా ఐటీ హబ్ విషయంపైసానుకూలంగా కంపెనీల ప్రతినిధులు స్పందించారని ఆమె అన్నారు. మంగళవారం ఐటీ హబ్ ను సందర్శించనున్న కంపెనీ ప్రతినిధులు అని ఆమె సూచించారు. కాలిఫోర్నియాలో గ్లోబల్ లాజిక్ సంస్థ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆమె అన్నారు. హైదరాబాద్ కార్యాలయంలో దాదాపు 3 వేల మంది ఉద్యోగులు ఉంటారని ఆమె సూచించారు. నిజామాబాద్ లోత్వరలో ప్రారంభం కానున్న నిజామాబాద్ ఐటీ హబ్ లో కంపెనీని స్థాపించాలని అంతర్జాతీయంగా పేరొందిన ప్రముఖ హిటాచీ గ్రూపు సబ్సిడరీ సంస్థ గ్లోబల్ లాజిక్ కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ గురు కమకొలను, కంటెంట్ ఇంజనీరింగ్ విభాగం వైస్ ప్రసిడెంట్ కృష్ణ మోహన్ వీరవల్లి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో హైదరాబాద్ లో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గొవర్ధన్, షకీల్ కూడా పాల్గొన్నారు. కవిత విజ్ఞప్తిని పరిగణించిన ఆ కంపెనీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. నిజామాబాద్ ఐటీ హబ్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. అక్కడి రవాణా, నీరు, విద్యుత్తు వంటి సౌకర్యాలతో పాటు శాంతి భద్రత గురించి కంపెనీ ప్రతినిధులకు కవిత వివరించారు. రవాణా సౌకర్యం విషయంలో ఆర్టీసీ బస్సులను ఐటీ హబ్ వరకు వేయించడానికి కృషి చేస్తానని బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. నిజామాబాద్ లో తాము కల్పించే ఉద్యోగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కంపెనీని తెలంగాణ లోని ఇతర ప్రాంతా లకు విస్తరిస్తామని పేర్కొన్నారు. మంగళవారం నాడు కంపెనీ ప్రతినిధులు నిజామాబాద్ ఐటీ హబ్ ను సందర్శించనున్నారు.అమెరికాలోని కాలిఫోర్నియాలో ప్రధాన కార్యాలయం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న గ్లోబల్ లాజిక్ సంస్థకు హైదరాబాద్ లో రెండు క్యాంపస్‌లు ఉన్నాయి. గచ్చిబౌలి, జూబ్లిహిల్స్ లో వారి కంపెనీలో ప్రస్తుతం దాదాపు 3 వేల మంది పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఐటీ హబ్ లో కంపెనీని ఏర్పాటు చేయాలని తాను చేసిన విజ్ఞప్తికి గ్లోబల్ లాజిక్ కంపెనీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందని చెప్పారు. యువతకు స్థానికంగానే ఉద్యోగావకాలు కల్పించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ అన్ని జిల్లాల్లో ఐటీ హబ్ లను ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేసి అమలు చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ దార్శనికతకు ఇదే నిదర్శనమని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ఐటీ హబ్ లో ఏర్పాటు చేయబోయే కంపెనీలకు అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో నిజామాబాద్ లో మరిన్ని కంపెనీలు ఏర్పాటు అవుతాయని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. స్థానిక యువత ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని కవిత కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల గుప్తా కూడా పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న మహిళకు మంత్రి భరోసా

- 2.50 లక్షల ఎల్వోసి అందజేత
- ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటాం
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్, ప్రతినిధి, జూలై 31, (మనం న్యూస్) : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం దోన్కల్ గ్రామానికి చెందిన బి. భూదేవి బ్రెయిన్ సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నది. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మెరుగైన చికిత్స కొరకు 2.50 లక్షల రూపాయల ఎల్వోసిని కుటుంబ సభ్యులకు మంత్రి సోమవారం హైదరాబాద్ లో అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆర్మూర్, జులై 31, (మనం న్యూస్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్ కు చెందిన చిట్యాల రాజేష్ మూడు రోజుల కిందట చిట్యాల రాజేష్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాకేష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు 10వేల ఆర్థిక సహాయం నిత్యావసర సరుకులు ఫౌండేషన్ తరుపున అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బీజేపీ అసెంబ్లి కన్వీనర్ పలేపూ రాజు,సురేష్ రెడ్డి, బూమేష్ తదితరులు పాల్గొన్నారు

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 106 ఫిర్యాదులు
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ కలెక్టరేట్, జులై 31, (మనం న్యూస్) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్డీఒకు ఘన సన్మానం

బోధన్, జూలై 31, (మనం న్యూస్) బోధన్ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన రాజాగౌడ్ ను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో చైర్మన్ తూము పద్మశరత్ రెడ్డి ఆధ్వర్యంలో సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా మాజీ కౌన్సిలర్ పెరక సంగీత మృతి పట్ల కౌన్సిల్ సభ్యులు సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. అనంతరం బోధన్ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన రాజా గౌడ్ ను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులు, రైతుల పట్ల చిన్నచూపా.?

- మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలకు సోయిలేదు
- డిసిసి అధ్యక్షులు మోహన్‌రెడ్డి

నిజామాబాద్, జులై 31, (మనం న్యూస్): నిరాటంకంగా కురిసిన భారీ వర్షాల వరద బాధితులకు తక్షణమే నష్టపరిహారాన్ని అందించడంలో ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులు మానాల మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తక్షణమే వరద బాధితు లను ఆదుకునే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డి మాండ్ చేశారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయం కాంగ్రెస్ భవ న్‌లో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన వరద బాధితులకు రైతులకు ఆదుకోవాల్సిన ఎంపి ధర్మపురి అరవింద్‌కు, జిల్లా మంత్రి ఎమ్మెల్యేలకు వరద బాధితులకు నష్ట పరిహారాన్ని అందించి ఆర్థికంగా ఆదుకోవాలనే సోయిలేదని మండిపడ్డారు. జిల్లాలో భారీ వర్షాలకు అధిక ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి నష్టాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా ఆర్థిక సహాయం వచ్చిందని, కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎనిమిది సంవత్సరాలుగా వరదలతో ప్రజలు నష్టపోతుంటే ఆర్థిక సహాయం అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్ ,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవదల్ అధ్యక్షులు సంతోష్ ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పద్మ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అఖిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు ఫుల్.. సౌకర్యాలు నిల్

- విభాగాల్లో వైద్యుల కరవు
- ఎస్సార్, మెడికో విద్యార్థుల పైనే భారం
- రెగ్యులర్ వైద్యులు, పాలనాధికారులు, సిబ్బంది లేమి
- కాగితాలకే పరిమితమవుతున్న సలహాలు, సూచనలు.
- అంతా చేసేది అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులే
- రోగులకు తప్పని తిప్పలు

నిజామాబాద్ ప్రతినిధి, జులై 31, (మనం న్యూస్): ఆధునిక హంగులతో ఏడు అంతస్తుల భవనంలో నిర్మించిన నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దానికి తగ్గట్టుగా వసతులు కరవయ్యాయి. ఈ ఆస్పత్రికి నిత్యం వస్తోన్న రోగులకు సరిపడా వైద్యులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులేర్పడుతున్నాయి. జాతీయ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా ఏడవ అంతస్తుల వరకు అన్ని విభాగాలలో అనాటమి, ఫిజియాలజీ,మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ, క్లినికల్ పాథ లాజి వంటి విభాగాలతో పాటు, సివిల్ సర్జన్, ఆర్తో సర్జన్, జనరల్ మెడిసిన్, గైనిక్ సర్జన్, ఐ సర్జన్, ఫిజియోథెరపీ కి సంబంధించిన ప్రొఫెసర్,అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, మాత్రం అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పెరిగిన రోగుల రద్దీకి కేవలం మెడికల్ కళాశాలలో అభ్యసించే ఎస్ఆర్ వైద్యులు, మెడికో విద్యార్థులు మాత్రమే రోగులకు సేవలు అందిస్తున్నారు. నిజానికి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా రెగ్యులర్ వైద్యులు, సిబ్బందిల నియామకాలు మాత్రం జరగడం లేదు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి మంత్రులు, డీఎంఈలు, జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు, ఎమ్మెల్సీలు వచ్చి విజిట్ చేసిన ఎలాంటి ప్రయోగం లేదని కింది స్థాయి ఉద్యోగులు భావిస్తున్నారు. రాష్ట్ర, జిల్లా ప్రజా ప్రతినిధులు వస్తున్నారే తప్ప ఏ ఒక్కరు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ప్రధానమైన సమస్యలు పరిష్కరించడంలో ముందుకు రాకపోవడం చాలా బాధాకరంగా ఉందని ఎస్సార్ వైద్యులు, మెడికో విద్యార్థులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు, సిబ్బందిని ఎందుకు నియామకం చెప్పడం లేదని ఆస్పత్రులోని సూపర్డెంట్ తో పాటు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వారికి ఎవరైనా ప్రశ్నిస్తే తమ చేతిలో ఏం లేదని, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యులు, సిబ్బందిని నియామకాలు చేపట్టాలని పలుమార్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, తోపాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అభివృద్ధి చైర్మన్, ఎంపీ ,ఎమ్మెల్యే ఎమ్మెల్సీల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా ఏకంగా ఉద్యోగ నియామకాల నివేదిక పత్రాలను అందజేయడం జరిగిందని ఆసుపత్రి వర్గాల అధికారులు రోగి బంధువులకు సమాధానాలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. నిజానికి నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎంతో ఆశతో వచ్చిన రోగులకు మాత్రం నిరాశే ఎదురు అవుతుందని రోగి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని మాసాలుగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గుండె వ్యాధికి సంబంధించిన వైద్యులు అందుబాటులోకి లేకపోవడంతో తప్పని పరిస్థితిలో హుటాహుటిన ప్రైవేటు ఆసుపత్రులకు రోగులు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మరి కొందరికి అయితే గుండె జబ్బుకు సంబంధించిన వైద్యుడు అందుబాటులో లేకపోవడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రోగి బంధువులు వైద్య అధికారులపై మండిపడుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆధునిక శాస్త్ర చికిత్సలు చేస్తున్నమని ఆస్పత్రి వైద్యులు గొప్పగా చెప్పుకుంటున్నారు. తప్ప అరుదైన శస్త్ర చికిత్సలకు సంబంధించిన ప్రత్యేక వైద్యులు పరికరాలు అందుబాటులోకి లేకపోవడం వల్ల హుటాహుటిన హైదరాబాద్ కు పరుగులు తీయాల్సి వస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఇంతటి వైద్య పరంగా ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఒకవైపు వైద్యులు మరోవైపు వైద్య సిబ్బంది ల నియామకాలు చేపట్టకపోవడం వల్ల సకాలంలో వైద్య అందక ప్రాణాలు గాలిలోకి కలిసిపోతున్నాయి. అంతేకాకుండా వివిధ విభాగాలకు సంబంధించిన వైద్యులు సకాలంలో వైద్యం అందించకుండా. రక్తం మీ శరీరంలో చాలా ఇన్ఫెక్షన్ ఉంది. కొన్ని రోజులు ఆంటీబయాటిక్ మందులు, ఇంజక్షన్లు వాడాల్సి ఉంటుందని సలహాలు సూచనలు రోగులకు తెలియజేస్తూ శస్త్ర చికిత్సలు చేయకుండా తిరిగి వారి వారి ఇంటికి చీటీలపై మందులు రాసి పంపిస్తున్నారనీ రోగి బంధువులు ఆరోపిస్తున్నారు. ఎవరైనా రోగులుగాని రోగి బంధువులు కానీ ఖచ్చితంగా ఇప్పుడే మా రోగికి శస్త్ర చికిత్సలు ప్రాణాలు కాపాడాలని పాదయాపడితే రోగితో పాటు రోగి బంధువులకు ఏదో వంక చూపిస్తూ మీరు అనుకున్నట్లు ఇప్పుడే శస్త్ర చికిత్స చేస్తే రోగి ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని భయాందోళన గురి చేస్తున్నారనీ రోగులు రోగి బంధువులు వారి బాధని తట్టుకోలేక ఇటు వైద్యులను మరోవైపు బంధువులను ఏమీ అనలేక ప్రైవేట్ ఆస్పత్రికి పరుగులు తీస్తూ అప్పు, సప్పు చేసి లక్షల రూపాయలు పెట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స కోసం వెళ్ళిన రోగాలను ఆసరాగా తీసుకొని ఈ శస్త్ర చికిత్సకు ఇన్ని వేల రూపాయల నుంచి లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని, శస్త్ర చికిత్స ఇప్పుడు చేసుకోకపోతే ప్రాణాపాయం జరుగుతుందని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు, యజమాన్యాలు, సిబ్బంది భయాందోళనకు గురి చేస్తున్నారనీ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంతటి తతంగం జరుగుతున్నప్పటికీ రోగుల సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించే నాధులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రతిరోజు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మెరుగైన వైద్యం వైద్య సేవలు కోసం వేల సంఖ్యలో వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్లు, ఎంపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభివృద్ధి కమిటీ చైర్మన్ లు తోపాటు సంబంధించిన ఆసుపత్రి సూపర్డెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లు ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ప్రభుత్వ వైద్యులు వైద్య సిబ్బందిని నియామకలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, రోగులు, రోగి బంధువులు జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు,, వైద్య సిబ్బందిని నియామకల్లు చెయ్యనియెడల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్య సేవలపై ప్రజలకు పూర్తిగా విశ్వాసం కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పారిశుధ్య కార్మికుని మృతి

ఆర్మూర్, జులై 31, (మనం న్యూస్): కరీంనగర్ జిలాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆర్మూర్ మున్సిపల్ పారి శుధ్య కార్మికుడు చిట్యాల రాజేష్ (29) చికిత్సపొందు తూ మృతి చెం దారు. తీవ్రం గా గాయ పడ్డ ఆయనను నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించారు. అతనికి భార్య, ముగ్గురు కుమారులున్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి



సూర్యాపేట టౌన్, జూలై 31, మనం న్యూస్: యువత స్వశక్తితో ఎదగాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శనగాని రాంబాబు గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్టిఆర్‌పార్క్ వద్ద ఎర్పాటు చేసిన స్నాకర్స్ జోన్ దు కాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. యు వత వ్యాపార రంగంలో రాణించాలని, సర్కార్ ఉద్యోగాలు లేవని నిరాశ చెందకుండా తమకు అనుకూలంగా ఉన్న ఏరంగంలోనైన రాణించే విధంగా ఉండాలని, దీంతో ఆర్థికంగా అభివృద్ధి చెందు తారన్నారు. ఈ కార్యక్రమంలో దుకాణు యజమాని చోటు, ఉప్పల మధు, శివ, రహీం, రాం0రెడ్డి, రాంబాబు, అమర్ పాల్గొన్నారు.

పొంగులేటికి గ్రామీణ జిల్లాల కానిస్టేబుల్ అభ్యర్థుల వినతి

ఖమ్మం, జూలై 31, (ఖమ్మం బ్యూరో) : జీవో నెంబర్ 46ద్వారా కానిస్టేబుల్ నియామకాల్లో గ్రామీణ జిల్లాల కానిస్టేబుల్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని ఈ సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారించాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డిని గ్రామీణ జిల్లాల కానిస్టేబుల్ అభ్యర్థులు హైదరాబాద్ లో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ జీవో వల్ల హైదరాబాద్ జిల్లాలో 53 శాతం రిజర్వేషన్ ఉండగా మిగిలిన జిల్లాల్లో 47శాతం మాత్రమే ఉందని అభ్యర్థులు పేర్కొన్నారు. అదే హైదరాబాద్ వాసి అయితే 80కంటే ఎక్కువ మార్కులు వచ్చిన వారికి కూడా ఉద్యోగం వచ్చే అవకాశం ఉందని పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లారు. కావున జీవో నెంబర్ 46 నుంచి టీ ఎస్ ఎస్ పీ పోస్టులను తొలగిస్తే తమకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. వారి వినతి మేరకు తప్పకుండా సమస్య పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా పొంగులేటి హామీ ఇచ్చారు.

మాణిక్ రావ్ ఠాక్రేతో జానారెడ్డి, పొంగులేటి భేటి

ఖమ్మం, జూలై 31 (మనం బ్యూరో): తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ మాణిక్ రావ్ ఠాక్రేతో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం భేటి అయ్యారు. హైదరాబాద్ బంజారా హిల్స్ లోని జానా రెడ్డి నివాసంలో ఈ భేటి జరిగింది. ప్రజా వ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి అవలంభిచాల్సిన విధి విధానాలు ఈ సందర్భంగా వారి మధ్య చర్చకు వచ్చినట్లు పొంగులేటి తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుల సలహాలు, సూచనలతో పార్టీ అభివృద్ధికి తనవంతు సేవలను అందిస్తానని పేర్కొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు

- నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు పైగా సాగునీరు
- చిన్నారెడ్డికి ఎన్నికల ముందు ప్రజలు గుర్తొచ్చారా
- మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలి
- టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వంగూర్ ప్రమోద్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : జిల్లాలో మంత్రి, ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వంగూరు ప్రమోద్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మండలం, గ్రామాల వారీగా పార్టీ శ్రేణనులను కలవడం జరుగుతుందన్నారు. గడచిన 9ఏళ్లల్లో ఎన్నో అభివృద్ధి పనులను మంత్రి నిరంజన్ రెడ్డే చేశారని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు బయటకు వస్తున్నారని విమర్శించారు. రైతుల పట్ల ఎన్నో సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని, నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు



అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగు నెలల్లో ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడం మొదటి ప్రాధాన్యతగా ముందుకు సాగుతామన్నారు.

అభివృద్ధిపై చర్చిద్దాం రండి

జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

జిల్లాలో మీరు, మేము చేసిన అభివృద్ధిపై చర్చిద్దాం రండి అని జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే చిన్నారెడ్డికి సూచించారు. అసత్య ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి చేతగాక ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, నాలుగేళ్లు నిద్రపోయిన చిన్నారెడ్డికి ఎన్నికల ముందు వనపర్తి గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. నాలుగు సార్లు పదవిలో ఉండి చేసిన అభివృద్ధి ఏమిటో చూయించాలన్నారు. 9ఏళ్లల్లో మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తలేదా అని అన్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి కాకులు ఎత్తుకుపోయాయన్నారు. నటనలతో ప్రజలను మభ్యపెట్టలేరని, కాలం మారింది.. జిల్లా ప్రజలు చైతన్యం అయ్యారనే విషయం చిన్నారెడ్డి గుర్తెరిగితే మంచిదన్నారు. వనపర్తికి మెడికల్ కాలేజీ, ఇంటిజనీరింగ్, ఫిషరీస్, అగ్రికల్చర్ కళాశాలలు రావడం, రహదారుల విస్తరణ అబద్దమా అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో 9ఏళ్లల్లో చేసిన అభివృద్ధి పనులు దర్శణమిస్తాయన్నారు. వనపర్తి చెరువులను పట్టించుకోకుండా ఒక్క చెరువు సరిపోదా? ఒక్క ట్యాంక్ బండ్ సరిపోదా అని మతిలేని ఆరోపణలు చేయడం చిన్నారెడ్డికే దక్కిందన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మంత్రి వనపర్తిని అభివృద్ధి చేస్తున్నారని, ప్రజల ఆశీస్సులతో విజయవంతంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు, ఎన్నికల తర్వాత అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలన్నది మా పార్టీ అధినేత కేసిఆర్, మా మంత్రి ఆలోచన అన్నారు.

లక్ష మెజార్టీ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధం

జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో లక్ష మెజార్టీ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ తెలిపారు. వనపర్తి నియోజకవర్గ ప్రతినిధిగా వంగూరు ప్రమోద్ రెడ్డిని నియమించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత బంగారు తెలంగాణగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి దేశంలో మోడల్‌గా నిలుస్తోందని, చిల్లర రాజకీయాలు చేసే వారికి వాళ్లలా గాకుండా ప్రజల ముందుకు అభివృద్ధితో పోవాలన్నారు. మాట్లాడే భాష పద్ధతి ప్రకారంగా ఉండాలని హెచ్చరించారు. పదవులు ఇచ్చినందుకు మంత్రి నిరంజన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నిరంజన్ రెడ్డి గెలవకుంటే వనపర్తి జిల్లా అయ్యేది కాదన్నారు. 50 ఏళ్లకు సరిపడా సాగునీరు, 600 పడకల ఆస్పత్రి వంటివి వచ్చేవి కాదన్నారు. సమావేశంలో జిల్లా సమన్వయ సభ్యులు రాములు యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ గౌడ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, సమద్, నాగన్న యాదవ్, గులాం ఖాదర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవుల రమేష్, మాజీ కౌన్సిలర్ తిరుమల్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, పరంజ్యోతి పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వంగూరు ప్రమోద్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాధితులకు టార్పాలిన్లు పంపిణీ

వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు పడిపోయిన, దెబ్బతిన్న బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్లు, ఒక రగ్గు, వంట సామాగ్రిని తాటిపాముల గ్రామస్తులకు సోమవారం పంపిణీ చేశారు. తాటిపాముల గ్రామానికి చెందిన బండారు రాముడు, గంధం కాశీ, మంగలి గోపాల్, బోయ నాగేష్, బోయ కైతు, దాడి జైపాల్ రెడ్డిల ఇళ్లు వర్షాలకు పడిపోవడం, దెబ్బతినడం జరిగింది. విషయం తెలుసుకున్న జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ కుతుబుద్దీన్, సభ్యులు కలాం పాషలు స్పందించి రెడ్ క్రాస్ ప్రతినిధి రాజేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాటిపాముల గ్రామం బిఆర్ఎస్ నాయకులు గంధం విష్ణు, బండారు రాములు, అంకె యాదగిరి, ఖిల్లాఘనపురం సీనియర్ నాయకులు మామిడి మాడ గోవర్ధన్ రెడ్డి, బలిజపల్లి శరత్ కుమార్, తోట వెంకటస్వామి, దాడి శశిరెడ్డి, గంధం బాలస్వామి, బాలకిష్టి, భీసన్న, ఎర్రకండ్ల బాలస్వామి, తైనమోని రాజు, గోపులాపురం బాలమ్మ, మాసమ్మ, బోయ బుడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు. ఆపదలో మానవతా దృక్పతంతో ఆదుకున్న రెడ్ క్రాస్ సంస్థకు దాడి యోగానంద రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

మణిపూర్ మారణహోమాన్ని ఆపాలి

- పట్టణంలో క్రైస్తవ సోదరుల శాంతి ర్యాలీ
- నేషనల్ క్రిస్టియన్ జేఏసి అధ్యక్షులు రోనాల్డ్ జాన్

వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : మణిపూర్‌లో స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను, చర్చిలపై దాడులను, మారణహోమాన్ని అరికట్టాలని నేషనల్ క్రిస్టియన్ జేఏసి అధ్యక్షులు రోనాల్డ్ జాన్, రాష్ట్ర అధ్యక్షులు మార్టిన్ లూథర్‌లు డిమాండ్ చేశారు. మణిపూర్ మారణ హోమాన్ని నిరసిస్తూ పట్టణలోని జమ్మిచెట్టు నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు క్రైస్తవులు సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవులపై దాడులను, చర్చిల కూల్చివేతను తీవ్రంగా ఖండించారు. భారత దేశాన్ని భరత మాతగా పిలుచుకునే ఈ రోజుల్లో ఒక మహిళపై అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించడం భారత దేశం తలవంచుకునేలా ఉందని వాపోయారు. ఈ దుశ్చర్యలను ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి చర్యలు పునరావృతం గాకుండా చూడాలని కోరుతూ ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ జేఏసి అధ్యక్షులు ఐజాక్, ఎంపి ఓలివ చర్చి ఛైర్మన్ పి.డి. సుకన్య, కల్వరి టౌన్ చర్చి పాస్టర్ స్టీఫెన్, ఏసన్న, మరియమ్మ, అమృత్ సాగర్, గంధం ప్రసాద్, ప్రభాకర్, డి. ఇందిరమ్మ, పి.డి విజయ్ కుమార్, పి.డి జయానందం, క్లారా, కనికరమ్మ, పలు సంఘాల క్రైస్తవులు, పాస్టర్లు పాల్గొన్నారు.

అడిషనల్ ఎస్పీగా రాందాస్ తేజ

వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీగా రాందాస్ తేజ జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తికి పుష్పగుచ్చం అందజేసి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో సాధారణ బదిలీల్లో భాగంగా వనపర్తి అడిషనల్ ఎస్పీ బదిలీ అయ్యారు. రాందాస్ తేజ హైదరాబాద్ నుండి వనపర్తి అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఏసిపిగా రాందాస్ తేజ గతంలో హైదరాబాద్, ఉమ్మడి మహబూబ్ నగర్, ఏసిబి, డిఎస్పీగా విధులు నిర్వర్తించి ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది వనపర్తి జిల్లా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కరించే దిశగా హామీ ఇస్తూ బాధితులకు ధైర్యాన్ని కల్పిస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. సమస్యలు పెండింగ్ లేకుండా చూడాలని, దీర్ఘకాలికంగాపెండింగ్‌లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు.

దహన సంస్కారాల కోసం రూ. 5వేల ఆర్థిక సాయం

వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : పెద్ద మందడి మండలం గట్ల ఖానాపురం గ్రామంలో గొల్ల నందిపేట పెంటయ్య అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎంపపి తూడి మేఘారెడ్డి మానవతా దృక్పతంతో దహన సంస్కారాల కోసం పెంటయ్య భార్య మణెమ్మకు సోమవారం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి దామోదర్, మాజీ సర్పంచు చింతకాయల వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ రాంసింగ్, వార్డు మెంబర్ కావలి వెంకట్ రాములు, నందిగామ చెన్నకేశవులు, నందిగామ శేఖర్, బగ్గీదాసు, బుడగ జంగాల విష్ణు, పిడుగు రాములు, పిడుగు కొండయ్య పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌ను పునరుద్ధరించాలి

- పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్
- జాయింట్ కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి

వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : పట్టణంలోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ తిరుపతయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మాట్లాడాడుతూ వనపర్తి బిసి ముద్దుబిడ్డ, ప్రజా నాయకులు కీర్తిశేషులు జయరాములు పేరిట పట్టణంలో పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నిర్మించినట్లు గుర్తు చేశారు. జిల్లాలు ఏర్పాటు అయిన సందర్భంగా కలెక్టర్ క్యాంపు ఆఫీసుగా మార్చినట్లు తెలిపారు. కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ కొత్తగా నిర్మించడంతో కలెక్టర్ నివాసం తరలించారని, కానీ కీర్తిశేషులు జయరాములు పేరున నిర్మించిన గెస్ట్ హౌస్‌ని తిరిగి మళ్లీ పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌గా కొనసాగించకుండా అందులో వేర్వేరు డిపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేయడం దారుణమన్నారు. పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌ను పాత పద్ధతిలోనే కొనసాగించేలా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాజీ డాక్టర్ చిన్నారెడ్డి ప్రతిష్టాత్మకంగా జూనియర్ కాలేజీ గ్రౌండ్ దగ్గర ఇండోర్ స్టేడియాన్ని నిర్మించారని జాయింట్ కలెక్టర్‌కు గుర్తు చేశారు. నేడు ఆ స్టేడియాన్ని మున్సిపాల్టీ ఆఫీసుగా మార్చారన్నారు. ప్రస్తుతం మున్సిపాల్టీ కార్యాలయాన్ని మున్సిపల్ సొంత భవనంలోకి తరలించారని తెలిపారు. ఇండోర్ స్టేడియాన్ని క్రీడా ప్రాంగణంగానే ఉంచాలని, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ స్టేడియాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని కోరారు.

నాసిరకంగా ట్యాంక్ బండ్ నిర్మాణం

మాజీ ఉప సర్పంచు చీర్ల జనార్దన్

అలాగే మర్రికుంట దగ్గర నాసీకరంగా నిర్మించిన ట్యాంక్ బండ్ నిర్మాణంపై విచారణ చేపట్ట కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. మర్రికుంట వార్డులో నిర్మించిన ఇళ్లు, ప్లాట్లను కూలగొట్టి, తొలగించి ఇళ్లు, ప్లాట్లు పోయిన వారికి ఎలాంటి ఆధారం చూపకుండా దౌర్జన్యంగా కాళీ చేయించి టిఆర్ఎస్ నాయకులు బినామీ పేర్లతో మట్టి పనిలో లాభాల కోసం దౌర్జన్యంతో పోలీసుల బలంతో ట్యాంక్ బండ్‌ను నాసీకరంగా నిర్మించారని ఆరోపించారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకే ట్యాంక్ బండ్ పగుళ్లు వచ్చిందన్నారు. అధిక వర్షాలు కురిస్తే మా గ్రామం మొత్తం ముంపుకు గురయ్యే ప్రమాదముందని తెలిపారు. ప్రభుత్వ ధనాన్ని వృథా చేసిన వారిపై విచారణ చేపట్టి ట్యాంక్ బండ్ నిర్మాణ మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయించి గ్రామ ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూడాలని డిమాండ్ చేశారు. 9వ. వార్డు కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. మట్టి పనులు చేస్తే అధికంగా లాభం వస్తుందని చెరువు కట్ట నిర్మాణం చేపట్టారని విమర్శించారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ కౌన్సిలర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ మియా, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, పట్టణ ఓబిసి అధ్యక్షులు బొంబాబు మణ్నెంకొండ, పెద్ద మందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, సీనియర్ నాయకులు వెంటపల్లి రాములు, భాస్కర్, ఎన్ ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, ఆసీఫ్ మియా, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, అబ్దుల్లా, నాగార్జున, వెంకటేష్, ఆర్‌బి రవి సాగర్, నరేష్ సాగర్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

- 66 ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. ప్రజావాణి హాల్లో కలెక్టర్ సోమవారం 66 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. వీటిని వారంలోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులు అధికంగా పెండింగ్‌లో ఉన్న శాఖాధికారులు సరైన పరిష్కారంతో లిఖితపూర్వకంగా ఫిర్యాదుదారునికి తెలియజేస్తూ ఆన్‌లైన్‌లో సైతం అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం రేపటి నుండి జిల్లాలో వారం రోజుల పాటు జరిగే తల్లిపాల వారోత్సవాలపై దిశా నిర్దేశం చేశారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే శిశువుకు తల్లిపాటు అందించడం వల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు దరి చేరవని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎలాంటి జబ్బులకైనా ముందుస్తు టీకాలు ఇప్పించడం ద్వారా బిడ్డకు మేలు చేస్తుందన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, మహిళా సంఘాలు, మెప్మా, డిఎంఎంహెచ్ఓ, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ప్రతి తల్లి బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపు ముర్రుపాలు అందించడంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మండల స్పెషల్ ఆఫీసర్లు కేజిబివి రెసిడెన్సియల్ హాస్టల్స్‌ను పర్యవేక్షించాలని, ఏమైనా అసౌకర్యాలను గుర్తిస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వారంలో ఒక రోజు హాస్టల్లో విద్యార్థులతో సహ పంక్తి భోజనం చేయాలని సూచించారు. అలాగే ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు త్వరగా నాణ్యవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ఎస్సీ, బిసి శాఖల ద్వారా జరిగే సంక్షేమ పథకాల్లో ఎలాంటి అర్జీలు పెండింగ్‌లో ఉండరాదని అధికారులను ఆదేశించారు. జిఓ నెం. 58, 59 ద్వారా వచ్చిన అన్నీ అర్జీలు వెంటనే పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు.

12 వినతులు స్వీకరించిన ఎస్పీ

వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి ద్వారా ప్రజల నుండి సోమవారం 12 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఫిర్యాదు దారుల సమస్యలు విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా నలు మూలల నుండి మొత్తం 12 ఫిర్యాదులు వచ్చాయని, వీటిలో భార్యా భర్తల ఫిర్యాదులు-2, భూ తగాదా ఫిర్యాదులు -8, పరస్పర గొడవల ఫిర్యాదులు-2 వచ్చాయని ఎస్పీ తెలిపారు.

దళితుల పట్ల ప్రభుత్వం వివక్ష : డిహెచ్‌పిఎస్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం దళితుల పట్ల వివక్ష చూపుతుందని దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి అన్నారు. దళితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తుందని, దళిత బంధు పథకానికి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం లేదని, రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు, తమ అనుచర వర్గాలకు ఉపయోగపడేలా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు ఉత్తర్వులు సైతం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.

డిమాండ్స్ : - దళిత బంధు పథకాన్ని అర్హులైన వారందరికీ ఇవ్వాలి.
- దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా జిల్లా కలెక్టర్ల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి.
- దళిత బంధు పథకానికి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదును స్వీకరించాలి.
- గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ వర్తింప చేయాలి.
- ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 5లక్షలు ఇవ్వాలి.
- ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు జిఓ 58, 59 ప్రకారం తక్షణమే పట్టాలివ్వాలి.
- పోడు వ్యవసాయం చేసుకుంటున్న దళితులకు పట్టాలివ్వాలి.
- పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ లోన్‌లకు నిధులను మంజూరు చేయాలి.
- భూ పంపిణీకి అసైన్డ్ ల్యాండ్ కమిటీని పునరుద్ధరించాలి.

కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి అవుట వెంకటస్వామి, మారేడు శివ శంకర్, చిన్నపాగ శ్రీను, శివ కృష్ణ, జెట్టి ఉత్తయ్య, గడ్డం శ్రీను, దాసరి బాలకృష్ణ, బండి శివరాములు, బండి శ్రీను, వెంకటస్వామి, లక్ష్మణ స్వామి, బాలపీరు, కరీం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన టిడిపి నాయకులు



వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడును హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో వనపర్తి టిడిపి అనుబంధ సంఘం(టిఎన్‌టియుసి) ఆటో యూనియన్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నాయకులు చంద్రబాబు నాయుడును శాలువాతో సన్మానించి మొహరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిని, నన్నూరి నర్సిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎండి. గౌస్, రాజ వర్ధన్ రెడ్డి, టిఎన్టీయుసి పట్టణ అధ్యక్షులు కొత్తగొల్ల శంకర్, ఆటో యూనియన్ నాయకులు అనీల్, ద్యారపోగు శివ, బింగిని శివ శంకర్, డి. బాలరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పూరన్ విధ్వంసకర ఇన్నింగ్స్..

రికార్డుల్లో ఉండదట.. కారణం ఏంటంటే?

మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్సీ) ఫైనల్లో ఎంఐ న్యూయార్క్ కెప్టెన్ నికోలస్ పూరన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తను ఎదుర్కొన్న ప్రతి బంతినీ బౌండరీ దాటించడమే లక్ష్యంగా బ్యాటింగ్ చేశాడీ విండీస్ విధ్వంసకారుడు.ఈ క్రమంలోనే కేవలం 40 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అక్కడితో ఆగకుండా కేవలం 55 బంతుల్లో 137 పరుగులతో అజేయంగా నిలిచి తన జట్టు ట్రోఫీ నెగ్గడంలో కీలక పాత్ర పోషించాడు. అసలు అతనే ఈ టీంను ఒంటి చేత్తో గెలిపించాడని అనడం అతిశయోక్తి కాదు. అయితే ఈ రికార్డ్ బ్రేకింగ్ ఇన్నింగ్స్ మాత్రం.. అతని టీ20 కెరీర్‌కు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. దీన్ని అతని టీ20 గణాంకాల్లో చేర్చడం కుదరదట.

ఎందుకంటే.. ప్రస్తుతం పూరన్ ఆడిన ఎంఎల్సీ లీగ్‌కు అధికారికంగా టీ20 స్టేటస్ లేదట. ఈ కారణంగా ఈ లీగ్‌లో పూరన్ విధ్వంసాన్ని అతని కెరీర్‌లో చెప్పుకోవడం కుదరదు. ఈ టోర్నీ జరిగింది కూడా అమెరికాలో. ఈ దేశం క్రికెట్ ఆడే ప్రధాన దేశాల్లో ఒకటి కాదు. ఐసీసీలో కేవలం ఒక అసోసియేట్ మెంబర్ మాత్రమే. ఈ కారణంగానే ఈ లీగ్‌కు అధికారికంగా టీ20 స్టేటస్‌ను ఐసీసీ ఇవ్వలేదు. అయితే ఐసీసీ నుంచి ఎంఎల్సీ నిర్వహణకు అనుమతి లభించింది. కానీ మిగతా పాపులర్ లీగ్స్ అయిన అబుధాబి టీ10 లీగ్, యూఎస్ మాస్టర్స్ టీ10 లీగ్, గ్లోబల్ టీ20 కెనడా, ఐఎల్టీ20 తదితర పాపులర్ లీగ్స్‌లాగే.. ఎంఎల్సీకి టీ20 స్టేటస్ లభించలేదు. కేవలం ఈ స్టేటస్ లేని కారణంగా పూరన్ విధ్వంసానికి గుర్తింపు దక్కదని అనుకుంటే పొరపాటే. ఐసీసీ కన్నా ముఖ్యంగా ఫ్యాన్స్ అతని బ్యాటింగ్ సత్తాను గుర్తించారు.

పేలవ ఫామ్‌లో ఉన్న స్టార్ ప్లేయర్..

తను ఆడకపోతే వరల్డ్ కప్ కష్టమే!

టీమిండియా స్టార్ ప్లేయర్ హార్దిక్ పాండ్యా కొంత కాలంగా పేలవ ఫామ్లో ఉన్నాడు. అయితే దీన్ని ఎవరూ గుర్తించడం లేదని మాజీ ఓపెనర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాష్ చోప్రా అన్నాడు.గతేడాది ఏప్రిల్లో గాయం నుంచి కోలుకొని పునరాగమనం చేసిన పాండ్యా అద్భుతమైన ఫామ్ కనబర్చాడు. కానీ ఈ ఏడాది ఐపీఎల్ నుంచి అతని ఫామ్ పోయింది.ఈ సీజన్లో గుజరాత్ ఫైనల్ వరకు చేరినా కూడా పాండ్యా పెద్దగా రాణించలేదు. ప్రస్తుతం వెస్టిండీస్తో జరుగుతున్న వన్డే సిరీసులో కూడా పాండ్యా ఏమాత్రం ఆకట్టుకోవడం లేదు. ఈ సిరీసులో రెండు వన్డేలు ఆడిన అతను కేవలం 12 పరుగులే చేసి, ఒక వికెట్ మాత్రమే తీసుకున్నాడు. మూడో వన్డేలో అయినా అతను రాణిస్తాడని టీం కోరుకుంటోంది.రెండో వన్డేలో అతని కెప్టెన్సీ కూడా అంతంతమాత్రంగానే కనిపించింది. ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడంలో పాండ్యా విఫలమయ్యాడు. అలాగే తను కూడా బంతితో పెద్దగా ప్రభావం చూపడం లేదు. ఇక అతని బ్యాటింగ్ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఏమాత్రం జట్టుకు ఉపయోగపడటం లేదు.ఇలా పాండ్యా ఫామ్లో లేకపోవడం ఎవరూ పెద్దగా గుర్తించడం లేదని ఆకాష్ చోప్రా అన్నాడు. 'పాండ్యా ఈసారి ఐపీఎల్లో కూడా పెద్దగా రాణించలేదు. అతని బ్యాటింగ్ పొజిషన్ నాకైతే క్లారిటీ కనిపించడం లేదు. తను రాణించకపోతే టీమిండియాకు పెద్ద కష్టం వచ్చినట్లే' అని చెప్పాడు. అలాగే యువ సంచలనం ఉమ్రాన్ మాలిక్, శార్దూల్ ఠాకూర్ ఆట గురించి కూడా మాట్లాడాడు. ప్రస్తుతానికైతే ఉమ్రాన్ కన్నా శార్దూల్ సెలెక్షన్ ప్రాసెస్లో ముందు ఉన్నాడని చోప్రా అన్నాడు.

మూడో వన్డేలో కోహ్లీకి నో ఛాన్స్..

మళ్లీ కొత్త ప్రయోగం చేస్తున్న ద్రావిడ్?

టీమిండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ మరో మ్యాచ్ ఆడేలా లేడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీసులో భారత జట్టు తడబడుతున్న సంగతి తెలిసిందే. తొలి వన్డేలో కష్టపడి విజయం సాధించిన టీమిండియా.. రెండో మ్యాచులో అనూహ్యంగా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ ఆడలేదు. అయితే ఈ మ్యాచ్ టాస్ సమయంలో తాత్కాలిక కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. ఈ స్టార్ ప్లేయర్లు ఇద్దరూ చివరి వన్డేలో ఆడతారని స్పష్టం చేశాడు. కానీ ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే కోహ్లీ ఈ మ్యాచ్ ఆడేలా లేడు. ఎందుకంటే బార్బడోస్ నుంచి ట్రినిడాడ్ వచ్చిన టీమిండియా సభ్యుల్లో కోహ్లీ లేడు. దీంతో అతను ఈ మ్యాచ్ ఆడడేమో? అని వార్తలు వస్తున్నాయి.

అయితే ఈ విషయంలో టీం మేనేజ్మెంట్ నుంచి అధికారికంగా ఎలాంటి వివరణ రాలేదు. రోహిత్, కోహ్లీ ఇద్దరూ కూడా ఆసియా కప్, వన్డే వరల్ కప్లలో జట్టులో కచ్చితంగా ఆడతారు. ఎందుకంటే.. టీమిండియా బ్యాటింగుకు వీళ్లిద్దరూ చాలా కీలకం. ఈ క్రమంలో మిగతా స్థానాల్లో ప్లేయర్లను కన్ఫర్మ్ చేయడానికి మేనేజ్మెంట్ రకరకాల ప్రయోగాలు చేస్తోంది.

రెండో వన్డేలో వీళ్లిద్దర్నీ పక్కన పెట్టడం గురించి మాట్లాడిన హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్.. ఈ ఇద్దర్నీ ఆడించడం వల్ల తమకు కొత్తగా ఎలాంటి సమాధానాలు దొరకబోవని, దాని కన్నా కుర్రాళ్లకు అవకాశం ఇవ్వడం మంచిదని అభిప్రాయపడ్డాడు. మరి మూడో వన్డేలో కూడా

ఇదే చేస్తారేమో చూడాలి. రెండో వన్డేలో బెంచ్‌కు పరిమితమైన కోహ్లీ.. సహచర ఆటగాళ్లు బ్యాటింగ్ చేస్తుంటే డ్రింక్స్ కూడా అందించిన సంగతి తెలిసిందే. కానీ రెండో వన్డేలో భారత జట్టు ఘోర పరాజయం తర్వాత.. కోహ్లీ, రోహిత్ను పక్కన పెట్టడం ఎంత పెద్ద తప్పో మేనేజ్మెంటుకు తెలిసొచ్చింది.

జయసుధ అంతటి సహజ నటి వైష్ణవి..

చిరంజీవి కాంప్లిమెంట్స్

చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్గా నిలుస్తోంది బేబి. హృదయ కాలేయం ఫేం సాయి రాజేశ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య హీరోహీరోయిన్లుగా నటించారు. బేబి సినిమాతో సూపర్ క్రేజ్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య. ఈ విజయవాడ భామ యాక్టింగ్ కు మూవీ లవర్స్ ఫిదా అయిపోతున్నారు. కెరీర్లో తొలినాళ్లలోనే తన యాక్టింగ్తో మెగాస్టార్ చిరంజీవిని ఫిదా చేసింది. లీడ్ హీరోయిన్గా మంచి సక్సెస్ అందుకున్న వైష్ణవి చైతన్యను సహజనటి జయసుధతో పోలుస్తూ.. ప్రశంసల జల్లు కురిపించాడు చిరంజీవి. బేబి సక్సెస్ సెలబ్రేషన్ ఈవెంటుకు ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడుతూ.. ఈ సినిమా కేవలం ఓ లవ్‌స్టోరీ మాత్రమే కాదు.. సాధారణంగా లవ్ స్టోరీల్లో ఎమోషన్స్ ఉంటాయి. పెద్దలు వ్యతిరేకిస్తుంటారు. ఇద్దరి మధ్య మనస్పర్థలు వస్తుంటాయి. ఎంతో కొంత నెగెటివ్ ఎలిమెంట్స్ ఉంటాయి. కానీ ఈ సినిమాలో అన్నీ పాత్రలు మంచివే. విలన్ లేకుండా సినిమా చేశారు. కానీ ఇందులో విలన్ ఎవరో కాదు.. మన మానసిక సంఘర్షణ. వైష్ణవి చైతన్య పడ్డ మానసిక సంఘర్షణ ఈ సినిమాను ఆద్యంతం నిలబెట్టింది. అది చాలా సహజంగా ఉంది.

వైష్ణవి చైతన్య ఒక బస్తీ అమ్మాయిలా ఉంది. అలాంటి అమ్మాయి గ్లామరస్‌గా మేకోవర్ అయ్యింది. మేకోవర్లో కానీ, పర్ఫార్మెన్స్‌లో తన ట్రాన్స్ఫార్మేషన్‌లో కానీ చాలా పరిణతి కలిగిన అమ్మాయిలా నటించింది. గ్లామరస్ పాత్రల్లోనూ, డీగ్లామరైజ్డ్ పాత్రల్లో అత్యద్భుతంగా జీవించే నటి జయసు.ద. ఇప్పటివరకు అలాంటి నటి ఎవరైనా వచ్చారా.. అంటే ఇంతవరకు నాకు తారసపడలేదు. వైష్ణవి చైతన్యను చూస్తే ఆ లక్షణాలు చాలా మెండుగా ఉన్నాయి. నాకు తన భవిష్యత్ కనబడుతోంది. గ్లామరస్‌గాను, డీగ్లామరస్‌గాను అంత సహజంగా చేసింది. నటిగా ఆమెకు అంత భవిష్యత్ ఉంది. ఆల్ ది బెస్ట్ అంటూ ముగించాడు చిరు.

బ్యాక్ టు సెట్స్..

తారక్ దేవర టీం నుంచి స్టన్నింగ్ అప్డేట్



టాలీవుడ్ సినీ జనాలతోపాటు గ్లోబల్ మూవీ లవర్స్ ఎక్సయిటింగ్‌గా ఎదురు చూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమా దేవర. జనతా గారేజ్ తర్వాత కొరటాల శివ -జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. ఎన్టీఆర్ 30గా వస్తున్న ఈ సినిమాతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. చిన్న విరామం, కొన్ని రిహార్సల్స్ తర్వాత ఈ సీక్వెన్సును భారీ స్థాయిలో షూట్ చేయడానికి ఈ రోజు సెట్స్‌లోకి వచ్చాము.. అంటూ మేకర్స్ ట్వీట్ చేశారు. సముద్రంలో తెప్పలతో ఉన్న లుక్కు షేర్ చేస్తూ.. ఇచ్చిన ఈ అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా బ్యాక్ డ్రాప్ చుట్టూ తిరిగే స్టోరీతో రాబోతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.ఈ చిత్రంలో పాపులర్ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో కీలక పాత్రలో నటిస్తున్నాడు. దేవర ప్రపంచవ్యాప్తంగా 2024 ఏప్రిల్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్‌గా పాపులర్ టెక్నీషియన్ రత్నవేల్ పని చేస్తున్నారు. జనతాగ్యారేజ్ తర్వాత వస్తున్న రెండో సినిమా కావడంతో దేవరపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

మనం సినిమా
manamcinema

గోల్డ్ డిగ్గర్ అంటూ అవమానించారు..

బాలీవుడ్ ఐటమ్ బాంబ్ నోరా ఫతేహి ఆవేదన..!

గోల్డ్ డిగ్గర్ అంటూ తనను అవమనించారని, మనీ లాండరింగ్ కేసులో తనను బలి పశువును చేశారని బాలీవుడ్ ఐటమ్ బాంబ్ నోరా ఫతేహి ఆవేదన వ్యక్తం చేసింది. సుకేశ్ చంద్రశేఖర్‌కు చెందిన మనీ లాండరింగ్ కేసులో మరో బాలీవుడ్ నటి జాక్వెలైన్ ఫెర్నాండ్‌తో పాటు పలు మీడియా సంస్థలపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో నోరా పటియాలా హౌస్ కోర్టుకు హాజరైంది. ఈ సందర్భంగా తన వాదనలు వినిపించింది. తనను గోల్ డిగ్గర్ పిలువడంతో పాటు మనీలాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న సుకేశ్ చంద్రశేఖర్‌తో తనకు సంబంధాలు అంటగట్టారని ఆరోపించింది. జాక్వెలిన్‌పై దృష్టిని మళ్లించేందుకు కేసులోకి తన పేరును లాగారని, తప్పుడు కథనాలతో ప్రజల దృష్టిలో తన ప్రతిష్టను దిగజార్చారని పేర్కొంది. కేసులో తన పేరును తీసుకురావడంతో ఇండస్ట్రీలో అవకాశాలను కోల్పోయారని, మానసిక ఆరోగ్య సమస్యలకు కారణమైందని తెలిపింది. రూ.200 కోట్ల దోపిడీ కేసులో తన పేరును సాక్షిగా ఎందుకు చేర్చారని ప్రశ్నించింది. తాను బయటి దేశానికి చెందిన వ్యక్తినని, తాను దేశంలో ఒంటరిగా ఉన్నందున కొందరు వ్యక్తుల ప్రతిష్టను కాపాడేందుకు ఈ కేసులో తనను బలిపశువుగా చేశారని వాగ్మూలంలో నోరా పేర్కొంది. గత ఎనిమిది సంవత్సరాలుగా కెరియర్ కోసం అవిశ్రాంతంగా శ్రమించానని, కెరియర్‌కు భంగం వాటిల్లినందున తనకు పరిహారం లభించాలని నోరా ఫతేహి స్పష్టం చేసింది. మనీలాండరింగ్ కేసులో సుకేశ్ చంద్ర శేఖర్‌కు తనకు ఎలాంటి సంబంధం లేదని, కేసులో ఈడీ విచారణ కొనసాగుతుందని పేర్కొంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.